ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

#

శుక్రవారం, సెప్టెంబర్ 14, 2001

11 శా. స. 5 స. వాల్యూం -- I నంబరు -- 2

శకసంవత్సరము - 1923, భాద్ర -23

***FRIDAY, THE 14th SEPTEMBER, 2001***

11 L.A. 5 S. VOL-- I No. 2

**23 - BHADRA , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

PUBLIC GARDENS

**HYDERABAD**

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( ఐదవ సమావేశము : రెండవ రోజు )

## శుక్రవారము, సెప్టెంబర్ 14, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు
2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు
3. సంతాప ప్రతిపాదనలు

కొంతమంది మాజీ శాసన సభ్యుల మృతి పట్ల

4. ప్రకటనలు

1. శ్రీ కె. చంద్రశేఖర రావు రాజీనామా గురించి

2. ప్యానల్ ఛైర్మన్ నియామకము గురించి

5. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

6. సభాసమక్షంలో పెట్టిన పత్రము

7. 2001, ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లుపై సెలెక్ట్ కమిటీ నివేదిక సమర్పణ

8. సభాకార్యక్రమము

9. లఘు చర్చ

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితి గురించి

-------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఎస్.సి. రెసిడెన్సియల్ పాఠశాలను క్రీడల పాఠశాలగా మార్చుట

ప్రశ్న నెం. **1 (2159)**

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (పెందుర్తి) , డాక్టరు కె. హరిబాబు (విశాఖపట్నం), సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట), డి. గోపాల్ (సూర్యాపేట) , ఎం.ఎస్.పార్థసారథి (కదిరి).

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రతి జిల్లాలో ఒక షెడ్యూలు కులాల నైవాసిక పాఠశాలను క్రీడా పాఠశాలగా మార్పు చేయడానికి ప్రతిపాదన ఏదేని వుందా?

(ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. పుష్పలీల)**

(అ) లేదండి.
(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు:- రాష్ట్రంలో అనేక ఎస్.సి. రెసిడెన్షియల్ పాఠశాలలు వున్నాయి. జిల్లాకు సంబంధించిన ఒక హాస్టల్‌ను ప్రత్యేకంగా స్పోర్ట్స్ స్కూల్‌గా కన్వర్ట్ చేసే ఆలోచన వున్నదా అని అడగడం జరిగింది. ఎందుకంటే ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ హాస్టల్స్ గతంలో వుండేవి. అకడమిక్ ఇయర్ ఏర్పాటు చేసిన తరువాత ఈ రోజు హాస్టల్ సదుపాయం బహుశ క్రీడకులకు లేనందున ప్రత్యేకంగా స్పోర్ట్స్ యాక్టివిటీని డెవలప్ చేయడానికి కనీస వసతులున్న జిల్లాకు సంబంధించిన ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను స్పోర్ట్స్ స్కూల్‌గా మార్చే ప్రతిపాదనను పరిశీలన చేస్తే బాగుంటుంది. అలాగే కొన్ని స్పోర్ట్స్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిఇటిలు లేరు. కావున దాని పైన శ్రద్ధ వహించి పిఇటిలను అప్పాయింట్ చేస్తే బాగుంటుంది.

శ్రీమతి కె. పుష్పలీల:- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ కొన్ని గురుకుల పాఠశాలలను స్పోర్ట్స్ గురుకుల పాఠశాలలుగా మార్చాలనే ప్రతిపాదనతో 17-1-2000 న ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఈ ప్రతిపాదన ప్రకారంగా 10 శాతం గురుకుల పాఠశాలలను స్పోర్ట్స్ గురుకుల పాఠశాలలుగా ఆయా విద్యా సంస్థల యాజమాన్యంతో నడిచేటట్లుగా ఒక పథకం రూపొందించడం జరిగింది. వేరు, వేరు యాజమాన్యాల క్రింద పని చేస్తున్న కొన్ని గురుకుల పాఠశాలలను ఈ క్రింద వివరించిన విధంగా స్పోర్ట్స్ స్కూల్స్‌గా మార్చాలని ప్రతిపాదించడం జరిగింది. దానిలో స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఎనిమిది పాఠశాలలు, అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సంబంధించి పదహారు పాఠశాలలు, అలాగే టీచర్స్ వెల్ఫేర్‌కు సంబంధించిన ఆరు పాఠశాలలను కూడా మార్చాలని ప్రతిపాదించడం జరిగింది. ఈ స్పోర్ట్స్ పాఠశాలల నిర్వహణ విషయంలో ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధుల నుంచి, వివిధ ప్రజా సంఘాల నుంచి, వివిధ విద్యార్థి సంఘాల నుంచి అనేక సలహాలు, సూచనలు అందాయి. ప్రస్తుతం ఈ సలహాలు, సూచనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ప్రతి జిల్లాలో ఒక గురుకుల పాఠశాలను స్పోర్ట్స్ స్కూల్‌గా మార్చకుండా ఏ రకమైన విధానం అవలబించవలయునో అనేది ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ ప్రతిపాదనను పరిశీలించడానికి ప్రభుత్వం ఒక సబ్ కమిటీని బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్‌ను ఏర్పాటు చేసింది. దీనిలో కమిషనర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్, డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, చీఫ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్, సెక్రటరీ రెసిడెన్షియల్ సొసైటీ ఫీల్డ్ అడ్వయిజర్ హైదరాబాద్‌కు సంబంధించిన వారిని కూడా సభ్యులుగా వేయడం జరిగింది.

డా. కె. హరిబాబు:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు క్రీడల పాఠశాలలు ఏర్పాటు చేసే ఉద్దేశ్యమే లేదని చెప్పారు. అయితే కొన్ని పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. క్రీడలను అభివృద్ధి చేయడానికి, రెసిడెన్షియల్ పాఠశాలల్లో వున్న విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి మనం చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నదనే దానిలో సందేహం లేదు. ఇప్పుడు ఎన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు రాష్ట్రంలో వున్నాయి? ఎన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేరు? వ్యాయామ ఉపాధ్యాయులు లేని పాఠశాలల్లోఆ ఉపాధ్యాయులను ఎప్పటిలోగా అప్పాయింట్ చేస్తారు?

శ్రీమతి కె. పుష్పలీల:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కె. హరిబాబు స్పోర్ట్స్ అభివృద్ధికి సంబంధించి వేరే ప్రశ్న వేసినట్లయితే ప్రత్యేకంగా సమాచారం తెప్పించుకుని సమాధానం చెబుతాను.

డా. కె. హరిబాబు:- అధ్యక్షా, ఎన్ని స్కూల్స్ వున్నాయి? ఎన్ని స్కూల్స్‌లో పిఇటిలు లేరు? లేకపోతే ఏమి చర్యలు తీసుకుంటారనే దానికి కూడా ప్రత్యేకమైన క్వశ్చన్ అంటే ఏలా?

శ్రీమతి కె. పుష్పలీల:- అధ్యక్షా, టోటల్‌గా 1068 రెసిడెన్షియల్ పాఠశాలలు వున్నాయి. అందులో 230 పాఠశాలల్లో పిఇటిలు వున్నారు. ఎక్కడ కూడా పిఇటిల కొరత లేదు. చక్కటి వసతులు వున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, క్వశ్చన్ వేసిన తరువాత ఒక మంత్రి నుంచి ఇంకొక మంత్రికి ఈ క్వశ్చన్ హైజాక్ అయింది. వాస్తవంగా ఈ ప్రశ్నకు జవాబు స్పోర్ట్స్ మినిస్టర్ చెప్పినట్లయితే కరెక్ట్ సమాధానం వచ్చి వుండేది. సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు చెబుతున్నది, దీనిలో కన్వర్ట్ చేస్తే వారి చేతి నుంచి ఎక్కడికి పోతుందో అనే భయంతో ఇది పాజిబులిటీ లేదని వారు చెబుతున్నారు.

## నాయిబ్ కాజీలకు సైహజాత్, వివాహ బుక్‌లెట్ల జారీ

ప్రశ్న నెం. 2 ( 2784-సి.)

సర్వశ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) , నోముల నర్సింహయ్య (నక్రేకల్) , జలీల్ ఖాన్ (విజయవాడ-వెస్ట్) .

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు, సికింద్రాబాద్‌లలోని 36 మంది నయి బ్ ఖ్వాజీస్‌కు సియాహాజాత్, మ్యారేజ్ బుల్‌లెట్స్‌ను సరఫరా చేయడానికి ప్రభుత్వం ఉత్వంర్వులు జారీ చేసిన విషయం నిజమేనా?

(ఆ) అయితే పై 36 మంది నయి బ్ ఖ్వాజీస్‌కు గాను సదరు నియాహాజత్, మ్యారేజ్ బుక్‌లెట్స్‌ను ఎంత మంది నయి బ్ ఖ్వాజీస్ పొందారు?

(ఇ) ఈ బుక్‌లెట్స్‌ను పొందిన వారు వరి జోన్‌లలో వివాహాలను నిర్వహిస్తున్న విషయం నిజమేనా?

(ఈ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎండి. ఫరూఖ్)**

(అ) లేదండీ.

(ఆ) హైకోర్టు ఉత్వర్వుల ప్రకారం నలుగురు నయి బ్ ఖ్వాజీస్‌కు మాత్రమే మ్యారేజ్ బుకలెట్స్‌ను సరఫరా చేయడమైంది.

(ఇ) అవునండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. నాగేందర్:-  అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మా మొదటి ప్రశ్నకు 'నో ' అని సమాధానం చెప్పారు.  హైదరాబాదు, సికింద్రాబాద్‌లలోని 36 మంది నయి బ్ ఖ్వాజీస్‌కు, సియాహోజాత్, మ్యారేజ్ బుల్‌లెట్స్‌ను సరఫరా చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం నిజమేనా అంటే లేదన్నారు.  నా దగ్గర మెమో కాపీ  వున్నది.  మెమో నెం. 4908 మంత్రిగారి  దృష్టికి వచ్చిందో, లేదో నాకు తెలియదు.  ఈ మెమోను సూపర్‌సీడ్  చేసినట్లుగా మా దగ్గర సమాచారం వున్నది.  మైనారిటీస్ హైదరాబాద్ సిటీలో వున్నారు.  వారికి సరైన న్యాయం జరగడం లేదనే ఉద్దేశ్యంతో ఈ 36 మంది నయి బ్ ఖ్వాజీస్ విషయంలో రిప్రజెంటేషన్ మంత్రిగారి దగ్గరకు వెళ్లినప్పుడు  ప్లీజ్ ఇష్యూ ఆర్డర్ అని చెప్పి పెండింగ్ కలెక్టర్ ఆర్డర్ అని మంత్రిగారు స్వయంగా వ్రాసినది మా దగ్గర వున్నది.  అదే రకంగా ఈ మెమో కాపీ  తమరికి  పంపిస్తున్నాను.  దయచేసి మంత్రిగారిని ఒకసారి చూసుకోమనండి.  నేను తమ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఎప్పుడైతే స్వయంగా మంత్రిగారే ఈ మెమో ఇచ్చిన తరువాత ప్రిన్సిపల్ సెక్రటరీ పాల్ బుయాన్‌గారు  సూపర్‌సీడ్ చేయడానికి హక్కు ఎక్కడి నుంచి వచ్చింది?  మంత్రిగారు ఇచ్చిన ఆర్డర్‌ను ముఖ్యమంత్రిగారు కాన్సిల్ చేయాలి.  ఇలా చేసారంటే మరి మంత్రులకు వున్న గౌరవం ఏమిటో నాకు అర్థం కావడం లేదు.  ఒక సెక్రటరీ లెవల్‌లో వున్న వాళ్లు మంత్రిగారి ఆదేశాలను పాటించకపోతే  మరి ఈ ప్రభుత్వం వున్నదా, లేదా అనేది మంత్రిగారే చెప్పాలి.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్:-  గౌరవనీయ సభ్యులు నాగేందర్‌గారు తెలియజేసినట్లు ఈ 36 మంది నయి బ్  ఖ్వాజీస్‌ను నియమించాలని ఉత్తర్వులు ఇచ్చిన మాట వాస్తవమే.  కానీ 36 మందిలో 4 ఖ్వాజీలు బుక్‌లెట్స్ తీసుకోవడంతో మిగతా ఖ్వాజీలు కోర్టుకు వెళ్లడం జరిగింది.  ఆ నలుగురిని నియమించడం జరిగింది.  మిగతా  వారు హైకోర్టుకు వెళ్లడంతో దానిని ఆపి వేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  ఖ్వాజీలను ఎపాయింట్ చేసే అధికారం ఒక్క ప్రభుత్వానికే వుంది.  నాయిబ్ ఖ్వాజీలను ఎపాయింట్ చేసుకునే అధికారం ఖ్వాజీలకు ఇవ్వడం జరిగింది.

శ్రీ నోముల  నర్సింహయ్య:-  అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ఈ విషయం అంతా క్షుణ్ణంగా తెలిసిన వారే.  ఏదైనా వారు వేసిన ఎండార్స్‌మెంట్ ఆగస్ట్ 2000 సంవత్సరం నాటిది.  దాదాపుగా సంవత్సరం దాటి పోయింది.  నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే  ప్రభుత్వానికి ఫైనాన్షియల్ బర్డన్ లేనటువంటిది.   మైనారిటీ సోదరులకు కొంత వెసులుబాటు జరిగేటటువంటిది. వాళ్లకు వున్న కస్టమ్స్ యూజెస్ ప్రకారంగా  ఇబ్బంది లేకుండా వెళ్లే దాని కోసం సంవత్సరాల తరబడి జరపడం అంటే మనలను నడుపుతున్న ఇంకో శక్తి ఏదైనా వున్నదా?   హైకోర్టు అడ్వకేట్ జనరల్ వారి ఒపీనియన్ ఇచ్చారు.  ఇది చాలా క్లియర్‌గా వున్నది. కావాలంటే తమరికి పంపిస్తాను.  ఒకసారి తమరు పరిశీలించండి.  మంత్రిగారు ఈ విషయంలో చొరవ తీసుకోవడంలో పూర్తిగా విఫలమైనట్లుగా నా  దగ్గర వున్న డాక్యుమెంట్స్‌ను బట్టి అర్థమవుతున్నది.  ఇందులో ఎకనామికల్‌గా జరిగే బర్డన్ లేదు.  వారికి వచ్చే ఇబ్బంది లేదు.  గత శాసన  సభలో కూడా ఈ విషయం చర్చించాము.  దయచేసి దీనిని దాట వేయకుండా ఎప్పటిలోగా పూర్తి చేస్తారో  చెప్పవలసినదిగా తమరి ద్వారా కోరుతున్నాను.  హైకోర్టుకు సంబంధించిన లిటిగేషన్ ఏదైనా సరే దీనికి ఇబ్బంది లేదని మనవిచేస్తున్నాను.

ఉ. 8.40

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, for question (a) the Minister said "no", for question (b) the Minister said that only four Naib Quazis were supplied with marriage booklets and for question (c) the Minister replied " yes ". Once again this is nothing but misleading this august House. The Wakf Board stopped giving Siah Namas for these four Naib Quazis.

Secondly, how can the Principal Secretary, Minorities Welfare Department supersede a memo issued by the Hon'ble Minister?  More over, he has superseded for only one area i.e., Shariat Panabalada and left out conveniently for Qile Golkonda area.

Thirdly, according to Section 2 of Central Quazi Act, 1880 one or more Quazis can be appointed for such local areas with the consultation of the Mohemmedans of that area. Based on this Section 2, what is the action taken by the Government? The list of Quazis to be appointed is pending.

I request the Hon'ble Minister to look into the matter and give an assurance to this august House that these four Naib Quazis will be appointed as Quazis.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) :- అధ్యక్షా, ఖ్వాజీల అప్పాయింట్‌మెంట్ విషయంలో మంత్రిగారు చెప్పారు. మెమోను స్పష్టంగా ప్రిన్సిపల్ సెక్రటరీ సూపర్‌సీడ్ చేసినట్లు ఆధారాలు మా దగ్గర వున్నాయి. కేవలం ముఖ్యమంత్రిగారు తప్ప ఎవ్వరు కూడా దానిని సూపర్‌సీడ్ చేసే అవకాశం లేదని వున్నప్పటికి కూడా ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్డర్ ప్రకారంగా సూపర్ సీడ్ చేస్తూ ఈ అప్పాయింట్‌మెంట్స్‌ను ఆపడం జరిగిందని చెబుతున్నాను. హైదరాబాదు, సికింద్రాబాదులలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ముస్లిం జనాభా ప్రాతిపదికన గతంలో వున్న 7 జోన్స్‌ను ఇప్పుడు 36 జోన్స్‌గా పరిగణించి 36 మంది ఖ్వాజీలను అప్పాయింట్ చేయమని చెప్పడం జరిగింది. అయితే దానిని పెండింగ్‌లో పెట్టడం వలన మ్యారేజెస్ బుక్‌లెట్స్ కానీ, మిగతావి అన్ని కూడా సరఫరా చేయకపోవడం వలన ఇబ్బంది జరుగుతుంది కాబట్టి క్లియర్‌కట్ డీమార్కేషన్ ఈ రోజు 36 జోన్స్‌గా వున్నది. కోర్టులో పెండింగ్‌లో వున్నది కాబట్టి వారిని అప్పాయింట్ చేయలేమని చెబుతున్నారు. స్పష్టంగా ఎవ్వరైతే కోర్టుకు వెళ్లారో వాళ్లు విత్ డ్రా చేసుకుంటామని లెటర్స్ కూడా ఇవ్వడం జరిగింది. వాళ్ల పిటీషన్స్‌ను విత్‌డ్రా చేసుకుంటామని ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పడం జరిగింది. అందుచేత ఖ్వాజీల అప్పాయింట్‌మెంట్ విషయంలో మంత్రిగారు స్పష్టమైన వివరణ ఇవ్వాలి.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేందర్‌గారు, అసదుద్దీన్ ఓవైసీగారు ఖ్వాజీల విషయం మాట్లాడారు. 36 మంది ఖ్వాజీలను అప్పాయింట్ చేయమని నేను క్లియర్‌గా వ్రాసిన మాట వాస్తవమే. అందులో 4 గురు బుక్‌లెట్స్ తీసుకున్న తరువాత ఎగ్జిస్టింగ్‌గా వున్న ఖ్వాజీలు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం జరిగింది. హైదరాబాద్‌లో జనాభా ప్రాతిపదికగా జోన్స్‌ను ఇంకా ఎక్కువ చేయవలసిన అవసరం వున్నది. ఖ్వాజీలు చాలా తక్కువగా వున్నారు కాబట్టి ఖ్వాజీలను ఇమీడియట్‌గా అప్పాయింట్ చేయమని చెప్పడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో వీటన్నిటిని స్క్రుటినైజ్ చేసి ఖ్వాజీలను నియమించడం జరుగుతుంది. ఖ్వాజీలను అప్పాయింట్ చేసే అధికారం ఒక్క ప్రభుత్వానికే వున్నది. నాయిబ్ ఖ్వాజీలను మాత్రం అప్పాయింట్ చేసుకునే అధికారం ఖ్వాజీలకు ఇవ్వడం జరుగుతుంది . ఖ్వాజీలను అప్పాయింట్ చేసే అధికారం ఒక్క ప్రభుత్వానికే వున్నది. నాయిబ్ ఖ్వాజీలను మాత్రం అప్పాయింట్ చేసుకునే అధికారం ఖాజీలక ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన మెమోను సూపర్‌సీడ్ చేసిన అధికారి మీద ఏమి చర్య తీసుకుంటారు? గౌరవనీయ మంత్రిగారి మెమోను ఖాతరు చేయని అధికారులు వుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్:- స్క్రుటినీ చేస్తున్నాము. సాధ్యమైనంత త్వరలో అప్పాయింట్‌మెంట్ చేస్తాము. నా ఆర్డర్‌ను సూపర్‌సీడ్ చేసిన సి.ఇ.ఓ. ఇప్పుడు ప్రస్తుతం లేరు. రిటైర్డ్ అయ్యారు.

మేడమ్ స్పీకర్:- ప్రశ్న నెం . 3 (2791)ను మెంబర్ అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

## ఎం.బి.ఎ./ఎం.సి.ఎ కోర్సులలో ప్రవేశమునకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష

ప్రశ్న నెం. 4 ( 2551)

సర్వశ్రీ కంభంపాటి హరిబాబు , ఎన్. ఇంద్రసేనారెడ్డి, దోసపాటి గోపాల్, ఎం.ఎస్. పార్థసారథి .

గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., కోర్సులలో ప్రవేశం క్టోసం రాష్ట్ర స్థాయిలో కామన్ ఎంట్రన్స్ టెస్టుంను నిర్వహించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వున్నదా?

(ఆ) ఇంజనీరింగు కోర్సులలో మాదిరిగా ఎం.సి.ఎ., ఎం.బి.ఎ., కోర్సులలో ప్రవేశం కోసం కామన్ కౌన్సిలింగును నిర్వహించేందుకు ఏదైనా ప్రతిపాదన వున్నదా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి ( శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్)**

(అ) 2001-2002 విద్యా సంవత్సరం నుండి ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., కోర్సులలో ప్రవేశం కోసం కామన్ ఎంట్రన్స్ టెస్టును నిర్వహించవలసిందిగా ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలను జారీ చేసింది.

(ఆ మరియు ఇ) ః ఈ విషయం పరిశీలనలో వున్నది.

శ్రీ కె. హరిబాబుః అధ్యక్షా, మేము ప్రశ్న పంపించి చాలా రోజులైనా ఇప్పటికి అడ్మిట్ అయింది. ఎంబిఏ, ఎంసిఏ కోర్సులలో ప్రవేశానికి రాష్ట్రమంతటా ఒక ఉమ్మడి ప్రవేశ పరీక్ష పెట్టే ఆలోచన వుందా? అని మేము అడిగితే, సభ్యులు వేసిన ప్రశ్న యొక్క అభిప్రాయాన్ని మంత్రిగారు ముందే తెలుసుకుని దాని మీద సానుకూలమైన నిర్ణయం తీసుకున్నందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంజినీరింగ్ కాలేజీలలో ఏవిధంగానైతే రాష్ట్ర వ్యాప్తంగా కామన్ కౌన్సిలింగ్ చేస్తున్నారో అలాగే దీనికి సంబంధించి కూడా కామన్ కౌన్సిలింగ్ చేసనపుడు మాత్రమే ఉమ్మడి ప్రవేశ పరీక్ష పెట్టిన ఉద్దేశ్యం నెరవేరుతుంది కాబట్టి దీని విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

ఎంబిఏ, ఎంసిఏ కోర్సులలో అయిదు శాతం మేనేజ్మెంట్ కోటా వుండాలని ఈ సంవత్సరం అనుమతించడం జరిగింది. అలాగే పదిహేను శాతం ఎన్ఆర్ఐ కోటా పేరుతో మేనేజ్మెంటుకు సీట్లను ఇవ్వడం జరిగింది. గతంలో ఎన్ఆర్ఐ కోటా అన్నా, మేనేజ్మెంటు కోటా అన్నా ఒకటే అర్థం వుండేది. కాని ఈ రెండు కోటాలు ఏర్పాటు చేయడం వల్ల వేరువేరుగా మనం చూడవలసిన అవసరం వస్తున్నది. ఎన్ఆర్ఐ కోటాలో ఇతర దేశాలలో చదువుకున్న వారికే దీని క్రింద ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఒకవేళ ఈ పదిహేను శాతం ఎన్ఆర్ఐ కోటాలో విదేశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రవేశం కాకుండా మిగిలిపోయినట్లయితే వాటిని మేనేజ్మెంటు కోటాలో ఇచ్చే అవకాశాన్ని యాజమాన్యానికి కల్పిస్తారా? ఈరోజు అనేక కొత్త కళాశాలలకు ఎఐసిటిఇ అనుమతినిచ్చింది. ఈవిధంగా ఏర్పాటు చేయబడిన కళాశాలలో అడ్మిషన్స్ను ప్రభుత్వం ఈ సంవత్సరం అనుమతిస్తుందా? లేకపోతే కొన్ని కళాశాలలను అనుమతించి, మరి కొన్ని కళాశాలలను అనుమతించకూడదనే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి వున్నదా? అన్ని కళాశాలలను అనుమతించక పోతే ఎంబిఏ, ఎంసిఏ చదువుతున్న విద్యార్థుల సంఖ్య రాష్ట్రంలో తగ్గుతుంది. వారు నష్టపోతారు కాబట్టి ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం అనుమతించిన వాటిల్లో మైనారిటీ కళాశాలలు లేవని ప్రభుత్వం వారు ప్రకటించారు. ఈ మైనారిటీ కాలేజీలు ఏ లక్ష్యం కోసం ఏర్పాటు చేయడ్డాయో, ఆ ల క్ష్యానికి అనుగుణంగా పని చేస్తున్నాయా, లేదా ? అలా పని చేయడం లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? మైనారిటీ వర్గాల కోసం ఉద్దేశింపబడిన మైనారిటీ కాలేజీలు సరిగా పని చేయకపోవడం వల్ల వారికి ప్రయోజనం చేకూరడం లేదు కాబట్టి, బోగస్ సంస్థలు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం ప్రభుత్వం ఈ ' మైనారిటీ స్టేటస్' ఇవ్వడం మానేసిందా? లేకపోతే మైనారిటీ స్టేటస్ కావాలని కోరుతూ పెట్టుకున్న దరఖాస్తులను స్క్రుటినీ చేయడంలో ప్రభుత్వానికి కొంత టైము కావాలనే ఉద్దేశ్యంతో దాన్ని మానివేశారా? అనే విషయాన్ని వివరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 8.50

శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు హరిబాబుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం, ఎన్.ఆర్.ఐ కోటా 5 శాతం రాష్ట్రంలో ఉన్న అన్ని ఎం.సి.ఎ మరియు ఎం.బి.ఎ కళాశాలలలో కేటాయించడం జరిగింది. దానికి మరల 15 శాతం కోటా పెంచడం అనేది వాస్తవం కాదు. ఈ 15 శాతం అనేది సూపర్‌న్యూమరీ సీట్స్ ఫర్ ఫారిన్ స్టూడెంట్స్. ఎన్.ఆర్.ఐ కోటాకు, ఈ సూపర్‌న్యూమరీ కోటాకు తేడా ఉంది. ఎన్.ఆర్.ఐ అనేది ప్రవాస భారతీయులకు సంబంధించినది. 15 శాతం కోటా అంటే విదేశాలలోనే పుట్టి, పెరిగి, భారతదేశానికి చదువుకోడానికి వచ్చే వారి కోసం పెట్టడం జరిగింది. మైనారిటీ హోదా అనేది ఎగ్జామినేషన్‌లో ఉంది. అది పరిశీలించిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇవ్వకూడదు అనేది ఎక్కడా లేదు. భారత రాజ్యాంగం ప్రకారం, దానిని ప్రాతిపదికగా తీసుకుని, ఎక్కడా కూడా అందుకు విఘాతం కలుగకుండా, ఎవరికీ నష్టం వాటిల్లకండా చెయ్యాలనే ఉద్దేశంతో ప్రయత్నాలు చేస్తున్నాము. ఆ పరిశీలన అయిన తరువాత అర్హులైన వారందరికీ కూడా ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్, ఎం.బి.ఎ, ఎం.సి.ఎ, ఇంజనీరింగ్ కాలేజీలకు ఎంట్రెన్స్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నారు. గవర్నమెంట్ కాలేజీలను తీసుకుంటే, ఉదాహరణకు రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీలు కానీ జె.ఎన్.టి.యు కానీ ఎస్.వి యూనివర్సిటీ కానీ వీటిలో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం అడిగింది. అడిగిన తరువాత కేంద్రంలో గల ఎ.ఐ.సి.టి.ఇ 150 వరకూ సీట్ల సంఖ్యను పెంచుకోడానికి అనుమతినిచ్చింది. అయితే ఇంత వరకూ ఆ కాలేజీలలో అదనపు సీట్లను భర్తీ చేసుకోడానికి కౌన్సిలింగ్‌కు అనుమతినివ్వలేదు. దీని వల్ల ఎస్.సి, ఎస్.టి, బి.సిల వారికి సంబంధించి పేద విద్యార్థులకు అవకాశం లేకుండా పోతోంది. అదనపు సీట్లకు కౌన్సిలింగ్‌కు గాను ఎప్పుడు పర్మిషన్ ఇస్తారు?

శ్రీ డి. గోపాల్ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మైనారిటీలకు ఓపెన్ కాంపిటీషన్‌లో కాలేజీలు ఇస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఎస్.సిలకు 15 శాతం రిజర్వేషన్ విధానం ఉంది. అటువంటప్పుడు ప్రత్యేకంగా ఎస్.సిలకు కాలేజీలను ఎందుకు మంజూరు చెయ్యడం లేదు? కారణాలు ఏమిటి? ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్ః గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు అడిగారు. అదనపు సీట్లకు కౌన్సిలింగ్ ఎప్పుడు ప్రారంభిస్తారని అన్నారు. ఈ సీట్లు ప్రెస్టీజియెస్ కాలేజీలలో రావడం వల్ల, దీనిని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఎప్పుడు వాటికి అడ్మిషన్స్ జరుగుతాయి? వారంలోగానా, ఈ అసెంబ్లీ అయ్యేలోగానా? రెండు, మూడు రోజులలో ఇవ్వవచ్చు. అన్నీ క్లియర్‌గా ఉన్నాయి.

శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్ః ఎ.ఐ.సి.టి.ఇ వారు ఒక పద్ధతి ప్రకారం కౌన్సిలింగ్‌కు పర్మిషన్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. కౌన్సిలింగ్ జులై 31 నుంచి మొదలయింది. ఆ తరువాత దాదాపు 43 వేల సీట్లను ఫిలప్ చెయ్యవలసి ఉండగా, రాష్ట్రంలో 30 వేల సీట్లకు కౌన్సిలింగ్ అయింది. ఈ మధ్యలో అదనపు సీట్లు వచ్చాయి. సభ్యులు అడిగారు. రెప్యూటెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో వచ్చాయి కనుక ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటాము.

రాష్ట్రంలో భారత రాజ్యాంగం ప్రకారం ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు రిజర్వేషన్ ఏ రకంగా ఉన్నాయో, ఆ ప్రకారంగా ఎక్కడా, ఎవరికీ నష్టం జరగదు. ప్రస్తుతం కౌన్సిలింగ్ ఓపెన్ కేటగిరి అయింది. ఒకటి, రెండు రోజులలో రిజర్వేషన్ కేటగిరీ ప్రారంభం అవుతుంది. సుప్రీం కోర్టు జడ్జిమెంటు ప్రకారమే ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు రిజర్వేషన్ విధానం ఖచ్చితంగాఅమలు చేస్తాము.

శ్రీ డి. గోపాల్ః నేను అడిగిన ప్రశ్న, మైనారిటీలకు కాలేజీలను ఎలాట్ చేస్తున్నారు, అదే విధంగా 15 శాతం రిజర్వేషన్ ప్రకారం ఎస్.సిలకు కాలేజీలను ఎలాట్ చేస్తారా?

శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్ః ప్రత్యేకంగా కళాశాలలు రావు. 15 శాతం ఎస్.సిలకు, 6 శాతం ఎస్.టిలకు, 25 శాతం బి.సిలకు రిజర్వేషన్ విధానం ప్రకారమే సీట్లను కేటాయించడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెం. 5 (2792) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను. క్వశ్చన్ నెం. 6 (2193) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను.

## పోలీసు స్టేషన్లకు పక్కా భవనాలు

ప్రశ్న నెం. 7 (2322)

సర్వశ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) , ఎస్. చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి) , శీతంశెట్టి వెంకటేశ్వర రావు (యల్లవరం) , ఎన్. ప్రసన్న కుమార్ రెడ్డి (కొవూరు) , రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , డి.వి. బాలవర్ధన రావు (గన్నవరం) , ఎస్. స్వామిదాస్ (తిరువూరు) .

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్స్‌కు పక్కా భవనాలను సమకూర్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

ఆ) రాష్ట్రంలో పోలీసు బలగాలు తక్కువగా వున్న విషయం నిజమేనా?

ఇ) అయితే, శాంతి భద్రతలను పరిరక్షించే నిమిత్తం తగినంత మంది పోలీసు బలగాలను, మౌలిక సదుపాయాలను మరియు పక్కా భవనాలను సమకూర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్ )

అ) అవునండీ.

ఆ) కొన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు జనాభా నిష్పత్తి తక్కువగా ఉంది.

ఇ) ఆంధ్రప్రదేశ్ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ పోలీసుల కోసం పోలీసు స్టేషను భవనాలను, క్వార్టర్లను నిర్మిస్తున్నది. 780 పోలీసు స్టేషన్లను నిర్మించడమైనది. మరో 48 పోలీసు స్టేషన్లు నిర్మాణంలో వున్నాయి. ఎప్పటికప్పుడు ఏర్పడే ఖాళీలను ఆధారంగా చేసుకుని నిరంతర ప్రక్రియగా నియామకాలను చేపట్టడమవుతున్నది.

శ్రీ ఎన్. ఆంజనేయులుః రాష్ట్రంలో క్రొత్తగా ఉన్న పోలీస్ స్టేషన్స్ అన్నిటికీ పక్కా భవనాలు ఉన్నాయా, లేదా అనే దానికి 780 పోలీస్ స్టేషన్లను నిర్మించడమైనదని, 48 నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. అవి పోగా ఎన్ని పోలీసు స్టేషన్లకు పక్కా భవనాలు అవసరం ఉన్నాయని అడుగుతున్నాను. అన్ని పోలీసు స్టేషన్లలో సిబ్బందికి పూర్తి స్థాయిలో మౌళిక సదుపాయాలు కలుగచేస్తూ, క్వార్టర్స్ ఇచ్చారా? ఆ రకంగా ఇవ్వని పోలీసు స్టేషన్ల సంఖ్య ఎంత? వాటిలో ఎంత కాలంలో మౌళిక సదుపాయాలు, క్వార్టర్స్ నిర్మిస్తారు? ప్రస్తుతం గల డి.ఐ.జి జోన్స్ సంఖ్య ఎంత? ఆ సంఖ్యను పెంచే ఆలోచన ఉందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః రాష్ట్రంలో మొత్తం 1573 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. 780 స్టేషన్లకు ఆల్‌రెడీ భవనాలు నిర్మించడం జరిగింది. 48 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. 105 భవనాలను తొందరలోనే తీసుకోవాలని అనుకుంటున్నాము. అదే విధంగా 188 పోలీసు స్టేషన్లు ప్రైవేట్ భవనాలలో ఉన్నాయి. అవి కూడా తీసుకోవాలనే ఆలోచన ఉంది. మిగతా 452 స్టేషన్లు పాత భవనాలలో ఉన్నాయి. ఫేజ్డ్ మేనర్‌లో నిర్మాణాలు మొదలు పెట్టడం జరుగుతుంది. సిబ్బంది క్వార్టర్స్ విషయం తీసుకుంటే, 3427 క్వార్టర్స్ ఇంతవరకూ నిర్మించడం జరిగింది. 3,053 క్వార్టర్స్ నిర్మాణం ఇప్పుడు జరుగుతోంది. ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ప్రతి సంవత్సరం 1000 క్వార్టర్స్ నిర్మించాలనే ప్రతిపాదనతో ముందుకు పోతున్నాము. రు. 165 కోట్లను గత 3 సంవత్సరాల నుంచీ క్వార్టర్స్, బిల్డింగ్స్ నిర్మాణం కోసం తీసుకున్నాము. ఒకే సంవత్సరంలో రు. 60 కోట్లను మౌళిక సదుపాయాల కోసం కేటాయించడం జరుగుతోంది.

డా. కోడెల శివప్రసాద రావు (నరసారావుపేట) ః పోలీస్ స్టేషన్లను పూర్తిగా స్వంత భవనాలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. కానీ ఇప్పటికీ అనేక పోలీస్ స్టేషన్స్‌లో కాంపౌండ్ వాల్స్ లేవు. అక్కడి పోలీసులకు సరైన రక్షణ లేదు. చర్య తీసుకుంటారా? క్వార్టర్స్ గురించి చెప్పారు. క్వార్టర్స్ నిర్మించినా కానీ, వాటిలో 30 నుండి 40 శాతం క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయి. అవి కేవలం 240 ఎస్.ఎఫ్.టి మాత్రమే ఉండడం వల్ల భార్యా, భర్త, ఇద్దరు పిల్లలు ఉంటే కుటుంబానికి చాలకుండా ఉండడం చేత చాలా క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయి. క్రొత్తగా చేపట్టే వాటిలో నయినా ఎక్కువ పరిమాణంతో క్వార్టర్స్ నిర్మిస్తారా? లేనట్లయితే పెట్టిన డబ్బు వృధా అవుతుంది.

ఉ. 9.00

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి (రాపూరు) ః మేడమ్ స్పీకర్, పోలీస్ స్టేషన్లకు పక్కా భవనాలను నిర్మించాలనే విషయంలో, మా నెల్లూరు జిల్లాలో వెంకటాచలం, సైదాపురం మండలాలలో ఉన్న పోలీసు స్టేషన్స్ పరిధిలో అన్‌లైసెన్స్డ్ క్రాకర్స్‌ను సీజ్ చేసి, పోలీస్ స్టేషన్స్‌లో భద్రపరిచారు. సరైన జాగ్రత్తలు తీసుకోక, అవి పేలి, రెండు స్టేషన్లు బ్లాస్ట్ అయినాయి. వాటికి క్రొత్త భవనాలను మంజూరు చేస్తారా? ఎప్పటి లోగా మొదలు పెడతారు?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : పోలీస్ స్టేషన్లకు పక్కా భవనాల నిర్మాణం కోసం ప్రస్తుతం ఇస్తున్న నిధులు కాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో అదనంగా ఇస్తారా? మాది ఏజెన్సీ ప్రాంతం. పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. ఇచ్చే నిధులు అరకొరగా ఉండడం వల్ల భవనాలు పూర్తికావడం లేదు. దీని వల్ల పోలీస్ స్టేషన్ భవనాలు, క్వార్టర్స్ కూడా మధ్యలోనే పని నిలిచిపోయే పరిస్థితి ఉంది. ఏజెన్సీ ప్రాంతాలలో పక్కా భవనాలు నిర్మించవలసిన అవసరం ఉన్నప్పటికీ, వాటికి అదనంగా నిధులు ఇవ్వవలసిన విధానం, అవసరం ఉన్నప్పటికీ, తక్కువగా ఇస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో అదనంగా నిధులు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటారా, లేదా?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : పోలీస్ స్టేషన్స్ సిబ్బంది కోసం పక్కా భవనాలను నిర్మించాలని అందుకు గాను గతంలో ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ కంపెనీ, హడ్కోల నుంచి లోన్ తీసుకోవాలని అనుకున్నది. ఆ రకంగా చర్యలు తీసుకుంటారా, లేదా? గతంలో యాక్షన్ ప్లాన్ తీసుకున్నారు. పాలసీ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ డి. నాగేందర్: రు. 165 కోట్లను పోలీస్ స్టేషన్స్ నిర్మించడానికి ఖర్చు చేసినట్లు చెప్పారు. మా నియోజక వర్గంలో గోషామహల్‌లో పోలీస్ క్వార్టర్స్ ఉన్నాయి. అదే విధంగా లక్డీకాపూల్‌లో కూడా ఉన్నాయి. లక్డీకాపూల్‌లో క్వార్టర్స్‌లో ఫెసిలిటీస్ లేవు. వారు నాకు రిప్రజంటేషన్ ఇచ్చారు. వాటర్ లైన్ లేదని, వాటర్ సప్లయ్ లేదని అంటే దానికి మేము వర్క్ చేయించడానికి పోతే, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ వారు పర్మిషన్ ఇవ్వడం లేదు. ఇస్తారా?

మేడమ్ స్పీకర్: నాగేందర్‌గారూ, ఆ వివరాలు మంత్రిగారికి పంపండి.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) : భవనాలు నిర్మించడానికి ఫండ్స్ శాంక్షన్ చేశారు. అయితే ఆ స్థలాలలో కొన్ని వివాదంలో ఉన్నాయి. భవన నిర్మాణం కోసం డబ్బు ఇచ్చారు కనుక అక్కడ ఉండే ఎస్.పికి ఫోన్ చేసి, సెటిల్ చేసేందుకు చర్యలు తీసుకుంటారా? కొన్ని చోట్ల పోలీస్ స్టేషన్స్‌కి స్థలం ఇచ్చారు. ప్రక్కగా క్వార్టర్స్‌కు సైట్ లేదు. ఏ విధంగా చర్యలు తీసుకుంటారు?

డా. పి. శంకర రావు (షాద్‌నగర్) : మహబూబ్‌నగర్ జిల్లాలో హయ్యస్ట్ క్రైమ్ రేట్ ఉంది. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ నిజాం కాలంలో స్థాపించారు. అప్పుడు 10 వేల జనాభా ఉండేది. ఇప్పుడు సుమారుగా 1 లక్షకు మించి జనాభా ఉంది. రూరల్ పోలీస్ స్టేషన్ కావాలనే ఉద్దేశంతో మంత్రిగారికి మేము రిప్రజంటేషన్ ఇచ్చాము. డి.జి.పిగారికి కూడా ఇచ్చాము. అక్కడి క్రైమ్ రేట్‌ను దృ ష్టిలో పెట్టుకుని షాద్‌నగర్‌లో చర్య తీసుకుంటారా?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం) : కోనసీమ ప్రాంతంలో 16 మండలాలకు గాను 8 మండలాలలో పోలీస్ స్టేషన్స్ లేవు. అక్కడ స్థాపించే ఆలోచన ఉందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: కోడెల శివప్రసాదరావుగారు అడిగారు. సెక్యూరిటీ ఆఫ్ ది పోలీస్ స్టేషన్స్ గురించి చెప్పారు. ఫెన్సింగ్ చేయడం వంటివి, కొని సేఫ్టీ మెజర్స్ తీసుకోవడం జరుగుతుంది. క్వార్టర్స్ సైజ్ గురించి చెప్పారు. నేనూ చూశాను. ఆ సైజ్ కొంత పెంచాలి. క్రొత్త వాటికి సైజు పెంచడం జరుగుతుంది. రామనారాయణరెడ్డిగారు అడిగారు. వెంకటాచలంలో స్పెసిఫిక్ ఇష్యూ గురించి చెప్పారు. కూలిపోయిన పోలీస్ స్టేషన్ల నిర్మాణం కోసం నేను వెరిఫై చేయిస్తాను. వెంటనే చర్యలు తీసుకుంటాను. రాజయ్య గారు అడిగారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఎక్కువ నిధులు కావాలని అడిగారు.అటువంటి చోట ఎక్కువ నిధులు ఇచ్చి, నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ముందు శాంక్షన్ చేసినా, ఎక్స్‌ట్రా ఏరియాస్ తీసుకున్నప్పుడు ఇటువంటి సమస్యలు వచ్చి ఉండచ్చు. నేను వెరిఫై చేయించి, సరి చేస్తాను. అప్పల సూర్యనారాయణగారు అడిగారు. హడ్కో నుంచి లోన్ తీసుకుని అభివృద్ధి చెయ్యాలని అనుకున్నారని చెప్పారు. ఆ రకంగానే చేస్తున్నాము. మోడర్నైజేషన్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేట్

గవర్నమెంట్ గ్రాంట్స్ అన్నిటిని కలిపి ఈ కార్యక్రమం చేపడుతున్నాము. నాగేందర్‌గారు గోషామహల్, లక్షికాపూల్‌లో క్వార్టర్స్‌లో సదుపాయాల గురించి అడిగారు. చాలా వరకూ డబ్బు ఇచ్చాము. గతంలో చాలా క్వార్టర్స్‌లో మెయిన్‌టెనెన్స్ ఉండేది కాదు. ఈ మధ్య కాలంలో చేస్తున్నాము. స్పెసిఫిక్‌గా అడిగారు. టేకప్ చెయ్యాలని చెబుతాను. బాబూరావుగారు అడిగారు. స్టేషన్ ప్రక్కనే క్వార్టర్స్ ఉండాలని అన్నారు. సైట్ లేకపోతేనే ఇబ్బంది వస్తుంది. తెలుసుకుంటాను. మహబూబ్‌నగర్‌లో అదనంగా కావాలా? ఎట్లా?

డా. పి. శంకర రావు: అదనంగా కావాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఆ ఆలోచిన ఇప్పుడు లేదు. డిమాండ్‌ను బట్టి ఆలోచిస్తాము. వేమాగారు అడిగారు. పక్కా భవనాలకు సంబంధించి నేను స్టాటస్టిక్స్ ఇవ్వడం జరిగింది.

ఉ. 9.10

## చార్మినార్, మక్కా మసీదులను పాదచారి జోనులుగా ప్రకటించుట

ప్రశ్న నంబరు 8 (2786-పి)

సర్వశ్రీ అసదుద్దీన్ ఓవైసీ, సయ్యద్ సజ్జాద్ (కార్వాన్) , ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పుర) . గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా?

అ ) చారిత్రక చిహ్నలయిన చార్మినార్, మక్కామసీదులను కాలుష్య రహితంగా చేసి పాదచారుల జోన్లుగా ప్రభుత్వం ప్రకటించిన మాట వాస్తవమేనా?
ఆ) అయినట్లయితే, ఈ ప్రాంతంలో ఏయే రోడ్లు, సబ్--రోడ్లును వెడల్పు చేయడానికి ప్రతిపాదించడం జరిగింది?
ఇ)దీని కోసం ఘాసిమియా బజారు ద్వారా షాలిబండా నుండి ఖిలవత్ వరకు గల రోడ్లను కూడా చేర్చడం జరిగిన మాట కూడ వాస్తవమేనా?
ఈ)అయితే, ఈ పనులను ఎప్పుడు చేపట్టి, పూర్తి చేయడమవుతుంది?

**శ్రీ ఎస్ .ఎం .డి.ఫరూక్:**

అ) అవునండీ
ఆ) ఈక్రింది రోడ్లను అభివృద్ధి పర్చడానికి గుర్తించడం జరిగింది.
1) మీర్ అలాం నుండి రోడ్ (అజాఖనా జహ్రానుండి దల్‌రా-మీర్-మోమిన్ టూంబ్ వరకు)
2)హరిబేలి రోడ్ (దల్‌రా -మిర్-మోమిన్ టూంబ్ నుండి హిమ్మత్‌పుర జంక్షన్ వరకు )
3) హిమత్‌పుర రోడ్ (హిమత్‌పుర జంక్షన్ నుండి ఖిలవత్ ప్యాలస్ వరకు )
4)మోతీగల్లి రోడ్ (ఖిలవత్ ప్యాలస్ నుండి లాడ్ బజారు జంక్షన్ వరకు )
5)షాద్ కేఫ్ రోడ్ (లాడ్ బజార్ టి -జంక్షన్ నుండి షాద్ కేఫ్ వరకు )
6)పెట్ల బుర్జీరోడ్ (షాద్ కేఫ్ నుండి పేట్లబుజర్జీ ద్వారా సిటీ కాలేజ్ జంక్షన్ వరకు )
7)హైకోర్టు రోడ్ (సిటీ కాలేజ్ నుండి హైకోర్టు ఉత్తరం వైపు నయాపూల్ వరకు )
8)సాలార్‌జంగ్ మ్యూజియం (నయాపూల్ నుండి సాలార్ జంగ్ మ్యూజియం ద్వారా అజాఖనా జోహ్రా వరకు )

<u>లింక్ రోడ్:</u>

1. పంచ్‌మహల్లా రోడ్ (మక్కా మసీదుకు ఆనుకొని వున్న కమాను నుండి సెట్విన్ ఆవరణ ద్వారా మోతిగల్లి వరకు )

ఇ) లేదండి.

ఈ)హైదరాబాద్ మున్సిపల్ కార్పోషన్ మీర్ ఆలాం నుండి రోడ్, హరిబౌలి రోడ్, ఖిలవత్ రోడ్, చౌవక్ రోడ్‌లను వెడల్పు చేసే పనులను ఇప్పటికే చేపట్టింది. 75 శాతం పని పూర్తయింది. చార్మినార్ పెడస్ట్రరైజేషన్ ప్రాజెక్టు అమలు చేయడానికి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ అధ్యక్షతన ప్రభుత్వం ఒక కోర్ కమిటీని రూపొందించింది. ఈ కమిటీలో పర్యటన, హైదరాబాద్ మునిసిపలు కార్పోరేషన్, ఏ.పి. ట్రాన్స్‌కో , హైదరాబాద్, మహానగర్ నీటి సరఫరా , మురుగుపారుదల మండలి, పోలీసు, టెలికాం, అగ్నిమాపక శాఖలకు చెందిన అధికారులు వుంటారు. రోడ్లు వెడల్పు చేసే పనులన్నీ కొనసాగుతున్నాయి. వాటిని 18 నెలల లోపు పూర్తి చేయడమవుతుంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, firstly, regarding question (b), the Hon'ble Minister has just now said about Panchamahala link road starting from Comman to Macca Masjid to Motigalli via SETWIN premises. As this road is being widened, more than thirty five houses are being affected. As there is a land at Pension Payment Office, I request the Hon'ble Minister to kindly give this land to the affected people because these people are living over there for the last fifty years. Am I right that recently the Hon'ble High Court of Andhra Pradesh has directed that as far as the road widening is concerned, land to land compensation should be given. Secondly, a few days ago, when the Hon'ble Chief Minister has visited Old City along with the local MLAs, had instructed that an outer ring road around Charminar should be formed. I request that this should be taken-up and in order to stop vehicular pollution and also to lessen traffic congestion around Charminar, more by-lanes should be created. Unless by-lanes are created, road widening of main road around Charminar, cannot be taken-up. Thirdly, if actual pedestranisation is taken-up, we are afraid that the whole business activity from Pattarghat to Charminar via Guljari House will be stopped leaving thousands of people unemployed. If the proposal of formation of outer ring road around Charminar is taken-up, it will be more beneficial to the people. In this regard, I humbly request the Hon'ble Minister to kindly convene a meeting of all the City MLAs, so that we can give our suggestions for the development of Old City. We want that the Old City should be developed, but not at the cost of people throwing on the roads thereby leading to another social problem.

శ్రీ ఎన్.ఎం .డి.ఫరూక్ : గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 35 కుటుంబాలు ఎఫెక్ట్ అవుతాయని చెప్పారు. దానిని గురించి పరిశీలిస్తాం . అదే విధంగా రోడ్స్ గురించి సలహా చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్ గురించి కూడ చెప్పారు. వాటన్నింటిని గురించి చర్చించడానికి తప్పకుండా ఒక మీటింగ్‌ను కన్వీన్ చేసి వారి సలహాలు తీసుకోవడం జరుగుతుంది.

డా.కె.లక్ష్మణ్ : మేడమ్ స్పీకర్, సిటీలో రోడ్ వైడనింగ్ కొరకు దాదాపు 80 శాతం వరకు ల్యాండ్‌ను అక్వయిర్ చేస్తున్నారు. ఆ విధంగా ల్యాండ్‌ను అక్వయిర్ చేస్తున్నప్పుడు నష్టపరిహారం క్రింద ల్యాండ్‌ను కోల్పోయే వారికి 'ల్యాండ్ టు ల్యాండ్ ' ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలున్నాయి. మా ఏరియాలో జవహర్‌నగర్ ల్యాండ్ అక్వయిర్ చేశారు. అదే విధంగా అడిక్‌మెట్‌లో కూడ రోడ్ వైడనింగ్ చేస్తున్నారు. రోడ్ వైడనింగ్ కొరకు ఒకసారే కాకుండా, ఇప్పటికే రెండు, మూడు సార్లు ల్యాండ్ అక్వయిర్ చేశారు. ల్యాండ్ టు ల్యాండ్ కనుక ఇవ్వకపోతే రోడ్ వైడనింగ్ వర్క్‌కు ఇబ్బంది అవుతుంది . కాబట్టి మంత్రిగారు దీనిని పరిశీలించి ల్యాండ్ టు ల్యాండ్ ఇచ్చే ప్రతిపాదన ఏదైన ఉందా?

శ్రీ ఎన్.ఎం .డి.ఫరూక్ : మేడమ్ స్పీకర్, ఇందాకే చెప్పాను. వారందరినీ పిలిపించి మాట్లాడి ఏ రకమైన చర్యలు తీసుకోవాలో ఆ రకంగా అధికారులకు ఆదేశాలివ్వడం జరుగుతుంది . ల్యాండ్ టు ల్యాండ్ ఇవ్వాలంటే కష్టమవుతుంది రోడ్ వైడనింగ్ విషయంలో.

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, హైదరాబాద్‌లోని నా నియోజకవర్గంలోని చింతల్‌బస్తీలో రోడ్ వైడనింగ్ చేశారు. ఇక్కడ ఎక్కడయితే చిన్న చిన్న బస్తీలు, చిన్న చిన్న కుటుంబాలున్నాయో, అక్కడ రోడ్ వైడనింగ్ చేసే సమయంలో వారి కన్సెంట్ తీసుకోకుండా చేశారు. అయితే పెద్ద పెద్ద వారు ఉన్న ఏరియాల్లో రోడ్ వైడనింగ్ ఎందుకు చేయడం లేదు? రోడ్ వైడనింగ్ క్రింద 60 నుండి 80 శాతం వరకు ల్యాండ్ తీసుకొంటే, ఆల్టర్‌నేటివ్‌గా సైట్ ఇవ్వాలి. పంజాగుట్ట సర్కిల్ వద్ద ఒక వ్యక్తి ఇల్లు కూలగొడితే, ఆ వ్యక్తికి 7 లక్షల రూ.ల నష్టపరిహారంతోబాటు ఒక సైట్ కూడ ఇస్తామని ఇదే హౌజ్‌లో మంత్రిగారు చెప్పారు. ఆ విధంగా ఇచ్చినట్లయితే ఆ సమాచారాన్ని కూడ ఇక్కడ పెట్టండి అప్పుడు తెలుస్తుంది ఎంతమందికి మీరు ఆల్టర్‌నేటివ్‌గా సైట్ ఇస్తుందీ లేనిదీ. నాకు తెలిసినంతవరకు అతనికి ఇవ్వలేదని. ఆ వ్యక్తి పేరు చెప్పమంటే కూడ నేను చెపుతాను. అతను మీ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తే. మీ తెలుగుదేశం పార్టీకి చెందిన వారికే ఇట్లా జరిగితే, ఇక మిగతా పార్టీకి చెందిన వ్యక్తుల పరిస్థితి ఏమిటి?

శ్రీ ఎన్. ఎం .డి. ఫరూక్ : మేడమ్ స్పీకర్, ప్రశ్న వేరు, గౌ.సభ్యులు అడిగేది వేరు. వారు అడిగిన దానికి ప్రస్తుతం నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు.

## తుంగభద్ర ఎగువకాలువకు సమాంతర కాలువ

ప్రశ్న నంబర్ 9 (159)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) , శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి (రాయదుర్గ్) , శ్రీ వై.శివరామరెడ్డి (ఉరవకొండ) . గౌ.భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) తుంగభద్ర ఎగువ కాలువకు సమాంతరంగా ఒక కాలువను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?
(ఆ)అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎం .వేంకటేశ్వరరావు ):**

(అ) అవునండి
(ఆ) రిజర్వాయరులో ఏర్పడిన పూడిక మూలంగా రైట్ బ్యాంక్ హై లెవల్ కెనాల్‌కు చేసిన కేటాయింపులోతగ్గుదలను సర్దుబాటు చేసే సాధ్యాసాధ్యతలను పరిశీలించేందుకు గాను, తుంగభద్ర డ్యామ్ నుండి కొంత మిగులు ప్రవాహాన్ని మళ్లించేందుకు సమాంతర

హై లెవల్ కెనాల్ నిర్మాణానికి ముందు సాధ్యాసాధ్యతల అధ్యయనాన్ని చేపట్టవలసిందిగా తుంగభద్ర బోర్డు అధికార వర్గాలను కోరడమయింది. ఈ విషయాన్ని తుంగభద్ర బోర్డు వారితో సంప్రదించడం జరుగుతున్నది.

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి :–అధ్యక్షా ఈ ఇష్యూ అనేక సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉంది. ప్రాజెక్టులో సిల్ట్ అప్ అయిన దానిని తొలగించి, నీటిని మాత్రమే కేటాయించమని అడుగుతున్నాం . అటు బళ్లారి జిల్లాలోనూ, ఇటు మా అనంతపురం జిల్లాలోను అన్ని పార్టీల వారు కలిసి అయిదు సంవత్సరాల నుండి సమాంతర కాలువ కొరకు పోరాడుతున్నాం . అప్పటి కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి జె.హెచ్ పటేల్‌కు, మన ముఖ్యమంత్రిగారికి కూడ విజ్ఞప్తులు పంపుకోవడం జరిగింది. అప్పటి ప్రధానమంత్రికి కూడ చెప్పడం జరిగింది. ఇప్పుడు తుంగభద్ర బోర్డు అధికారుల దగ్గర ఇష్యూ పెండింగ్‌లో ఉందంటున్నారు. దయచేసి మంత్రిగారు ఈ ఇష్యూలో చొరవ తీసుకొని, కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడి, ఒక 'పొలిటికల్ డెసిషన్ ' తీసుకోకపోతే మాత్రం కరవు జిల్లా అయిన అనంతపురం జిల్లా త్వరలోనే ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది. దేశంలో అతి తక్కువ వర్షపాతం నమోదు అయ్యే మా అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉంది. 1989వ సం .లో ప్రాజెక్టులో 23 టి.ఎం .సిల నీటి స్థానంలో పూడిక ఉంటే , ఒక టి.ఎం .సి. సామర్థ్యం గల నీటిని నిలువ చేసేందుకు వీలుగా పూడిక తీయాలంటే 100 కోట్ల రూ.ల ఖర్చు అవుతుందని అప్పట్లో డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు ఎస్టిమేట్ కూడ వేయడం జరిగింది. కాబట్టి మొత్తం పూడికను తీయాలంటే దాదాపు 3 వేల కోట్ల రూ.ల వరకు ఖర్చు అవుతుంది . కాబట్టి దీనికి సులభ మార్గంగా చాల తక్కువ ఖర్చుతో అనంతపురం జిల్లాకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలంటే, తుంగభద్రకు ప్యారలల్‌గా ఒక కాలువను త్రవ్వించాలి. బళ్లారి జిల్లా వాసులు కూడ అడుగుతున్నారు. ప్యారలల్ కెనాల్ త్రవ్వుకోవడానికి కర్ణాటక ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఒకవేళ ఆంధ్ర ప్రభుత్వం షేర్ చేసుకోవడానికి ముందుకు రాకపోతే బళ్లారి వరకు మేమే రిజర్వాయర్ కట్టుకొంటామని అంటూ, అందుకు వార తమ ప్రయత్నాలు కూడ గట్టిగా మొదలుపెట్టారు.

ఉ.9.20

ఆ ప్రయత్నాలు జరిగితే అనంతపురం జిల్లాకు శాశ్వతంగా నీరు వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి తగు చర్యలు వెంటనే తీసుకోవాలి . కర్ణాటక ప్రభుత్వంతో ఎప్పటిలోగా సంప్రదించి మాకు నీటిని కేటాయిస్తారు? ఇది చాలా సులభ మార్గం కాబట్టి వెంటనే చర్యలు తీసువాలని కోరుతున్నాను. మన ముఖ్య మంత్రిగారు చొరవ తీసుకుని కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని ఎప్పటిలోగా నెరవేరుస్తారో తెలుపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు ః– అధ్యక్షా, గౌరవ నీయ సభ్యులు తెలిపినట్లుగా అనంతపురం జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. అలాగే హెచ్.ఎమ్.సి.కి వచ్చే కేటాయింపుల తరుగుదల మూలంగా తుంగభద్ర డ్యాములో తరిగిపోయిన స్టోరేజ్ నీటి కెపాసిటీని దృష్టిలో పెట్టుకుని మన దగ్గర నుంచి మూవ్ చేశాము. వారు చెప్పినట్లు 1983లో కూడా మొదటిసారిగా దీనిని గురించి ఆలోచించడం, కొంత మిగులు నీటిని ఎసెస్ చేసి దానిని నిలుపుకోవడం కోసం డివిజన్‌ను ప్రపోజ్ చేయడం జరిగింది. దానికోసం డివిజనును కూడా శాంక్షన్ చేసి, అందుకు ఉత్తర్వులు యివ్వడం జరిగింది. తరువాత కర్ణాటక లోని రైతాంగం గానీ, యంత్రాంగం గానీ కొంత వ్యతిరేకించి దానిని అపోజ్ చేయడం జరిగిందన్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఆ తరువాత 1989లో గవర్నమెంట్ అక్కడ వున్నటువంటి ఎమ్.ఎల్.ఏ లతో, ఎమ్.పి.లతో సమావేశం జరిపారనీ, అప్పుడు ఆ కార్యక్రమం నెరవేరుతుందన్న ఆశతో వారు వున్నారనీగుర్తు చేస్తున్నాను. అయితే ఆ తరువాత ప్రభుత్వాల నుంచీ, సెక్రటరీల నుంచీ లెటర్స్ రావడం జరిగింది. ఈ హై లెవల్ పేరలల్ కెనాల్‌కు అవి సుముఖంగా లేవన్న మాట వాస్తవం . అలాగే దివాకర రెడ్డి గారు చెప్పినట్లుగా ప్రత్యేకంగా గవర్నమెంట్ లెటర్స్ వచ్చాయి ఆ కరెస్పాండెన్స్ అంతా అక్కడ వుంది . అయితే ప్రభుత్వం నుంచి వచ్చిన లెటర్‌లో పాజిటివ్ సమాధానం రాలేదు. అయితే మళ్లీ కూడా 165 వ బోర్డు మీటింగు లో దీనిని గురించి ప్రపోజ్ చేయడం జరిగింది. బోర్డ్ స్వయంగా ఫీజిబుల్ రిపోర్ట్‌ను స్టడీ చేయాల్సి వుంది. అందుకు గాను గవర్నమెంటును ఇన్వాల్వ్

చేయాలని, రెండు ప్రభుత్వాలకూ లెటర్స్ వ్రాయడం జరిగింది . తరువాత 167 వ బోర్డ్ మీటింగులో కర్ణాటక నుంచి వచ్చిన వాళ్లు మా ప్రభుత్వం దీనికి సుముఖంగా లేదని రిప్లై యిచ్చారు. ఎందుకంటే ఇది ఆంధ్రప్రదేశ్ మొదలు పెట్టినట్లయితే పెన్నా బేసిన్‌లోకి నీళ్లు వెళతాయని, అందువల్ల తమకు ఉపయోగం లేదని వారు రిప్లై యిచ్చారు. మళ్లీ కూడా 170 బోర్డ్ మీటింగు నుండి ఇనిషియేట్ చేసి ఛైర్మన్‌గారు దాని వల్ల నష్టము లేదని చెప్పి ఆ ప్రభుత్వాన్ని మరొకసారి అడిగారు. కనీసం ఫిజిబిలిటీ రిపోర్ట్ తయారు చేయడానికి పర్మిషను తీసుకోవలసిందిగా కర్ణాటక వారిని కోరడం జరిగింది . తేది 7.5.2001న జరిగిన 171 బోర్డ్ మీటింగులో దాన్ని గురించి పునఃపరిశీలన చేయడానికి మా ప్రభుత్వం సిద్ధంగా వుందని వాళ్లు చెప్పడం జరిగింది. దానిని కూడా ఎన్.డబ్ల్యు.డి.ఐ క్రింద సర్వే చేస్తే బాగుంటుందని దానిని మూవ్ చేయడం జరిగింది . అలాగే దీనికి సంబంధించిన విషయాలపై ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారు ఇనిషియేట్ చేయడానికి చొరవ తీసుకున్నారు. గతంలో కూడా ప్రభుత్వం ఈ విషయమై ముందుకు వచ్చిందని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :- అధ్యక్షా, మంత్రిగారు ఈ విషయమై సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారని చెప్పడానికి చింతిస్తున్నాను. రెండు మాసాల క్రితం కర్ణాటక ముఖ్య మంత్రి కృష్ణ గారు బళ్లారికి వచ్చినప్పుడు ఈ విషయమై మాట్లాడుతూ, కర్ణాటక ప్రభుత్వం ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను టేకప్ చేయడానికి సిద్ధంగా వుందని చెప్పారు. వారు సిద్ధంగా వున్నామని చెప్పారు. కానీ ఇంతవరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సంప్రదింపులకు రాలేదు అని చెప్పారు. అంతేకాదు, గతంలో పి.వి.నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు పుట్టపర్తిలో ఆనాటి కర్ణాటక ముఖ్య మంత్రి బంగారప్పగారు, ఆనాటి ఇక్కడి ముఖ్య మంత్రి జనార్థన రెడ్డిగారి మధ్య సంభాషణలు జరిగాయి. వారు ఒప్పుకున్నారు. అయితే దురదృష్టవశాత్తు కావేరీ డిస్ప్యూట్స్ between Madras and Karnataka వల్ల ఈ విషయం టేకప్ చేయలేదు. మరొకసారి మాట్లాడతామని చెప్పారు. తుంగభద్ర బోర్డ్ ఇండిపెండెంటుగా కొంత సర్వే చేశారు. ఫీజిబిలిటీ వుందని చెప్పారు. అది రికార్డ్స్‌లో వుంది. ఆ ప్రజల మధ్య ఈ ప్రజల మధ్య ఎలాంటి గొడవలు లేవు. అక్కడ కర్ణాటక వారు కూడా కాలువ కావాలనే అంటున్నారు. మన మంత్రిగారు ఇనిషియేట్ కాలేదని వారంటున్నారు. వారు మాట్లాడేది మాకు అర్థం కావడం లేదు. గత 10 సంవత్సరాలుగా కాంగ్రెసు, టిడిపి పార్టీల వారు ప్రభుత్వాలు ఏవయినా ఈ కాలువ కావాలనే అంటున్నారు. ఇప్పటికీ మించి పోలేదు. ఈ మాసంలో కర్ణాటక ముఖ్య మంత్రితో మన ముఖ్యమంత్రి గారు మాట్లాడి, అనంతపురం దుర్భర క్షామంలో వుంది కనుక దానిని కాపాడాలని కోరుతున్నాను. అసెంబ్లీ అయ్యేలోపు మన ముఖ్య మంత్రి గారు కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడితే అపోహలు తొలగిపోతాయని తెలియజేస్తున్నాను. ఆ హామీని మంత్రిగారు, ముఖ్యమంత్రిగారితో యిప్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సాయినాథ్ గౌడ్ (గుత్తి) :- అధ్యక్షా , అనంతపురం జిల్లా పూర్తిగా కరువు కాటకాలు నెలకొని వున్నదని అందరికీ తెలుసు. 32 టి.ఎమ్.సిల నీరు ఎలకేట్ చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా 26, 27 టి.ఎమ్.సిల నీరు కూడా రావడం లేదు. ఈ రోజు 20 టి.ఎమ్.సిల నీరు కూడా వచ్చే పరిస్థితిలేదు. ఈ సందర్భంలో పైన తుంగభద్ర డ్యామ్ చింతలూరు అన్న గ్రామం వద్ద 3 టి.ఎమ్.సి లతో ఎత్తిపోతల ప్రాజెక్టు వుంది . దానిని కర్ణాటక 18 టి.ఎమ్.సిల ప్రాజెక్టుగా కన్వర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తూ వుంది . ఈ విధంగా వారు 18 టి.ఎమ్.సి లనీటిని ఎత్తిపోతల ద్వారా తీసుకున్నట్లయితే మాకు రావలసిన నీరు తగ్గే అవకాశం వుంది. కాబట్టి అటువంటిది జరుగనీయకుండా మన ప్రభుత్వం అబ్జక్షన్ తెలుపుతుందో లేదో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను. సమాంతర కాలువ నిర్మాణానికి కర్ణాటక ప్రభుత్వం అనుమతి తెలిపింది. ఆ విషయమై మంత్రిగారిని తెలియజేయవలసిందిగా డైరెక్టుగా కోరుతున్నాను.

శ్రీ బి. నారాయణ రెడ్డి (అనంతపురం) :- అధ్యక్షా, తుంగభద్ర డ్యామ్ నిర్మాణం జరుగుతున్నప్పుడు అనుకున్న నీటి కెపాసిటీ కంటె ఇప్పుడు వున్న కెపాసిటీ తగ్గిందని, ఇప్పుడు ప్రభుత్వాలు అన్నీ ఒప్పుకున్నాయి కెపాసిటీ ఎప్పుడయితే తగ్గిందో

అప్పుడు ఫ్లడ్ ఫ్లో వాటర్‌ను డ్యామ్ కట్టేప్పుడు అగ్రిమెంట్ చేసుకున్న ప్రకారం ఉపయోగించుకునే పరిస్థితులు లేవు. ఆ పరిస్థితిలో సిల్టప్ ద్వారా వచ్చే వాటర్‌నే పార్లల్ కెనాల్ ద్వారా మన రాష్ట్రం ఉపయోగించుకోవాలి. నీటికొరతతో యిబ్బంది కరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న అనంతపురం జిల్లా వారు ఆ వాటర్‌ను వినియోగించుకునేందుకు ప్యార్లల్ కెనాల్ ద్వారా వినియోగించుకునే అవకాశాలున్నాయా? అన్న మాట ప్రకారం ఎంత నీరు అన్న విషయం అందరికీ తెలుసు. అయితే అగ్రి బేసిన్ ద్వారా పెన్నా బేసిన్‌లోకి వాటర్ పోతుందన్న విషయం తెలుసు. మంత్రి గారు చెప్పినట్లు , మరి అనంతపురం జిల్లాకు అగ్రి బేసిన్ నుంచి తీసుకునేందుకు అవకాశం వుంది. సర్‌ప్లస్ అయినప్పుడు ఎక్కువ నీరు వచ్చినప్పుడు కావాలంటే పెన్నా బేసిన్‌కు నీరు యివ్వడంలో తప్పులేదు. ఈ విషయమై ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయవలసిన అవసరం వుంది. ఏ పొలిటికల్ డెసిషన్ అవసరం వుందో దానిని ఎవరినీ అడగకుండా డ్యామ్‌కు వున్న ఎలకేట్ చేయబడుతున్న సిల్టప్ వాటర్ మనం పార్లల్ కెనాల్ ద్వారా తీసుకునే అవకాశం వుంది కాబట్టి అందుకు అవసరమైన పొలిటికల్ డెసిషన్ తీసుకునేందుకు గాను మన ముఖ్యమంత్రిగారు కర్ణాటక ముఖ్య మంత్రితో మాట్లాడి త్వరలో ఒక డెసిషన్ తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ 9 .30

డా . ఆర్ రవీంద్రనాధ రెడ్డి (అలంపూర్) : అధ్యక్షా, అనంతపూర్ తరువాత దరిద్ర జిల్లా మహబూబ్‌నగర్ . మహబూబ్ నగర్‌లో మహా దరిద్ర తాలుకాలు గద్వాల, ఆలంపూర్ . హై లెవెల్ కెనాల్‌కు, కెసి కెనాల్‌కు, ఆర్‌డిఎస్ కెనాల్‌కు అన్నింటికి కలిపి ఒకే వాటర్‌సప్లయి సోర్సు టిబి డ్యాం . హై లెవెల్ కెనాల్, ప్యారలల్ కెనాల్ ఏర్పాటుచేస్తామని అంటున్నారు . హై లెవెల్ కెనాల్‌కు కేటాయించిన వాటర్లో గాని, కెసి కెనాల్‌కు కేటాయించిన వాటర్లో గాని మాకు ఎక్కువ వస్తుందా, తక్కువ వస్తుందా ఎంత వస్తుంది చెప్పండి . ఆర్‌డిఎస్ కెనాల్‌లో బచావత్ ట్రిబ్యునల్ ద్వారా 1958 లో వాటా ఇచ్చారు . కెనాల్ త్రవ్వకం సమయంలో చెప్పిన 16 .1 టిఎంసి ఎప్పుడూ రాలేదు . కేవలం 6 టిఎంసి నుండి 10 టిఎంసి వరకు వచ్చింది . గత 30 సంవత్సరాల నుండి 10 టిఎంసి కోల్పోతున్నాము . గద్వాల, ఆలంపూరులలో 87,500 ఎకరాలు సాగు కావలసి ఉండగా 40వే ల ఎకరాలకు మించి ఎప్పుడూ కాలేదు . దీనికి కెనాల్ త్రవ్వుతారా ? తుంగభద్రకు విరివిగా లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకుని ఈ కాలువ ఏరియా స్టెబిలైజ్ కావడానికి చర్యలు తీసుకుంటారా ? ఏ విధంగా ఈ ఆర్‌డిఎస్ కెనాల్ ద్వారా రావలసిన వాటా నీటిని అందిస్తారు ?

శ్రీ వై.జి. శివ రామిరెడ్డి : అధ్యక్షా, గత చాలా సంవత్సరాల నుండి ఈ సమాంతర కాలువ ప్రతి రాజకీయనాయకుడు చర్చలు చేస్తున్నా, ప్రతి ప్రభుత్వం తప్పకుండా చేస్తున్నాము అంటున్నారు తప్ప ఇంతవరకు ఆచరణ చేయలేదు . ఎవరు ఎన్ని మాట్లాడినా, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని చేస్తే తప్ప అయే పరిస్థితి లేదు . ఆంధ్రప్రదేశ్‌లో మా జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం అని చాలామందికి తెలుసు . ఇప్పుడయినా చొరవ తీసుకుని ఈ కాలువను వీలయినంత త్వరగా ఇంప్లిమెంట్ చేసేదానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని మీద్వారా విన్నవించుకుంటున్నాను . ముఖ్యమంత్రిగారు సెషన్ అయ్యే లోపల దీని గురించి ఒక ప్రత్యేకమైన హామీ ఇవ్వాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కె జయరాం (సింగనమల) : అధ్యక్షా, తుంగభద్ర డ్యాం ద్వారా అ నంతపూర్ జిల్లాకు కేటాయించిన వాటా 32 టిఎంసి అయినప్పటికి పూడిక వలన ప్రతి సంవత్సరం త గ్గుతూ వస్తున్నది . డ్యాం పూడిక మేరకు నీరు క్రిందకు వెళ్లి సముద్రంలో కలిసి పోతున్నది . ఆ విధంగా ఎంత నీళ్లు నష్టపోతే అనంతపూర్ జిల్లాకు అంత నష్టం కలుగుతోంది . ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే ఈ నీరు సబ్స్టిట్యూట్ చేసుకుని అనంతపూర్ జిల్లాకు తేవాలంటే సమాంతర కెనాల్ ఒక్కటే శరణ్యం . అనంతపూర్ జిల్లా వనరులు చూస్తే తుంగభద్ర మాత్రమే . అనంతపూర్ టౌన్లో త్రాగునీటికి గానీ, జిల్లాలోని కొన్ని పట్టణాలలో త్రాగునీటికి ఇదే ఆధారం . ఇలాంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం నీటిని తెప్పించడానికి ప్రయత్నం చేస్తుందా ? లేకపోతే కారణం ఏమిటి ? అక్కడ చాలా తీవ్రమైన పరిస్థితి ఉంది . కారణం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎం వెంకటేశ్వర రావు : అధ్యక్షా, నేను ఇందాకే స్పష్టంగా చెప్పాను . అనంతపూర్ జిల్లాలో వున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అదేవిధంగా కెసి కెనాల్ మహబూబ్ నగర్ జిల్లాకు ఉపయోగపడే తుంగభద్ర డ్యాం సిల్ట్ మూలాన ఏర్పడిన తరుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రపోజల్ను మూవ్ చేశాము . ఈ నీళ్లను వాడడానికి, తగ్గిన నీళ్లకోసం ఎడిషనల్ కెపాసిటీ క్రియేట్ చేసి దాంట్లో వాటా కావాలనేవిధంగా ప్రయత్నం చేస్తున్నాము . ఇది ఇంటర్స్టేట్ ఇష్యూ కాబట్టి ఒకవైపు సర్ప్లస్ వాటర్ మీద సుప్రీంకోర్టులో ఇష్యూ జరుగుతున్నందున మీ అందరి క్లారిటీ తీసుకుని ముఖ్యమంత్రిగారి ద్వారా దీనిని మూవ్ చేయడానికి మీ అందరితో త్వరలో మీటింగ్ పెట్టాలని నిర్ణయించాము . దీంట్లో ఇంటర్ స్టేట్ ఇష్యూ ఉంది కాబట్టి ప్రత్యేకమైన సందర్భంలో క్లారిటీ తీసుకుని మాట్లాడవలసి ఉంది . ఈ నెలాఖరులో మీ అందరినీ పిలిపించి దీనిమీద మీటింగ్ పెట్టుకుందామని తెలియజేస్తున్నాను .

శ్రీ జెసి దివాకర రెడ్డి : అధ్యక్షా, దీంట్లో చాలా స్పష్టంగా ఉంది . అటు కర్ణాటక ప్రజలు, ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఇటు ఆంధ్రప్రదేశ ప్రజలు, , అనంతపూర్ జిల్లా వాసులు ముఖ్యమంత్రిగారు కూడా అందరూ కూడా సుముఖంగా ఉన్నారు . దీనిగురించి ఆఫీసర్స్గానీ, మంత్రులు గాని మాట్లాడితే తెగేది కాదు . కేవలం ఈ ముఖ్యమంత్రి, ఆ ముఖ్యమంత్రి కూర్చుని మాట్లాడి ఒక అంగీకారానికి వస్తే మిగతా విషయాలు ఎవరయినా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది . అదృష్టవశాత్తు ఈ ప్రశ్న రూపేణా అవకాశం కలిగింది . నేను మనవి చేసేది ఏమిటంటే రేపు గానీ మరునాడు సోమవారం లోపల మన ముఖ్యమంత్రిగారు, ఆ ముఖ్యమంత్రితో మాట్లాడి వారిద్దరికి అనుకూలమైన డేట్ ఫిక్స్ చేస్తే బాగుంటుంది . ఇది మీ సభ్యులు, మా సభ్యులు అందరూ కలిసి కోరిన అన్డిస్ప్యూటెడ్ ఇష్యూ కాబట్టి సోమవారంలోపల డేటు ప్రకటిస్తే రాష్ట్రప్రజలు హర్షిస్తారు . అదేవిధంగా అనంతపూర్ జిల్లాను కరువు బారినుండి రక్షించిన వారవుతారు . దయచేసి సోమవారం లోపల ఈ విషయాన్ని చెప్పాలని ఆశిస్తున్నాను . తప్పకుండా చెప్పాల్సిన అవసరం ఉంది .

శ్రీ ఎం వెంకటేశ్వర రావు : అధ్యక్షా, అలాగే ఆర్డి ఎస్ గురించి అడుగుతున్నారు . ఒరిజినల్గా మనకు వచ్చే ఎలొకేషన్ 6 . 5 టిఎంసి డ్యాం నుండి రావలసి ఉంటే డ్యాం నుండి వచ్చేది తగ్గింది కాబట్టి జూరాల నుండి లింక్ కెనాల్ పెట్టాము . రెండు సంవత్సరాల కాలంలో పూర్తిస్థాయిలో టెయిల్ ఎండ్ వరకు వాటర్ అందించే కార్యక్రమం చేస్తున్నాము . అది కొంత అయింది . పూర్తిస్థాయిలో నిధులు కేటాయించడం జరుగుతుందని రవీంద్రనాథ్ రెడ్డిగారికి తెలియజేస్తున్నాను . దివాకర రెడ్డిగారు ప్రస్తావించిన విషయం ఇది హై లెవెల్లో ముఖ్యమంత్రులు ఇద్దరూ కూర్చొని నిర్ణయం తీసుకోవలసిన విషయం . గతంలో కూడా ఈ విషయంగా చర్చలు జరిగి ఆగిపోయిన విషయం మరొకసారి గుర్తుచేస్తూ ఈ విషయం మూవ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను . అనంతపూర్ జిల్లాలో ప్యారలల్ కెనాల్కు ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది . ప్రతి బోర్డు మీటింగ్లో కూడా ఇనీషియేట్ చేస్తున్నాము .

ముఖ్యమంత్రిగారితో మాట్లాడి దీనికి సానుకూలంగా మన ప్రభుత్వం నుండి ఎటువంటి చర్యలు తీసుకోవాలో మళ్లీ ఈ సభకు తెలియజేయడం జరుగుతుంది .

డా. ఎం. వి. మైసూరా రెడ్డి (కమలాపురం) : మేడమ్ స్పీకర్ , ఇందులో సర్‌ప్లస్ వాటర్ ప్రశ్న లేదు . రాష్ట్రంలో కూడా ఈ విషయం మీద ఎవరికీ తగాదా లేదు . శాసనసభ్యుల సమావేశం ఏర్పాటుచేసి కూడా లాభం లేదు . కావలసింది ఆ ముఖ్యమంత్రితో మాట్లాడడం . కాబట్టి ముఖ్యమంత్రిగారిని సభకు పిలిపించి సమాధానం చెప్పించండి . ఆ ముఖ్యమంత్రితో ఏమి మాట్లాడుతారో వారితో సమాధానం చెప్పించండి . ఇందులో మంత్రిగారు తేల్చే విషయం ఏమీ లేదు . ముఖ్యమంత్రిగారిని సభకు రమ్మనండి, ఏ రోజు మాట్లాడుతారో చెప్పమనండి చర్చలకు కూడా బరువు ఏమిటి ? ఇమీడియట్‌గా కాలువ త్రవ్వమనలేదు కదా ? ఒకసారి చర్చలు విఫలం అయినాయి . ఇదేమీ పాకిస్తాన్ ఇండియా కాదు . ఇండియాలోనే వున్నాము . పక్క రాష్ట్రంలో వున్న ముఖ్యమంత్రితో మాట్లాడడం . ముఖ్యమంత్రిగారిని హౌస్‌కు వచ్చి సమాధానం చెప్పమనండి . మంత్రిగారు చెప్పలేరు కదా ? ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడాలనేది సభ్యుల డిమాండు . ముఖ్యమంత్రిగారు వున్నారు కదా ? ఆయనను హౌస్‌కు పిలిపించి ఎప్పుడు చెబుతారో చెప్పమనండి .
ఉ.9.40

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : ప్రశ్నకు సంబంధించి నేను సమాధానం చెప్పడం జరిగింది. అయినా ఈ విషయంలో, ఆ స్థాయిలో ఇంటరాక్ట్ అవవలసిన అవసరం వుంది కాబట్టి వారితో మాట్లాడి సభకు తెలియజేస్తానని స్పష్టంగా చెప్పాను. ఇప్పుడే పిలవండి, సమాధానం చెప్పమనండి అనడం భావ్యమని నేను అనుకోవడం లేదు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ముఖ్యమంత్రిగారు లీడర్ ఆఫ్ ది హౌజ్. వారు సభలో వుండాలి. వారిని రమ్మనండి.We are not demanding for surplus water.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : మైసూరా రెడ్డిగారికి తెలియంది కాదు. ఆ విషయంలో కూడా మీరు ఇంతకు ముందే చర్చించారు. రాయలసీమలో వుండే మీ అందరికీ తెలుసు. ఇది సర్‌ప్లస్ కాదు, ఆ నీళ్లే మనం వాడుకుందామని మీరంటే నేను చెప్పగలిగిందేమీ లేదు. కనుక .......

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

మేడమ్ స్పీకర్ : వారిని కంప్లీట్ చేయనివ్వండి. Don't you want answer from the Minister? Let him complete.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : మీకు కూడా కొంత క్లారిటీ వస్తుంది, అందరమూ కలిసి మాట్లాడడానికి అవకాశం వుంటుందని మీటింగ్ అన్నాను కాని మీరు ఏమీ అక్కర లేదు, ముఖ్యమంత్రిగారిని మాట్లాడమని అంటే ఆ విషయం కూడా తెలియజేస్తాను. వారి సమాధానం మీకు మళ్లీ తెలియజేస్తాను. ఇంకా ఆర్గ్యూ చేయడం సభ్యులకు అంత సబబు కాదని నేను మనవి చేస్తున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ముఖ్యమంత్రిగారిని పిలిపించండి అంటే అదేదో ప్రిస్టేజ్‌గా మీరు ఫీల్ అవుతున్నట్లున్నారు. ఈ హౌజ్‌కు ఆయన లీడర్. వారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నారు కదా, వారు సమాధానం చెప్పవచ్చు కదా? ఇది సర్‌ప్లస్ వాటర్ కాదు. ఇందులో డిస్‌ప్యూట్ లేదు. పూడికతో ఏ నీరైతే పోతోందో, ఆ 33 టి.ఎం.సి.ల నీటికి సంబంధించిన విషయం. అందుచేత ముఖ్యమంత్రి గారిని సభలోకి వచ్చి సమాధానం చెప్పమనండి అంటే, అందుకు మీకు అభ్యంతరమేముంది? మేము

కాలువలను త్రవ్వించమని కోరడం లేదు కదా? ముఖ్యమంత్రిగారున్నారు. వారు ఇక్కడ సమాధానం చెప్పవలసిన ధర్మం కూడా వుంది.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : పూడికతో వచ్చే నీరు 33 టి.ఎం.సి.లని మీరు చెబుతున్నారు. అందులో హెచ్.ఎల్.సి.కి వచ్చేది 5 టి.ఎం.సి.లు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : అది ఎంతైనా కావచ్చు, అది వేరే విషయం.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : మీరు చెప్పిన దానికే నేను చెబుతున్నాను. మనం తీసుకుంటామన్నది 25 నుంచి 28 టి.ఎం.సి.లు. దీని గురించి మనందరం ఆలోచించి మాట్లాడాలని, ఏ విధంగా అనంతపురం జిల్లాకు ఉపయోగపడాలో చర్చించి ఆ విధంగా చేద్దామనే ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప ఏదో డ్రాగాన్ చేద్దామని కాదు. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వుంది. గతంలో ఈ ఇష్యూను మూవ్ చేసారు, ఇప్పుడు మూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాము. మీరందరూ అలా చేద్దామంటే, అందరూ కలిసి ఒక అవగాహనతో ముందుకు వెళదాము, లేదంటే ముఖ్యమంత్రిగారు మూవ్ చేసి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, ఫాస్ట్‌గా జరిగేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను. ఇంకేమి చెప్పాలి?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : ఇది ఫ్లడ్ వాటరా, లేక అలాటెడ్ వాటరా అనేది అడగడం లేదు. ఆ గణాంకాలలలోకి కూడా వెళ్లడం లేదు. ఆ గవర్నమెంటు కూడా మౌలికంగా అంగీకరించింది, ఈ గవర్నమెంట్ కూడా అంగీకరించింది. ఆ ప్రజలు అంగీకరించారు, ఈ ప్రజలు కూడా అంగీకరించారు. ఏమి చెయ్యాలనేది నిర్ణయించాల్సింది ఆ ముఖ్యమంత్రి, ఈ ముఖ్యమంత్రి. మేము అడిగేదల్లా ఒక్కటే. మన ముఖ్యమంత్రిగారు, ఆ ముఖ్యమంత్రిగారితో ఎప్పుడు మాట్లాడతారు? అది చాలు. We are not demanding for any other thing. ఎప్పుడు స్టార్ట్ చేస్తారు, ఎన్ని నీళ్లు వస్తాయి అనేది మేము అడగడం లేదు కదా. ఈ విషయాన్ని 5 నిమిషాలలో సెటిల్ చేయవచ్చు.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : నేను అదే చెప్పాను. తప్పకుండా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి తొందరగా అది ఫలప్రదం అవడానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నామని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను.

(శ్రీ జె.సి. దివాకర రెడ్డిచే అంతరాయం)

మాకు ఫలప్రదం కావాలనే కోరిక వుంది. గతంలోలాగ మీటింగులు పెట్టి అనౌన్స్‌మెంట్స్ చేసి తప్పించుకోవాలని కాదు. ఫలప్రదం కావాలనే కోరుకుంటున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : ముఖ్యమంత్రిగారు ఎప్పుడు వస్తారో చెప్పండి. ఫలప్రదం అవుతుందా లేదా అనేది తరువాత విషయం. ఎప్పుడు మాట్లాడతారో చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతానని అంటున్నారు కదా? What more you need? You please tell me.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : ఫలప్రదం అవుతుందా లేదా అనేది మాకు అవసరం లేదు, మీరు అడిగితే చాలని అంటున్నారు. ఇదెక్కడి ఆర్గ్యుమెంట్? మనం సరియైన విధంగా చర్యలు తీసుకోవడానికి నేను పాజిటివ్‌గా చెబుతున్నాను.

ఏమీ అవసరం లేదు, మాట్లాడితే చాలు అంటే ఎట్లా? ఇంతకు ముందు రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఎం.ఎల్.ఎ.లతో మీటింగులు పెట్టారు. ఇప్పుడు ఒక స్టేజ్‌లో ఫాస్ట్‌గా మూవ్ అవుతున్న సందర్భంలో, దీనిని క్లించ్ చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుందామని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : ఆ ప్రభుత్వం నుంచి వస్తున్న సమాధానమేమిటంటే, ఎ.పి. గవర్నమెంటే ముందుకు రావడం లేదు, మేము ఏమీ చెయ్యలేని నిస్సహాయ స్థితిలో వున్నామని అంటున్నారు. I am not criticising the Government. నా ఆత్రుత ఒకటే. అధ్యక్షా, ఇక్కడ మేము ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. మాకు హెచ్.ఎల్.సి. రావాలనే కోరిక వుంది. వారు చెబుతున్నది ఏమిటంటే, ఈ ప్రభుత్వమే ముందుకు రావడం లేదనే ఇంప్రెషన్ ఇచ్చారు. ఒక టి, రెండు చోట్ల స్టేట్‌మెంట్ ఇచ్చారు. అందుచేత నేను చెప్పేది, ఆ ముఖ్యమంత్రిగారితో మన ముఖ్యమంత్రిగారు మాట్లాడితే 5 నిమిషాలలో సెటిల్ అయ్యే ఇష్యూ. దయచేసి ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి, ఏ రోజున మాట్లాడతారో. ఫలప్రదం అవుతుందా లేదా, ఎన్ని టి.ఎం.సి.ల నీరు వస్తుందనేది తరువాత విషయం. మాట్లాడతాము అనే హామీ ఇవ్వడానికి మీకు అభ్యంతరమేమిటి? 15 రోజులలో మాట్లాడతామనో, నెల రోజులలో మాట్లాడతామనో మాకు ఒక హామీ కావాలి. మేము అంతకంటె ఏమీ అడగడం లేదు. అది చెప్పకుండా మీరు ఎందుకు ప్రిస్టేజ్‌కి పోతారు? మిమ్మల్ని మేము బ్లేమ్ చేయడం లేదు.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : మన సైడ్ నుండి మనం పాజిటివ్‌గానే వున్నాము. బోర్డ్ అనగానే, ప్రభుత్వం వేరు, బోర్డు వేరు అని మీరు అనుకుంటున్నారు కాబట్టి ఆ సమస్య వస్తోంది. మనం మూవ్ చేస్తున్నాము. అయినప్పటికీ ముఖ్యమంత్రిగారి లెవెల్‌లో పరిష్కారం కావలసిన ఇష్యూ కాబట్టి అదే విధంగా చర్యలు తీసుకోడానికి సిద్ధంగా వున్నాము.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ముఖ్యమంత్రిగారు, ఆ ముఖ్యమంత్రిగారితో మాట్లాడతామని ఈ సభకు హామీని ఇవ్వమనండి. మేము డబ్బులు అడగడం లేదు.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : ఒక సీనియర్ మెంబర్‌గా, మీరు ఆ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. నేను బాధ్యతతో చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారే రావాలి, చెప్పాలి అంటే, ఇదెక్కడి ఆర్గ్యుమెంట్?

SRI J.C.DIWAKAR REDDY: One phone call is more than enough.

SRI M. VENKATESHWAR RAO: One phone call is sufficient అని దివాకర రెడ్డిగారు కొట్టేస్తున్నారు. గతంలో రెండు రాష్ట్రాలలో మీరుండి, ముఖ్యమంత్రుల స్థాయిలో ఎం.పి.లను కూర్చోబెట్టి మీటింగులు పెట్టి అయిపోయిందని చెప్పారు. అప్పటి ఆ గవర్నమెంటు ఇచ్చిన లెటర్ మీకు చదివి వినిపించమంటే వినిపిస్తాను. అనవసరంగా పాత వాటిల్లోకి పోయి కాంట్రావర్సీలు తెచ్చుకోకండి. మనమందరమూ ఒకటిగా వుందాము. ముఖ్యమంత్రిగారిని ఇనేషియేటివ్ తీసుకోమని కోరడానికి సిద్ధంగా వున్నాము. ముఖ్యమంత్రిగారు అదే లైన్‌లో వున్నారు. మీది అర్థం లేని ఆర్గ్యుమెంట్.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఆ మాట ముఖ్యమంత్రిగారినే చెప్పమనండి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందల) : సమస్య ఎంత తీవ్రంగా వున్నదీ అనేది హౌజ్ పూర్తిగా చూసింది. గడచిన 2, 3 దశాబ్దాలుగా తప్పనిసరిగా దీనికి ఒక సొల్యూషన్ కావాలని కోరుకున్నాం. అదే విధంగా మాకు పారలల్ హై లెవెల్ కెనాల్ కావాలనేది ఆ జిల్లావాసుల ప్రగాఢ ఆకాంక్ష. ప్రభుత్వాలు రోజూ చెబుతూనే వున్నాయి. గడచిన 23 సంవత్సరాలలో 18 సంవత్సరాలు అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ చెప్పింది, 5 సంవత్సరాలు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కాని

ఇస్యూ ముందుకు కదలడం లేదు. దయచేసి ఎక్స్‌ట్రా ఎఫర్ట్ కావాలి. అధ్యక్షా, I got some documentary evidence. బళ్లారికి సంబంధించిన పార్లమెంట్ సభ్యుడు కె.సి.కొండయ్య గారితో సహా, అనంతపురం జిల్లా పార్లమెంట్ సభ్యుడు వెంకట్రామి రెడ్డిగారు, కర్నూలు పార్లమెంట్ సభ్యుడు కోట్ల విజయ భాస్కర రెడ్డిగారు, కొప్పల్ పార్లమెంట్ సభ్యులు బసవరాయరెడ్డిగారు, రాయచూరు పార్లమెంట్ సభ్యుడు రాజా రంగప్ప గారు, నాతో కూడా కలిపి మేమంతా కలిసి ముఖ్యమంత్రి పటేల్ గారిని రిక్వస్ట్ చేసాము. ఇది బళ్లారి, అనంతపురం జిల్లాలకు ఉపయోగపడే విషయం. రెండు జిల్లాలకు మేలు జరుగుతుంది, రెండు జిల్లాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు ఒప్పుకుంటున్నారు, అందరమూ అడుగుతున్నాము అని చెప్పడం జరిగింది. కాని ఇది హయ్యర్ లెవెల్‌లో కొంత ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో చేసుకోవలసిన విషయం. Yes, this is a matter agitating the minds of every one of us.

ఉ.9.50

దయచేసి ఒకనెలలోపల, రెండు నెలల లోపలా అనేది చెప్పమనండి. ఒక తేదిని ఇవ్వమని చెప్పండి.వచ్చే ఒక నెల లేకపోతే రెండునెలల్లో తప్పకుండా మన ముఖ్యమంత్రి , ఆ ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యకి పరిష్కారాన్ని తీసుకురావడానికిగాను తప్పనిసరిగా మార్గాలను వెదుకుతున్నామనే హామీని ఇవ్వమనండి. లేదా హౌస్‌లో ఫ్లోర్ లీడర్ ఉన్నారు, వారిని పిలిపించమనండి, మాట్లాడమనండి. ఇంత సీరియస్ సబ్జక్ట్ అయితే, ఏదో సాధారణంగా గడచిన రెండు, మూడు దశాబ్దాలుగా చూస్తున్న హామీల మాదిరిగా ఈ వాగ్దానమూ ఉంటుందనే భయం తప్ప మరొకటి కాదు. ఏదో విధంగా, పరిస్థితి సానుకూలంగా ఉండే విధంగా, మన ముఖ్యమంత్రి, ఆ ముఖ్యమంత్రితో మాట్లాడి తగు విధంగా సర్దుబాటు చేసే విధంగా ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని కోరుతున్నాను. మొత్తం చూసినట్లయితే, రాజస్థాన్‌లోని జైసల్మార్ జిల్లా తరువాత తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం జిల్లానే. కేవలం 250 మి.మీ. వర్షపాతం ఉన్న జిల్లా. కాబట్టి దయచేసి ప్రత్యేకమయిన ఆలోచన చేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం . వెంకటేశ్వరరావు: గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు వారు యం .పిగా ఉన్నప్పుడు, ఆ ప్రాంతంలోని పార్లమెంట్ సభ్యులంతా కలిసి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసిన ఉత్తరాల వివరాలు ఉన్నాయి. నేను తమ ద్వారా వారిని కోరేదేమంటే, ఇంత వ్రాసినా, ఆ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ వారు అయినప్పటికి ఇది ఫలప్రదం కాలేదు. వారికి ఉన్న రిజర్వేషన్స్ వారికి ఉన్నాయి. కాబట్టి కొంత మూవ్ కావడం లేదు. ఇప్పుడు కొంత స్థాయిలో ఉంది. ప్రభుత్వం చేయడానికి కొంత సుముఖంగా ఉంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడి చెబుతానుఅని చెప్పిన తరువాత కూడా ఇప్పుడే చెప్పండి, ఫోన్‌కాల్ ద్వారా చెప్పండి, సోమవారం చెప్పండిఅని అంటే ఎలా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఒకటి లేదా రెండు నెలల్లోఅని చెప్పమనండి. ఇంత కాలం అని చెప్పమన్నాము. అలా చెప్పమూఅని అష్యూరెన్స్ కమిటిలో పెడితే అది మళ్లా బుట్టధాఖలు కావాలా? వారి ఇష్టం వచ్చినంత టైమ్ లిమిట్ తీసుకోమనండి. ఒక నెలా, రెండు నెలలాఅని అంటే అలా కాకుండా చేస్తామని అంటే అది మళ్లీ అష్యూరెన్స్ కమిటికి పోయి, అక్కడి సభ్యుల పర్యవేక్షణకు పోయే పరిస్థితి చేయకుండా ఉండాలంటే, కాలపరిమితిని పెట్టమనండి.

శ్రీ యం . వెంకటేశ్వరరావు : దీనిని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకొని వర్కవుట్ చేస్తోంది. మొన్న ఈ మధ్యనే కేసు ఫైల్ చేసిన సంధర్భంలో అక్కడున్న దాని మీద కొంత సమన్వయం కావాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాము, మేము అంతా సిద్ధంగా ఉన్నాము. ముఖ్యమంత్రిగారు మాట్లాడడానికి, లేఖ వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారు. సదరు శాఖామంత్రిగా నాకు తెలుసు. మూవ్ అయిన దానినిబట్టి చెబుతున్నాను. వారితో మాట్లాడి మళ్లి వీరికి ఇన్‌ఫార్మ్ చేయమన్నా అన్నీ కూడా పాజిటివ్ స్టెప్స్ తీసుకుంటామని తమ ద్వారా వారికి స్పష్టంగా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) ః అధ్యక్షా, తమకు ధన్యవాదాలు. మంచి సమయంలో ఈ ప్రశ్నను అడ్మిట్ చేశారు. కర్ణాటక ప్రభుత్వం బళ్లారి జిల్లాకు మాత్రమే ఉపయోగపడే విధంగా సమాంతర కాలువను త్రవ్వడానికి పథకం తయారు చేసింది. పనులు ప్రారంభించడానికి సిద్ధమయి ఉన్నారు. ఏ మాత్రమూ మనం ఆలస్యం చేయడానికి వీలు లేదు. సోనియాగాంధిగారు పార్లమెంట్ సభ్యురాలిగా కాంటెస్ట్ చేసి, అక్కడి నుండి రాజీనామా చేసినప్పుడు ఒక ప్రత్యేకమయిన ప్యాకేజ్‌ని కర్ణాటక ప్రభుత్వం ప్రారంభించింది. అందులో ఇది ఒక భాగము. ఇప్పుడు మనం ఏ మాత్రం ఆలస్యం చేసినా వారికి సంబంధించిన నేలలో మాత్రమే వారు త్రవ్వుకొని మళ్లీ ఆ నీరు మనకు భవిష్యత్తులో రాకుండా చేసే ప్రమాదం ఉంది. మనం అటువంటి పరిస్థితిలో ఉన్నాము. కాబట్టి దీనిని మంత్రిగారు ఆశామాషీగా తీసుకుంటే కాదు. మేమంతా అడిగేది ఒక్కటే. మన ముఖ్యమంత్రిగారు, ఆ ముఖ్యమంత్రిగారితో పొలిటికల్ డైలాగ్ ఎప్పుడు ప్రారంభిస్తారు. 15 రోజుల క్రితం మన ముఖ్యమంత్రిగారు బెంగుళూరు వెళ్లినప్పుడు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజికి సంబంధించిన సమావేశంలో కూర్చుంటే, అక్కడున్న పత్రికా విలేఖరులు స్పష్టంగా అడిగారు. రెండు రాష్ట్రాలకూ సంబంధించిన దీని గురించి ఏమి చేస్తారని అంటే, దురదృష్టం ఏమిటంటే, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రాష్ట్రాన్ని చూసుకుంటారు, నేను నా రాష్ట్రాన్ని చూసుకుంటానుఅనే చులకన మాట మాట్లాడారు. దీని గురించి మాట్లాడకపోవడం చాలా భాద కలిగింది. ఈ ప్యారలల్ కెనాల్ గురించి ఈ ముఖ్యమంత్రి ఆ ముఖ్యమంత్రితో మాట్లాడకపోతే శాశ్వతంగా మాకు డ్యామేజ్ జరుగుతుంది. బళ్లారి జిల్లా వారు అక్కడ త్రవ్వుకోడానికి సిద్ధపడ్డారు. మన ముఖ్యమంత్రిగారు ఆ ముఖ్యమంత్రితో ఏ తేదీన మాట్లాడతారో హామీ ఇవ్వమనండి.

శ్రీ యం . వెంకటేశ్వరరావు ః రఘువీరారెడ్డిగారు చెప్పినట్లు తుంగభద్ర మీద వారు ప్యారలల్ కెనాల్ త్రవ్వుతున్నారనే మాట కాదు ..... మొదలు పెట్టలేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః మొదలు పెట్టే ప్రమాదం ఉంది.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డిః నా నియోజక వర్గం అక్కడే. నేను ఫ్యాక్ట్స్ చెప్పాలి. ...

శ్రీ యం . వెంకటేశ్వరరావుః వారి దగ్గర కొంత సమాచారం ఉంది. మా దగ్గర కొంత సమాచారం ఉంది. వారు కూడా ఈ ప్రాజెక్ట్‌లో వచ్చే సిల్ట్‌ని మళ్లీ వేరే ప్రాజెక్ట్‌కి డైవర్ట్ చేస్తున్నామనే ప్రపోజల్ తయారుచేసి పెట్టారు. దీనికి మనం అభ్యంతరాలు చెప్పాము. ఇంతకుముందు కేసులో ఉంది. ఇప్పుడూ ఉంది. 11 టియంసి డైవర్ట్ చేసుకునే విధంగా వారు చెప్పారు. అదీ కాకుండా, మాకు వారికి ఉపయోగపడే ప్రపోజల్ చెప్పినా, వారూ మేమూ కూర్చోవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడితే సరిపోతుంది. వారి వద్ద ఉన్న సమాచారంతోబాటు మా వద్ద ఉన్న సమాచారాన్ని అంతా కలిపి తయారుచేసుకొని ముఖ్యమంత్రికి చెప్పి మూవ్ చేద్దామనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను.

డా.యం .వి. మైసూరారెడ్డిః మేము దీనిని డిస్‌ప్యూట్ చేయడం లేదు. టెక్నికాలిటీస్‌లోకి పోవడం లేదు. మేము అడిగేది ఒకే ప్రశ్న. దానికి సమాధానం చెప్పమనండి. మన ముఖ్యమంత్రి కర్ణాటక ముఖ్యమంత్రితో తుంగభద్ర ప్యారెలల్ కెనాల్ గురించి చర్చించడానికి సంసిద్ధంగా ఉన్నార ని ఈ సభలో హామీ ఇవ్వమని కోరుతున్నాము.

శ్రీ యం. వెంకటేశ్వరరావుః వారు మాట్లాడితే సరిపోతుందనే లైన్‌లో వారు మాట్లాడుతున్నారు. కావలసినవన్నీ చూసుకొని ఆ ప్రాజెక్ట్ తీసుకురావడానికి మనం మూవ్ అవుతున్నాము. ఈ ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉంది, ఆ విధంగా చేస్తున్నామని చెప్పినా కుడా వారు అలా మాట్లాడితే ఎలా?

( అంతరాయం )

ఇంత నేను చెప్పిన తరువాత కూడా ఇలా మాట్లాడితే ఎలా? నేను చాలా స్పష్టంగా చెప్పాను. ....

శ్రీ పి. వేణుగోపాలరెడ్డిః కర్ణాటకలో జరిగే వాస్తవాలు నేను చెబుతాను. మంత్రిగారు ఇప్పుడు చెప్పారు. వారు చేసుకున్నదానికి మేము అబ్జక్షన్ చేశామన్నారు. మనం ఎన్ని అబ్జక్షన్స్ పెట్టినా ఏమీ కాదు. అల్‌మట్టి ఏమయ్యింది. వారు మనలను లెక్కపెట్టడం లేదు. అప్పర్ తుంగకి ప్రాజెక్ట్ కడుతున్నారు. రాబోయే రోజులలో మన ప్రాజెక్టులను నిర్వీర్యం చేసే పరిస్థితులలో ఉన్నారు. మనకు వచ్చే వాటాను రానివ్వకుండా చేసే విధంగా ఉన్నారు. మన అబ్జక్షన్స్‌ని లెక్కపెట్టే పరిస్థితిలో లేరు. కాబట్టి తక్షణమే మంత్రిగారు తగు చర్య తీసుకొని వారితో మాట్లాడకపోతే బళ్లారిలో వారు చేసుకుంటారు. అక్కడి క్యాబినెట్ మంత్రులతో నాకు పరిచయాలు ఉన్నాయి. కాబట్టి వారితో నేను మాట్లాడాను. ఆంధ్రప్రదేశ్ నుండి ఇనిషియేటివ్ స్టెప్స్ తీసుకోకపోతే మా జిల్లాకు మేము సెపరేట్‌గా నీరు తీసుకువస్తామని వారు చెబుతున్నారు. కాబట్టి వెంటనే దీని మీద తదుపరి చర్యలు గైకొని, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని హామీ ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.
ఉ.10.00

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, హై లెవల్ ప్యార్లల్ కెనాల్ గురించి ప్రభుత్వానికి ఏమాత్రం అబ్జక్షన్ లేదు. దీని విషయంలో తప్పకుండా పాజిటీవ్‌గా ఆలోచిస్తాము. నేను ఇంతవకు ముందు మీ అందరితో కృష్ణా వాటర్ గురించి మాట్లడాను. ఈ విషయమై కూడా సభ సమావేశాలు ముగిసేలోపే మాట్లాడతాను. మన ఏ విధంగా మాట్లాడి చేయాలన్న విషయమై ఒక డెషిషన్ తీసుకొని we will take it up. మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలి. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపిస్తాను. మనమందరం కలిసి చర్చిద్దాము. ఏ విధంగా చేస్తే బాగుంటుందో చెపితే వెంటనే టేకప్ చేస్తానని మీ అందరకు హామీ ఇస్తున్నాను. ఈ విషయంలో ఏ మాత్రం వెనకపడేది లేదు. ఇక్కడే చర్చించాలంటే కొన్ని డెలికసీలు ఉన్నాయి. మనమందరం కలిసి మాట్లాడుకొందాము. Then we will take a decision positively.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- శాసనసభ సమావేశాలు ముగిసేలోపు, ఈ అంశానికి సంబంధించి, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపించి ఒక డెసిషన్ తీసుకొంటామని అంటున్నారు. ఓ.కే.

## ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీలో ఎం .ఎస్ . ప్రోగ్రాం

ప్రశ్న నెం. 10 (1202)

సర్వ శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) , డి. శివరామ్ (కందుకూర్) , గద్దె బాబూరావు, ఎన్. ఆంజనేయులు, ఎస్. వెంకటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు (మధిర) , డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) , ఎమ్.వి.వి. సత్యనారాయణ (చింతపల్లి) , రమేష్ రాథోడ్ మరియు శ్రీమతి పి. వరలక్ష్మి (విశాఖపట్నం) . గౌరవనయలైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో అమెరికాకు చెందిన కార్నిగెమెలన్ యూనివర్శిటీతో కలిసి

ఎమ్.ఎస్. కోర్సు నొకదానిని సార్వత్రిక రంగంలో సంవత్సరానికి లక్ష మంది ఐ.టి. నిపుణులను తయారు చేయటానికి ఏర్పాట్లు చేస్తున్న వార్త వాస్తవమేనా ?

ఆ. అయినచో, ఈ శిక్షణా కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమవుతుంది ?

ఇ. అందు నిమిత్తం ఇతర దేశాల వారిని లెక్చరర్లుగా నియమిస్తారా ?

**ముఖ్యమంత్రి గారి తరఫున ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు)**

అ. అవునండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రగంలో ఎమ్.ఎస్. కోర్సు నొకదానిని అమెరికాకు చెందిన కార్నిగెమెలన్ యూనివర్శిటీ కలిసి సంయుక్తంగా సార్వత్రిక రంగంలో సంవత్సరానికి పదివేల మంది ఐ.టి. నిపుణులను తయారు చేయటానికి ఎమ్.ఎస్. (ఐ.టి.) అనే కోర్సును ప్రారంభించటమైనది

ఆ. సదరు కార్యక్రమము 4.9.2001న ఆరంభించటమైనది.

ఇ. కావలసినమేర ప్రతి భాగస్వామ్య విశ్వవిద్యాలయ పరిధిలో, స్థానికంగా లభ్యమయ్యే ఐ.టి. రంగంలోని నిపుణులకు మెంటార్లుగా వ్యవహరించటానికి తగిన శిక్షణ నివ్వటం జరుగుతుంది.

డా. డి. శివరామ్ :- అధ్యక్షా, ఈ ఎమ్.ఎస్. కోర్సు యొక్క ట్రెయినింగ్ ఎంత కాలం పడుతుందో చెప్పలేదు. ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎమ్.ఎస్. ప్రోగ్రాం ద్వారా ట్రెయినింగ్ ఇచ్చి, విదేశాలకు పంపించే పద్ధతి కాకుండా, మన రాష్ట్రములో కానీ, దేశములో కానీ రూరల్ డెవలప్‌మెంట్‌కి ఉపయోగపడే విధంగా ఈ ప్రోగ్రామ్స్ అన్నింటినీ ఎంతవరకు చేయగలమనే విషయం గురించి చెప్పాలని అడుగుతున్నాను. ఇదే పద్ధతిలో Information Technology రంగంలో unhealthy institutions చాలా వస్తున్నాయి. వీటిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటుంది ? ప్రస్తుతం ఐ.టి. రంగం ద్వారా ఉద్యోగావకాశాలు తగ్గుతున్నట్లు పేపర్స్‌లో వస్తున్నాయి. ఇక్కడ ట్రెయినింగ్ అయిన వారికి ఉద్యోగావకాశాలు సరిగా వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా ?

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఐ.టి. రంగంలో unhealthy institutions గురించి సభ్యులు ప్రస్తావించారు. unhealthy institutions వస్తే వాటిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు సూపర్వైజ్ చేస్తుంది. ఈ ఎమ్.ఎస్. కోర్సు ట్రైనింగ్ బిసిఎ., బి.ఎ., బి.ఎస్.సి., బి.కామ్ గ్రాడ్యుయేట్స్‌కి మూడు సంవత్సరాలు, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, మెడిసిన్, లా చదివిన వారికి రెండు సంవత్సరాలు మరియు One year PGDIT Programme for all graduates ఉండేలా డిజైన్ చేస్తున్నాము. ఎమ్. ఎస్. (ఐ.టి.) చాలా ముఖ్యమైన కోర్సు. దీనికి తగిన ఫ్యాకల్టీలను ఇవ్వాలన్న ఉద్దేశ్యముతో, బయటవారిచే ట్రెయినింగ్ ఇప్పిస్తే, మంచి విద్యార్థులను తయారు చేయవచ్చనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది.

డా.డి.శివరామ్ :- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, తెలుగుదేశం ప్రభుత్వము అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ప్రజల ముంగిటకు చేరేలా చేస్తున్నది. దీని ద్వారా సర్వీసెస్ ప్రజల ముంగిటకు తీసుకెళ్లే అవకాశం ఉందా అని మంత్రిగార్ని అడుగుతున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: This is a wide Issue. అయినప్పటికీ, ఐ.టి. రంగములో మొట్టమొదటగా మన రాష్ట్రం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నది. నేడు ఐ.టి. రంగములోని టెక్నాలజీని ప్రతి గ్రామానికి తీసుకువెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వివిధ రకాలైన సమస్యల పరిష్కరించడానికి ఇదెంతో ఉపయోగపడుతుందన్న ఉద్ధేశ్యముతో ప్రభుత్వం ఈ విధానాన్ని అవలంభిస్తోంది.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, మన రాష్ట్రములో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలోంలో ఎమ్.ఎస్. ప్రోగ్రామ్ ప్రారంభించడం మనందరం సంతోషించదగ్గ విషయం. ఈ ఐ.టి. ఎమ్.ఎస్. ప్రోగ్రామ్ చేయడానికి కనీస విద్యార్హత ఏమిఉండాలని మీరు నిర్ణయించారు. ఏ పద్ధతిలో ఈ ఎమ్.ఎస్. ప్రోగ్రామ్‌లో విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. ఈ ప్రశ్న ముఖ్యమంత్రి గార్కి సంబంధించింది. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ఇది ముఖ్యమంత్రి గార్కి చాలా ఇష్టమైన సబ్జెక్టు కాబట్టి వారే సమాధానం చెపితే బాగుంటుంది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ అందుబాటులో ఉండాలన్న ఉద్ధేశ్యముతో అనేక బి.సి.ఎ. కాలేజీలను తెరవడం జరిగింది. దురదృష్టమేమంటే, ఈ సంవత్సరం నుండి కామన్ ఎన్‌ట్రెన్స్ ఎగ్జామ్ కండక్ట్ చేసిన తరువాత, గ్రామీణ ప్రాంతాలలోని కాలేజీలకు విద్యార్థులను అలాట్ చేసిన తరువాత వారు అడ్మిషన్ తీసుకోవడం లేదు. కేవలం హైదరాబాదు, దాని చుట్టుపక్కల ఉన్న కాలేజీల్లోనే అడ్మిటౌతున్నారు. ఇంటర్మీడియట్ తరువాత నేరుగా డిగ్రీలో ఏ విధంగానైతే విద్యార్థులు అడ్మిటౌతున్నారో అదే మాదిరిగా ఈ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌తో సంబంధం లేకుండా బి.సి.ఎ.లో జాయిన్ కావడానికి అడ్మిషన్ ఇస్తే బాగుటుంది. చాలా మంది డబ్బు ఖర్చు చేసి గ్రామీణ ప్రాంతాలలో, ఈ కాలేజీలను ఏర్పాటు చేశారు. ఒక్క విద్యార్థి కూడా వాటిలో చేరకపోవడం వల్ల ఈ కాలేజీలు మూత పడే పరిస్థితి ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకొంటే బాగుంటుంది.

శ్రీ వి. వేణుగోపాలరెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను అభినందిస్తున్నాను. అనేక మంది విద్యార్థులు వ్యయ ప్రయాసలకు ఓర్చి అమెరికాకి వెళ్లి ఈ ఎమ్.ఎస్. డిగ్రీని సంపాదిస్తున్నారు. ఈనాడు అమెరికాకు చెందిన Carnegie Mellon University తో కలిసి సంయుక్తముగా సార్వత్రిక రంగంలో ఆంధ్రాలోనే ఎమ్.ఎస్. డిగ్రీని తెచ్చుకోవడమన్నది చాలా ముఖ్యమైన, అభినందించతగ్గ విషయం. ఈ విధంగా సంపాదించిన డిగ్రీ, అమెరికా యూనివర్శిటీలలో సంపాదించిన ఎమ్.ఎస్. డిగ్రీతో సమానమౌతుందా ? లేదా ? ఈ కోర్సు కాల వ్యవధి మూడు సెమిస్టర్లా ? నాలుగు సెమిస్టర్లా ? డ్యూరేషన్ ఎంత ? సంవత్సరానికి పది వేల మంది ఐ.టి. నిపుణులను తయారుచేస్తామని అంటున్నారు. అన్ని యూనివర్శిటీల్లో ఈ కోర్సులను ఇంట్రొడ్యూస్ చేస్తారా ? లేక యూనివర్శిటీ కి అనుబంధముగా ఉన్న అన్ని కాలేజీల్లో పెడతారా ? తెలియజేయాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ బి.సి.ఎ. కామన్ ఎంట్రెన్స్ గురించి చెప్పారు. దీని విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుంది. వీలైతే డీ సెంట్రలైజ్ చేసి ఆ కాలేజీలకే ఇచ్చి ఎందుకు చేయకూడదన్న విషయాన్ని ఆలోచిస్తాము. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నాము కాబట్టి, దీని విషయమై తొందరలో డెసిషన్ తీసుకొంటాము. ఎమ్.ఎస్. (ఐ.టి. ) పెట్టిన ముఖ్యోద్ధేశం ఏమంటే, ఎవరైనా చదువుకొని, బేసిక్‌గా ఒక డిగ్రీ చేసి Law, MBBS, Agriculture లేకపోతే వేరే ప్రొఫెషనల్ కోర్సులు చేసిన తరువాత కంప్యూటర్‌లో మాస్టర్ డిగ్రీ చేసుకొనేందుకు ఈ ఎమ్.ఎస్. (ఐ.టి.)ని పెట్టాము. ఆ విధంగా డిస్టెన్స్ ఎడ్యుకెషన్ మాడ్యూల్‌లో పెట్టాము. దీనికి టైమ్ లిమిట్ లేదు. తెలివైన వారు రెండున్నర సంవత్సరాలలో పూర్తి చేసుకోవచ్చు. మరి కొందరు ముడున్నర సంవత్సరాలలో తీసుకోవచ్చు. ఆ డ్యూరేషన్ ఏమీ లేదు.
ఉ.10.10

రౌండ్ ద క్లాక్, 24 గంటలూ ఎప్పుడైనా సరే పోయి పని చేయడానికి అవకాశం ఉంటుంది. మినిమం 12 గంటలు పని చేయడానికి అవకాశం ప్రొవైడ్ చేశారు. డే అండ్ నైట్ ఆదివారాలు కూడా ఓపెన్ ఉంటుంది. న్యూ క్రియేటివిటీ కింద ఈ యాక్టివిటీ పెట్టడం జరిగింది. 3 ప్లేసెస్‌లో అనగా జెఎన్‌టియు; రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ, వరంగల్; హైదరాబాదు ఐఐఐటి లలో స్టార్టు చేశారు. ఇది అయినాక అన్ని యూనివర్సిటీలలో, అదే మాదిరిగా మంచి ఇంజనీరింగ్ కాలేజీలలో పెడుతున్నారు. ఇవన్నీ ఐటి ఎనేబుల్డ్ సర్వీసెస్‌గా రాబోయే రోజులలో కన్సెల్టెన్సీగా పనికి వచ్చే కోర్సెస్ పెట్టాలని. ఇప్పటికే ప్రపంచం మొత్తం ఐటి ఎనేబిల్డ్ సర్వీసెస్ బాగా పెరిగిపోతున్నాయి. మార్కెట్ స్లోడౌన్ అయ్యాక ఇండియా మీద ఎక్కువ కాన్‌సెంట్రేషన్ వస్తుంది. కాబట్టి ఈ డిగ్రీని ప్రైవేట్ వారు ఎవరైనా స్పాన్సర్ చేస్తే వాటిని టేకప్ చేస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే డేటుడే లైఫ్‌లో ఉపయోగపడే విధంగా లేటెస్ట్ టెక్నాలజీలో బేసిక్ డిగ్రీ స్పెషలైజేషన్ పెట్టుకుని అక్కడ నుండి ఐటి మీద పోతే డొమైన్ ఎక్స్‌పర్టయిజ్ వచ్చే అవకాశం ఉంటుంది. ఆ విధంగా కార్యక్రమం స్టార్టు చేశారు. ఇది బిగినింగ్ మాత్రమే. దీనిలో చాలా ఇంప్రూవ్‌మెంటు తీసుకువస్తున్నారు. ఆ విధంగా డిస్టెంట్ ఎడ్యుకేషన్ మాడ్యూల్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టి రెండూ ఇంటిగ్రేట్ చేసి ఈ ఎడ్యుకేషన్ పెట్టారు.

MADAM SPEAKER : Now, the Question Hour is over.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము-1)

## <u>సంతాప ప్రతిపాదన</u> లు

### కొంతమంది మాజీ శాసన సభ్యుల మృతి పట్ల

మేడమ్ స్పీకర్ " ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ ఎన్. యతిరాజారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ ఎన్. యతిరాజారావు గారు వరంగల్ జిల్లా చెన్నూరు నియోజక వర్గమునకు 1962-67 సంవత్సరములలో మరియు 1975 నుండి 1999 వరకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు దేవాదాయ శాఖా మంత్రిగా, సహకార శాఖా మంత్రి గా, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థకు అధ్యక్షులుగా సమర్థవంతముగా పని చేశారు. వీరు శాసనసభా సమావేశములలో, శాసనసభా కమిటీలలో సభ్యునిగా, ఛైర్మన్‌గా చురుకుగా పాల్గొంటూ, మంచి సలహాలు ఇచ్చేవారు. వీరు ఎథిక్స్ కమిటీ ఛైర్మన్‌గా కూడా పని చేశారు. వీరు వివిధ హోదాలలో నియోజకవర్గ అభివృద్ధికి విశేషముగా కృషి చేశారు.

వీరు కొంత కాలముగా అస్వస్థులుగా ఉంటూ, 2001, జూన్ 3వ తేదీన మరణించారు. వీరి వయస్సు 72 సంవత్సరములు.

" ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ తోట సుబ్బారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ తోట సుబ్బారావు గారు 1983, 1985-89 సంవత్సరములలో జరిగిన ఎన్నికలలో తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గము నుండి శాసనసభా సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు రవాణాశాఖా మంత్రి గా పని చేశారు. వీరు లోక్‌సభ సభ్యునిగా కూడా ఉన్నారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికై ఎంతో కృషి చేశారు.

వీరు తీవ్ర అస్వస్థతకు గుర్త్తె 2001, జులై 9వ తేదీన మరణించారు. వీరి వయసు 66 సంవత్సరములు.

" ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ గోనెపాటి శ్యామారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ గోనెపాటి శ్యామారావు గారు 1983 - 84 సంవత్సరములలో శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు పాలకొండలో అగ్నిమాపక దళ కేంద్రం ఏర్పాటు, డిగ్రీ కళాశాల ఏర్పాటులో విశేష కృషి చేశారు. వీరు కొంతకాలం పాటు లిడ్‌క్యాప్ ఛైర్మన్‌గా మరియు జిల్లా టెలికం సలహా మండలి సభ్యునిగా పని చేశారు.

వీరు కొంత కాలంగా ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతూ 2001, ఏప్రిల్ 8వ తేదీన మరణించారు. వీరి వయసు 49 సంవత్సరములు.

" ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ పోల్సాని నర్సింగరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ పోల్సాని నర్సింగరావు గారు 1957-62 మరియు 1967 - 72 సంవత్సరములలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజక వర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులుగా పని చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు.

వీరు 2001, ఆగస్టు 26వ తేదీన మరణించారు. వీరి వయసు 82 సంవత్సరములు.

" ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ డి. మురళీధర్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ డి. మురళీధర్ రెడ్డి గారు 1957 - 62 సంవత్సరములలో మహబూబునగరు జిల్లా ఆత్మకూరు నియోజక వర్గమునకు, 1962 -67 సంవత్సరములలో అలంపూర్ నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు అమరచింత ఎత్తిపోతల నిర్వాహక కమిటీ అధ్యక్షులుగా పని చేశారు. నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని 6 నెలలు జైలు శిక్ష అనుభవించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు.

వీరు కొంత కాలముగా అస్వస్థులుగా వుంటూ 2001, జూన్ 16 తేదీన మరణించారు. వీరి వయస్సు 82 సంవత్సరములు.

'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు డా.చీటి వెంకట్రామారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

డాక్టర్ చీటి వెంకట్రామారావు గారు 1952 – 56 సంవత్సరములలో కరీంనగర్ నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు.

వీరు 2001, ఆగస్టు 4వ తేదీన మరణించారు. వీరి వయస్సు 83 సంవత్సరములు.

'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యురాలు శ్రీమతి కె. ఆనందాదేవి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీమతి కె. ఆనందాదేవి గారు 1962 – 66 సంవత్సరములలో మెదక్ నియోజక వర్గమునకు శాసనసభా సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు.

వీరు గుండె నొప్పితో బాధ పడుతూ 2001, సెప్టెంబరు 10వ తేదీన మరణించారు. వీరి వయసు 65 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

MADAM SPEAKER : I have some announcements to make.

## ప్రకటనలు

## 1. శ్రీ కె. చంద్రశేఖర రావు రాజీనామా గురించి

**MADAM SPEAKER:** I am to announce to the House that Sri K. Chandrasekher Rao, Member elected from Siddipet Assembly Constituency has resigned his seat in the Assembly on 1-5-2001.

## 2. ప్యానల్ ఛైర్మన్ నియామకము గురించి

**MADAM SPEAKER:** I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the Fifth Session.

1. Sri M.V. Krishna Rao

2. Smt. B. Sobha Nagi Reddy
3 Sri P Ramulu
4. Sri C. Muthyam Reddy
5. Sri D.S. Redya Naik
6. Dr. R. Ravindranath Reddy

**MADAM SPEAKER:** I am to announce to the House that the Short Discssion, namely A.P. Transco Rates, listed in the Business Advisory Committee Report for 21-9-2001, be read as " A.P. Transco Raids."

## సభాసమక్షములో ఉంచిన పత్రములు

**MADAM SPEAKER:**All Papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the Andhra Pradesh Infrastructure Development Enabling Ordinance, 2001 (A.P. Ordinance No.4 of 2001), as reqired under Clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy in each of the following Ordnances, as required under Clause 2 (a) of Artcle 213 of the Constitution of India :

i) The Andhra Pradesh Tax on Entry of Goods into local areas Ordinance 2001 (A.P.Ordinance No.1 of 2001)

ii) The Andhra Pradesh Tax on Luxuries (Amendment) Ordinance, 2001 (A.P. Ordinance No.2 of 2001).

iii) The Andhra Pradesh Sales Tax (Settlement of Disputes) Ordinance 2001 (A.P. Ordinance No. 3 of 2001)

3. A copy in each of the following Ordinances, as required under Clause 2(a) of Artlce 213 of the Constitution of India :

i) The Andhra Pradesh Panchayat Raj ( Amendment ) Ordinance 2001 (AP Ordinance No5 of 2001)

ii) The Andhra Pradesh Water, Land and Trees Ordinance, 2001 (A.P. Ordinance No.6 of 2001).

## సభాసమక్షంలో పెట్టిన పత్రము

A Copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on the 13th Septembdr,2001.

డా.ఎం.వి. మైసూరారెడ్డిః- మేడమ్ స్పీకర్. పాయింటాఫ్ ఆర్డర్. చాలా కాలంగా ఆనవాయితీగా మన శాసనసభలో వస్తోంది. క్వశ్చన్ అవర్ అయిపోగానే షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ ఉండాలి. ఈ దినం షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ లేవు.

మేడమ్ స్పీకర్ ః- షార్ట్ నోటీస్ క్వశ్చన్సుకు టైము ఎంతో మీకు తెలుసు. మీరు సీనియర్ శాసనసభ్యులు. వీటికి టైము 8 రోజులుంటుంది. 11వ తేదీన నాకు క్వశ్చన్సు వచ్చాయి, 18వ తేదీకి పోస్టు చేయడం జరుగుతుంది.

డా.ఎం.వి. మైసూరారెడ్డిః- మేము ముందే పంపించాము.

MADAM SPEAKER : నాకు ఇన్ఫర్మేషను 11వ తేదీనాడు వచ్చింది. Anyhow, I will check it again. I will verify. నేను చెకప్ చేస్తాను.

## 2001, ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లుపై సెలెక్ట్ కమిటీ నివేదిక సమర్పణ

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, with your kind permission, I beg to present the Report of the Select Committee on the Andhra Pradesh Societies Registration Bill 2001" to the House.

MADAM SPEAKER : Select Committee's Report presented.

## సభాకార్యక్రమము

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః- అధ్యక్షా, కరువు మీద చర్చ ప్రారంభించే ముందు మీ దృష్టికి మీ పర్మిషన్‌తో ఒక ముఖ్యమైన విషయం తెస్తున్నాను.

ఉ.10.20

అధ్యక్షా, ఈ సంవత్సరంలో ఇప్పటికే 30 రోజులు బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఇప్పుడు ఈ సమావేశాలు 9 రోజులు జరుగుతాయని అంటున్నారు. శీతాకాల సమావేశాలు మరొక 11 రోజులు జరుపుతామని అంటున్నారు. కేవలం 50 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు ముగిస్తామని అంటున్నారు. 1997 సంవత్సరంలో సిమ్లాలో జరిగిన స్పీకర్సు కాన్ఫరెన్సులో ప్రస్తుత లెజిస్లేటివ్ ఎఫైర్సు మినిష్టర్ శ్రీ రామకృష్ణుడుగారు పాల్గొన్న సమావేశంలో కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది. చిన్న రాష్ట్రా లు అయితే కనీసం 60 రోజులు, పెద్ద రాష్ట్రాలు అయితే కనీసం 100 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరగాలని తీర్మానం

చేశారు. అసెంబ్లీ సమావేశాలు అన్నవి కేవలం ఆనవాయితీలాగా లేకపోతే రాజ్యాంగ బద్ధంగా 6 నెలలకు ఒకసారి అసెంబ్లీ సమావేశాలు జరగాలని ఆలోచనతో కాకుండా ప్రజలయొక్క ఆలోచనకు ప్రజలయొక్క ఇబ్బందులకు దర్పణం పట్టేటట్లు ఉండాలి అనే విధంగా ఆ తీర్మానంలో పొందపర్చపడ్డది. మేము దాని గురించి నిన్న బి.ఎ.సిలో ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చినప్పుడు ప్రభుత్వం చాలా మొండి వైఖరి వహించింది. ఏదైనప్పటికి 50 రోజుల కంటే దాటడానికి వీలు లేదని అంటున్నారు. ఈ సమావేశాలు కూడా కేవలం 9 రోజులకే ఆపుతామని అంటున్నారు. ఈ సమావేశాల్లో కరువుపైన, కృషి బ్యాంక్ పైన , జంటనగరాలకు సంబంధించిన నీటి సరఫరాపైన, ఎయిడ్స్ పైన మటుకే చర్చలు ఏర్పాటు అవుతున్నాయి. Atrocities on Daliths, crucial balancing works, social welfare funds diversions, law and order, Singareni Colleries Privatisation, Kuppam Project Details, IPP Agreements, irregular power supply, local bodies and 73rd amendment of the Constitution, Eleru Scam..... ఈ విధంగా బోలెడుడన్నీ సమస్యలు ఉన్నాయి. నేను మనవిచేసేది ఈ నెలాఖరువరకు అసెంబ్లీ సమావేశాలు పొడిగించమని, నిన్న బిఎసిలో ఒప్పుకోలేదు మళ్లీ ఇంకొకసారి పునరాలోచన చేయండని కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లో ఉన్నారు. ప్రజాసమస్యలు చాలా ఉన్నాయి ప్రజా సమస్యలు చర్చించడానికి ఇంతకంటే మేలైన వేదికలేదు అనే విషయం మనందరికి తెలుసు కాబట్టి సమావేశాలు పొడిగించమని మనసారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నిన్న ఇదే సమస్యపైన బి.ఎ.సి.లో ఆల్ ఫ్లోర్ లీడర్సు మీటింగ్ జరిగింది. ప్రభుత్వం కూడా అన్నీ విషయాలపైన చర్చించాలని ఉద్దేశ్యంతో ఉన్నాము. స్పీకర్సు కాన్ఫరెన్సు విషయం గురించి అపోజిషన్ పార్టీ లీడర్ చెప్పారు. అందులో ఈ యొక్క విషయమే కాకుండా చాలా విషయాలు చెప్పారు . అవి పోడియం దగ్గరకు రాకూడదు టైము వేస్టు చేయకూడదు, ఇవి కూడా చెప్పారు అ వి అన్నీ వదిలిపెట్టి నిన్నటి ఇష్యూ మాత్రమే అపోజిషన్ పార్టీ లీడర్‌గారు చెప్పారు. సమయం వృధా చేసుకోకపోతే మనం అన్ని విషయాలు చర్చించుకోవచ్చు. 50 రోజులు అసెంబ్లీ సమావేశాలు పెట్టినా నెంబరు ఆఫ్ అవర్సు చూసుకొంటే చాలా ఎక్కువ నెంబర్ ఆఫ్ అవర్సు అసెంబ్లీ పెట్టాము. ప్రభుత్వానికి కూడా చాలా ఇబ్బందులు ఉన్నాయి కరువు కూడా చాలా తీవ్రంగా ఉన్నది. ఈ ఫీల్డులో కూడా మనం పనిచేయవలసిన అవసరం ఉన్నది. ఎంఎల్ఎలు ఇక్కడ కూర్చోడవమే కాకుండా వారి వారి నియోజకవర్గాలకు పోయి పనులు కూడా సూపర్‌వైజ్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. కాంగ్రేస్ వారి హయామ్‌లో అసెంబ్లీ 44.4 రోజులు పెడితే తెలుగుదేశం పార్టీ హయామ్‌లో 47.8 రోజులు అసెంబ్లీ పెట్టామని నిన్న నేను చాలా స్పష్టంగా చెప్పాను. 25 సంవత్సరాల యావరేజ్ తీసుకొని ఎంత ఉన్నదో అంత కాని 10 సంవత్సరాల యావరేజ్ కాని లేకపోతే మినిమమ్ 50 రోజులు అసెంబ్లీ పెడాతామని అంటే మళ్లీ దానిని వారు ఒక ఇష్యూ చేస్తున్నారు. అపోజిషన్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎప్పుడు కూడా బి.ఎ.సి.లో ఇంతవరకు వాకౌట్ చేయలేదు. మొదటసారి వారు ఈ సాంప్రదాయాన్ని నిన్న క్రియేట్ చేశారు. ఆ విధంగా వారు బిఎసి నుంచి వాకౌట్ చేశారు. మినిమమ్ 50 రోజులు అన్నాను తప్ప ఇంకొకటి కాదు. మనందరం సహకరిస్తే తప్పకుండా అన్ని సమస్యలు చర్చించే అవకాశం ఉన్నది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, బి.ఎ.సి.లో వాకౌట్ తప్పు అన్నట్లుగా మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేయవలసిన మా నిరశన వ్యక్తం చేశాము తప్ప తప్పని ప్రజాస్వామ్య వాదులు ఏ ఒక్కరు కూడా తప్పు పట్టకూడదు. 50 రోజులు అనేది అది ఏదో బైబుల్, ఖురాన్ లాగానో గీత గీస్తున్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉండగా సగటున 44.4 రోజులు అసెంబ్లీ పెడితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 47.5 రోజులు అసెంబ్లీ పెట్టామని అంటున్నారు.
1989-94 కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సరాసరి వరకే మాట్లాడుతున్నట్లుగా ఉన్నది. అంతకు ముందు కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉండగా సంవత్సరానికి 78 రోజులు అసెంబ్లీ జరిగిన రోజులు ఉన్నాయి.,71 ,68,67,66 రోజులు అసెంబ్లీ జరిగింది. ఎక్కువ రోజులు అసెంబ్లీ పెట్టినప్పుడు ప్రజల సమస్యలకు దర్పణం పట్టే విధంగా కొంత ఉపయోగపడుతుంది. ప్రజలకు మేలు జరుగుతుంది. కరువు వచ్చింది కాబట్టి ఎంఎల్ఎలు అక్కడ పర్యవేక్షించాలని ముఖ్యమంత్రిగారు అంటున్నారు.

ప్ల్యాన్ చేసే పనులు ప్ల్యాన్ చేయాలి, కలక్టర్ చేసే పనులు కలక్టర్ చేయాలి, మంత్రులు చేసే పనులు మంత్రులు చేయాలి, ముఖ్యమంత్రులు చేసే పనులు ముఖ్యమంత్రులు చేయాలి. అసెంబ్లీ నిన్న సమావేశమైనది. గడచిన మూడు మాసాలు నుంచి కరువు వున్నది. కరువు గురించి ఈ రోజు ముఖ్యమంత్రిగారికి గుర్తు వచ్చింది. కరువు గురించి చర్చించాలని చాలా రకాలుగా, చాలాసార్లు అడిగాము. దయచేసి ప్రభుత్వం మొండి వైఖరికి పోవద్దు, ప్రెస్టేజికి పోవద్దు.
ప్రభుత్వం వారు 50 రోజులే అసెంబ్లీ పెడతామని అంటున్నారు. నేను అడుగుతున్నాను 4 రోజులు పెంచండి, వచ్చే సంవత్సరం ఇంకొ నాలుగు రోజులు అసెంబ్లీ పొడిగిద్దాము, మరొక నాలుగు రోజులు పొడిగించండి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత తప్పనిసరిగా ఇంకొక నాలుగు రోజులు పెంచుకుందాము. అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజులు పెంచుకొంటే ఆరోగ్యానికి మంచిదని మటుకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నిన్న వారు చేసింది తప్పు అని నేను అనలేదు. బిఎసి నుంచి వాకౌట్‌లో నూతన సాంప్రదాయాన్ని చేశారని చెప్పాను తప్పా, వారు చేసింది తప్పు అని చెప్పి నేను చెప్పలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరికి వివిధ రకాలుగా హక్కులు ఉన్నాయి, వాటి ప్రకార చేయవచ్చు. వారు అధికారంలో ఉన్నప్పుడు 70 రోజులు అసెంబ్లీ పెట్టామని అన్నారు, అసెంబ్లీ 27, 13 రోజులు కూడా పెట్టిన సందర్భాలు ఉన్నాయి అవి మర్చి పోవద్దు అండీ. వీటి అన్నీటికి కూడా రికార్డ్సు ఉన్నాయి కాబట్టి మార్చలేరు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కసారి ప్రభుత్వ మొండి వైఖరి అంటున్నారు. ప్రభుత్వానికి మొండి వైఖరి ఏమీ లేదు, సరైన వైఖరీతోనే పోతున్నాము. అపోజిషన్ పార్టీ లీడరుగారు కలలు కంటున్నారు. మేము అధికారంలోకివస్తే ఇంకా ఎక్కువ రోజులు అసెంబ్లీ సమావేశాలు జరుపుతామని అంటున్నారు. వారు ఆ విధంగా అధికారంలోకి వచ్చినప్పుడు వారి కలలు నిజమైనప్పుడు చూద్దాము. వారి పగటికలలుగా మిగిలిపోతాయి తప్పా వారు అధికారంలోకి వచ్చే సమస్య లేదు. ఏమైనప్పటికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రజ ల పనులు చేసినంతవరకు ప్రజలు మాతోనో ఉంటారని ప్రగాఢ విశ్వాసం . ఆ విధంగా చేస్తున్నాము కాబట్టి దానికి సందేహం లేదు. 50 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడమే కాకుండా వీలైనంతవరకు ఎక్కువ సమయం పెట్టి ఆ సమస్యలు పరిష్కారం చేయడం కోసం ప్రయత్నం చేస్తామని నేను నిన్న స్పష్టంగా చెప్పాను. 25 సంవత్సరాల యావరేజ్ తీసుకొంటే 46 రోజులు వచ్చింది. 50 రోజులు తగ్గకుండా అసెంబ్లీ సమావేశాలు పెట్టుకుందామని అన్నాను. ఆల్ పార్టీ లీడర్సు ఒప్పుకున్నారు. ఎవరన్నా చనిపోయినప్పుడు సంతాప దినం వుంటే అది కూడా కావాలంటే రెండు గంటలు అయిన తరువాత గంట గ్యాప్ ఇచ్చి ఆ రోజు కూడా వృదా కాకుండా సమస్యలపైన చర్చించవచ్చునని కాబట్టి వీలైనంతవరకు అందరం ముందుకు పోతామని ఉద్దేశ్యంతో చెప్పాము ఇంకొకటి కాదు.

MADAM SPEAKER: The House is adjourned for 15 minitues for Tea break.

( Then the House adjourned for Tea Break)

---

(సభ ఉ. 10.54 ని.లకు తిరిగి సమావేశమైనది)
( శ్రీ ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## స్వల్పకాలిక చర్చ
## రాష్ట్రంలో నెలకొనివున్న వర్షాభావ పరిస్థితి గురించి

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, దురదృష్టవశాత్తు కరువుపై జరుగుతున్న చర్చలో పాలుపంచుకోవటానికి మంత్రులు కూడా కరువయ్యారు.

ఆనవాయితీగా కరవుపైన చర్చకు రెవెన్యూ మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఆయనగారు సమాధానం చెప్పటానికి చాలా ఎటెంటివ్‌గా, మంచి స్పిరిట్‌తో ఉన్నట్లు కన్పిస్తోంది. అధ్యక్షా, రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉన్నప్పటికీ ఈమధ్య కాలంలో 22 జిల్లాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని ప్రకటించినట్లు నాకైతే గుర్తుకు రావటంలేదు.

(గౌరవ ముఖ్యమంత్రిగారు సభలోకి ప్రవేశించారు)

ముఖ్యమంత్రిగారు కూడా వస్తున్నారు. ఆయనను సాదరంగా ఆహ్వానిస్తున్నాము. ఆయనకు ఒక మనవి చేస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నేను చాలా క్రమశిక్షణతో ఉన్నాను. నేను హౌస్‌లోకి వస్తున్నప్పుడు అపోజిషన్ పార్టీ లీడర్ నన్ను ఆహ్వానిస్తున్నానని చెబుతున్నాడు. దీనినిబట్టి చూస్తే ఆయన ఎంత హుందాగా ఉన్నాడో అర్థమౌతుంది. ఒక మెంబర్‌గా, లీడర్ ఆఫ్ ది హౌస్‌గా నేను సభలోకి వస్తుంటే వారు నేనేదో అవుట్‌సైడర్‌ను అయినట్లు నన్ను ఆహ్వానించే పరిస్థితికి వారు వచ్చారంటే కరువు పరిస్థితిపైన వారెంత సీరియస్‌గా చర్చించబోతున్నారో అర్థమౌతోంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ముఖ్యమంత్రిగారిని నేను ఆహ్వానించను, ఆయనగారినే మమ్మల్ని ఆహ్వానించమనండి. బెల్ కొట్టినప్పుడే హౌస్‌లోకి వచ్చి విషయాన్ని పూర్తిగా విన్నట్లయితే ఈ సమస్య వచ్చేది కాదు. ఆలస్యంగా హౌస్‌లోకి వచ్చారు కాబట్టి కొంత వినీ, కొంత వినక ఈ సమస్య వచ్చింది. అసలు విషయం ఏమంటే హౌస్ టీ విరామానంతరం సమావేశమైనప్పుడు మీకు (అధికారపక్షమునకు) సంబంధించిన మంత్రులు ఇద్దరే సభలో ఉన్నారు. ఏదేమైనప్పటికీ ఒక్క విషయం మాత్రం సవినయంగా మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉన్నప్పటికీ ఈమధ్య కాలంలో 22 జిల్లాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని ప్రకటించినట్లు నాకైతే గుర్తుకు రావటంలేదు. సభలో కరువు అంశంపై జరగబోయే చర్చకు ఆనవాయితీ ప్రకారం రెవెన్యూ మంత్రిగారు సమాధానం ఇస్తారు. ముఖ్యమంత్రిగారికి నేను ప్రత్యేకంగా మనవిచేసేదేమంటే ఇప్పటి తీవ్ర కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారే కరువుపై చర్చకు సమాధానం చెప్పవలసినదిగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సంవత్సరం జూన్ నెల 4వ తారీఖున ఋతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. జూన్ నెల 9వ తారీఖుకు నాటికి రాష్ట్రం మొత్తంలో ఋతుపవనాల ప్రభావం కన్పించింది, రైతులంతా ఎంతగానో సంతోషించారు. ఈసారైనా వరుణదేవుడు

కరుణిస్తాడని అనుకున్నారు. ఉగాది పండుగనాడు పంచాంగకర్తలు ఈ సంవత్సరంలో వర్షాలు బాగా పడతాయని చెబితే వారు సంతోషించారు. నెల రోజులు తిరగకుండానే, జులై నెల రెండవ వారం వచ్చేసరికి రైతు కూలీల ఆశలు అడియాసలు అయ్యాయి. అజూజ్బా్ట జ్భిజీట జొఇ్ఖట ఠ్భిట్భ టజ్భిట్భఛీ. జూన్‌లో చాలా తక్కువ వర్షాలు పడ్డాయి. జులైలోనైనా పరిస్థితులు మెరుగ వుతాయనుకుంటే ఆ నెలలో కూడా వర్షాలు పడలేదు. నాకు తెలిసి ఆగస్ట్ నెలలో కూడా ఈ రాష్ట్రంలోని సగం మండలాల్లో చుక్క వర్షం కూడా పడలేదు. మీరు జిల్లా మొత్తం మీద యావరేజ్ తీసుకుని 50% షార్టేజ్, 40% షార్టేజ్ అని చెబుతారుగాని, ప్రత్యక్షంగా నేను చూశాను, ఐ జ్టౌ జీఖజౌటర్ఖ్బజొ్, కొన్ని మండలాల్లో కనీసం వర్షపు చుక్క కూడా పడలేదు. ఆగస్ట్ నెలలో వర్షంపడని ఇంత అన్యాయమైన పరిస్థితిని నేనెప్పుడూ చూడలేదు.
ఉ. 11.00

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గడచిన మూడు మాసాలుగా ఇంత తీవ్రంగా కరువు ఉంటే ఈ రాష్ట్రప్రభుత్వానికి ఈ కరువుపై ఉన్న శ్రద్ధ మొన్న జరిగిన కేబినెట్ సమావేశంలోనే తెలుస్తుంది. అంటే 11వ తారీఖునకేబినెట్ సమావేశం జరిగిందనుకుంటాను. ఆ కేబినెట్ సమవేశానికి సంబంధించిన ఎజెండాలోనే ఈ కరువు అనే అంశం లేదు.ఈ కరువు అనేది చర్చకే అవసరం లేదనుకున్నారనుకుంటాను.

911 మండలాలలో కరువు పరిస్థితులేర్పడ్డాయని, ఆ మండలాలుకరువు రక్కసి కబంధహస్తాలతో విల విలలాడుతున్నాయని రాష్ట్రప్రభుత్వం చెప్పినప్పటికీ కేంద్రప్రభుత్వం నుండి ఏమేరకు సహాయం తీసుకురావాలనే విషయం గురించి మాట్లాడలేదు, దాని గురించి ఆలోచన చేయలేదుగాని పవర్ పాయింట్ ప్రెజంటేషన్స్ మాత్రం ఇస్తున్నారు.

( అంతరాయం )

శ్రీ పి.అశోక గజపతి రాజు: అధ్యక్షా...... he is misleading the House.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా let me complete. If I am misleading the House, let him correct it. He will get a chance to reply. This is not proper. వారి రిప్లైలో చెప్పమనండి....వారికి జవాబు చెప్పే అవకాశం వచ్చినప్పుడు చెప్పమనండి.

(Interruptions from Sri P.Ashok Gajapathi Raju)

CHAIRMAN: You will get a chance to reply. If he is not speaking the truth, you can tell the fact to the House later.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఆయనను పాయింట్స్ నోట్ చేసుకోమని చెప్పండి. రిప్లై ఇచ్చేప్పుడు వారు మాట్లాడవచ్చు. I am not yielding. He will get a chance to reply. పేపర్లలో వచ్చినంత మేరకు కేబినెట్ సమావేశంలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్స్ జరిగాయట. ఒక్కొక్కసారి ఒక్కొక్క సీజన్‌లో కొన్నికొన్ని క్రొత్త పదజాలాలు ఈ ప్రభుత్వంనుండి వస్తున్నాయి. ఇప్పుడు పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ అనే పదం వచ్చింది.
( అంతరాయం )

అధ్యక్షా, రోమ్ నగరం తగులబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నాడట, ఈ రాష్ట్ర పరిస్థితి అలా ఉన్నది. రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక స్థితిగతులు ఇంత ఛండాల మైన, ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉంటే ఏ కొంచెం కూడా

పట్టించుకోలేదు. రాష్ట్రానికి సంబంధించి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి రాలేదు. కాని ప్రపంచబ్యాంక్ ఏవిధమైన ఆదేశాలు ఇస్తుంది, వాటిని ఏవిధంగా పూర్తిగా అమలుచేయాలనే ఆలోచన తప్ప మరొకటి ఉండదు. మనకున్న పరిస్థితులు, స్థితిగతులు మనకు తెలుసుగాని ప్రపంచబ్యాంకుకు ఏమి తెలుస్తాయని అడుగుతున్నాను. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితులు ఈ ప్రభుత్వానికిఇక్కడి ప్రజలకు తెలుస్తాయి కాని కేంద్రప్రభుత్వానికి కూడా సరిగా తెలియదు. ఈ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం కొంచెం కూడా ఆలోచన చేయటంలేదు.

1995లో వెస్ట్‌బెంగాల్‌కు చెందిన ఎస్.కె. రాయ్ అనే ఒక పెద్ద సైంటిస్ట్ , who is a renowned world expert on monsoon prediction ఒక డేటా ప్రెజెంట్ చేశారు. అప్పుడే మన ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చారు. In the year 1995 he has predicted severe drought in south and central India during 1999-2000. కాని రాష్ట్ర ప్రభుత్వం మటుకు దాని గురించికాని, ఆయన ఆలోచనా విధానాల గురించి కాని ఏమాత్రం పట్టించుకోలేదు. ఒక స్టాటిస్టికల్ రిపోర్ట్ prepared by World Health Organization చెప్పిన ప్రకారం ఈ రాష్ట్రంలో 49 శాతం పట్టణ ప్రాంతాలలోని జనాభా, 42 శాతం గ్రామీణ ప్రాంతాలలోని జనాభా వారు తింటున్న ఆహారం universally accepted minimum norms కంటే 25 శాతం తక్కువగా ఉంది.

దేశంలో మన రైతులు పండించిన ఆహారధాన్యాలతో గోడౌన్స్ నిండుతున్నాయి కానిగ్రామాల్లో వ్ను పేద, మధ్య తరగతి ప్రజలు క నీసం తినడానికే నోచుకోవడం లేదు. paradox of the situation.డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ది వేజెస్ ఏవిధంగా ఉందో ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈవిధంగా కరువులు వస్తాయనే విషయాన్ని శాస్త్రజ్ఞులు ముందుగానేచెప్పినప్పటికీ దాని గురించి ఏ కొంచెం కూడా పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం. కరువు అనేది మాటి మాటికి రాకుండా చేయడానికి ఏ ప్రాతిపదికన పనులు చేపట్టాలో , శాశ్వతంగా కరువు రాకుండా ఉండాలంటే ఏ ప్రాజెక్టులు నిర్మించాలన్న ఆలోచన చేయాలి. ఈనాడు రైతు పరిస్థితి ఏవిధంగా ఉందంటే ఎందుకు ఈ బ్రతుకు బ్రతుకుతున్నామన్న నిర్లిప్తతతో ఉన్నాడు. కేవలం తన మీద ఆధారపడిన ఏ ఒక్క రైతు కుటుంబం కూడా రెండుపూటలా తిండి తినడానికి నోచుకోవడం లేదు. కుటుంబంలో ఏ ఒక్కరో గల్ఫ్‌లో ఉద్యోగం చేయడమో లేక కుటుంబానికి సంబంధించి మరొక సభ్యుడు మరెదైనా ఉద్యోగమో లేక వ్యాపారమో చేసుకుంటుంటే తప్ప ఆ కుటుంబం తిండి తినడానికి నోచుకోవడం లేదు. రైతు ఈ రోజున రైతు రైతుకూలీ అయ్యాడు. అందుకే ఈ రాష్ట్రంలో రైతులు తినడానికి తిండిలేక, బ్రతకడానికి వీలులేక, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మన భారతదేశంలో గడచిన రెండు సంవత్సరాల్లో 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అందులో 385 మంది మన రాష్ట్రానికి చెందినవారున్నారు. ఈ ఫిగర్స్ నేను చెప్పినవి కావు, తెలుగుదేశం ప్రభుత్వం మద్ధతు ఇస్తున్న బి.జె.పి. ప్రభుత్వం పార్లమెంట్‌లో చెప్పిన ఫిగర్స్. ఆవిధంగా మన రాష్ట్రం రైతుల ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో ఉంది. 60 మంది రైతుల ఆత్మహత్యలతో ఆ తరువాతి స్థానంలో కర్ణాటక రాష్ట్రం ఉండగా, మూడవ స్థానంలో 32 మంది రైతుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర ఉన్నది. ప్రక్కనే ఉన్న తమిళనాడులో ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదు. ఇక ఈ సంవత్సరానికి వస్తే ఇప్పటికే 160 మంది రైతులు మన రాష్ట్రంలో ఆత్మహత్యలు చే సుకున్నారు. ఈ సంవత్సరం కూడా రైతుల ఆత్మహత్యలతో మన రాష్ట్రం ముందుంది. రైతులకు సంబంధించి రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. మన రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా, లేదా అని అడుగుతున్నాను. గిట్టుబాటు ధరల సంగతి దేవుడికి ఎరుక, వారికి కనీస మద్ధతుధర ఇప్పించే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. గడచిన రెండు వ్యవసాయ సీజన్లలోనూ, పోయిన రబీలోగాని, అంతకుముందు ఖరీఫ్‌లోగాని రైతులకు గిట్టుబాటు ధరలు ఈ ప్రభుత్వం ఇప్పించలేకపోయింది. అందువల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్న విషయం గుర్తించాలి. ప్రక్కనే ఉన్న తమిళనాడులో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిపించి

రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేసి వారి అభివృద్ధికి పాటుపడితే మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏమాత్రం మేలు కలిగించకపోగా  పంజాబ్ రాష్ట్రంలో అనుసరించిన విధానం ప్రకారం మనకు కూడా అదే పద్ధతిని అనుసరించమని కేంద్రప్రభుత్వాన్ని కోరింది.
ఉ. 11.10

పంజాబు లాంటి పద్ధతి అంటే  పది లక్షల టన్నుల ధాన్యంలో కేంద్ర ప్రభుత్వం మూడు లక్షల టన్నులు, మన రాష్ట్ర ప్రభుత్వం మిగతా ఏడు లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి వుంటుంది.  అయితే మన  రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం కలిసి ఒక లక్ష టన్నుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదు.  ఇక రైతులకు ఏవిధంగా గిట్టుబాటు ధరలు లభిస్తాయో దయచేసి ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.  రైతులకు సంబంధించి ఏ ఒక్క ధాన్యానికి కూడ సక్రమమైన గిట్టుబాటు ధర లేదు.  వరి ధాన్యం, వేరు శనగ, మిర్చి, ప్రత్తి తదితర వాటికి గిట్టుబాటు ధరలు లేవు .  పొగాకు విషయానికి వస్తే, మీరు పొగాకు వేసుకోవద్దని రైతులకు చెప్పి చివరికి క్రాప్ హాలిడే ను ప్రకటించారు.  మెదక్, నిజాంబాదు జిల్లాల్లో పండిస్తున్న చెరకుకు సంబంధించి ఏర్పాటు చేయబడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రకటించిన మేరకే  పోయిన సంవత్సరం రైతులకు ఇవ్వవలసిన డబ్బును ఇంతవరకు పూర్తిగా చెల్లించలేదు.  వారేమో చెరకును తీసుకరమ్మని  కరపత్రాలు ఇస్తున్నారు, మీరేమో పోయిన సంవత్సరం ఫ్యాక్టరీకి వెళ్లిన చెరకుకు సంబంధించిన డబ్బులు ఇంతవరకు పూర్తిగా చెల్లించలేదు.  ఇంకా కొంత బ్యాలెన్స్ వుంది.

ఇక పోతే స్పూరియస్ పెస్టిసైడ్స్ ,   ఈ కల్తీ మందులు, కల్తీ విత్తనాలు, సరైన క్రెడిట్ లేకపోవడం వంటి విషయాలు రైతాంగాన్ని పూర్తిగా ముంచేస్తున్నాయి.  ఈ సంవత్సరం ప్రభుత్వం ఒక్క అనంతపురం జిల్లాకు ముప్పై వేల క్వింటాళ్ల  విత్తనాలు పంపినపుడు, చివరి నిముషంలో అవి స్పూరియస్ అని తెలుసుకుని  మళ్లీ  వాటిని వెనక్కు తెప్పించడం జరిగింది. అంతకుముందు ఎంత కల్తీ జరిగిందో ఇక ఆ దేవుడికే తెలుసు .  అనంతరపురం జిల్లాలో పోయిన సంవత్సరం వచ్చిన ముప్వ కుళ్లుకు ప్రభుత్వం ఇచ్చిన కల్తీ విత్తనాలే కారణం, మరొకటి కాదని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, దాన్ని  రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీలోనే ఒప్పుకున్న  విషయం కూడా మనకందరికీ విదితమే .  ప్రభుత్వం ఇచ్చిన  విత్తనాలలో దాదాపు నలభై శాతం మొలకెత్తడం లేదు.  ప్రభుత్వానికి సంబంధించి  రైతులకు విత్తనాలను సరఫరా చేస్తున్న డిపార్టుమెంట్లు గాని, కార్పోరేషన్స్ ఏ విధంగా, ఎంత గొప్పగా, ఎంత పారదర్శకతతో, ఎంత అవినీతి లేకుండా పని చేస్తున్నాయో దయచేసి ఒక్క క్షణం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఈ కల్తీ విత్తనాలకు తోడు కరెంటు వెతలు, లో ఓల్టేజీ సమస్యలు .  ఎన్నికలు వచ్చేసరికి ఏదో విధంగా కరెంటు వస్తోంది. ఎన్నికలు వచ్చేసరికి రైతులకు పన్నెండు గంటల పాటు కరెంటు ఇస్తామని అంటారు.  ఎన్నికలు పూర్తి అయిన తర్వాత దాని గురించి పట్టించుకోరు.  ఈ విషయం గురించి కేబినెట్ సబ్‌కమిటీ సభ్యులు, మంత్రివర్గ సహచరులు – అయ్యా, ముఖ్యమంత్రిగారూ, రైతులకు పన్నెండు గంటలు కరెంటు ఇవ్వలేకపోతున్నాం, విపరీతమైన డిస్టార్షన్స్ వస్తున్నాయి,  దాన్ని తొమ్మిది గంటలకు లిమిట్ చేయండని విన్నవిస్తే,  దాన్ని ముఖ్యమంత్రిగారు దయతో అంగీకరిస్తారు . పోనీ, ఆ తొమ్మిది గంటలైనా అన్‌యింటరప్టెడ్‌గా ఇస్తున్నారా అంటే అదీ లేదు.  రెండు, మూడు గంటలు కూడా సరిగా ఇవ్వలేకపోతున్నారు.  ప్రతి సబ్‌స్టేషన్‌లో కూడా లాగ్ బుక్స్ వుంటాయి, వాటిని తెప్పించుకుని చూడండి . ఈవిషయంపై సంబంధిత సూపర్‌వైజర్స్, తదితర అధికారులను అడిగితే  పైనుంచి కరెంటు రావడం లేదని చెబుతున్నారు.  పైనుంచి అంటే దేవుణ్ణి అడగాలా?  ఎవరిని అడగాలో దయచేసి చెప్పండి.  ఈ రాష్ట్రానికి సంబంధించి కరెంటు ఏవిధంగా, ఏమేరకు ఎంత క్వాలిటీ పవర్‌గా  సరఫరా అవుతోందో మొన్న జరిగిన మేజర్ బ్రేక్ డౌన్ వల్ల తెలిసిపోయింది.  సదరన్ గ్రిడ్ ట్రిప్ అయితే, ప్రక్కన వున్న తమిళనాడు ప్రభుత్వం సర్వదా సిద్ధంగా వున్నది కాబట్టి, అక్కడ ఒక గంట లోపే రెక్టిఫై చేశారు.  అయితే ఆ ట్రిప్ నుంచి బయటపడానికి,దాన్ని రెక్టిఫై చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండు గంటలు పట్టింది.   ఈవిధంగా ఎన్నో రకాలైన కరెంటు ఇబ్బందులు వుంటే, బోర్లలో నీళ్ల లేకున్నా అక్కడికక్కడే

సర్వీసును డిస్‌కనెక్ట్ చేయమని అడగలేడు రైతు . ఈ సంవత్సరం నీళ్లు, కరెంటు లేకపోయినా, వరుణ దేవుడు కరుణిస్తే తర్వాతైనా వుపయోగపడుతుందని డిస్‌కనెక్ట్ చేయమని రైతు అడగడం లేదు. కరెంటు సరఫరా సక్రమంగా లేకున్నా, బోర్లలో నీళ్లు లేకున్నా డిపార్టుమెంటు వారు మాత్రం బిల్లులు పంపిస్తున్నారు. ఈమధ్యన డిపార్టుమెంటు వారైతే బిల్లుల వసూళ్ల సందర్భంలో పోలీసులను తీసుకెళుతున్నారు, రైతులను అరెస్ట్ చేస్తున్నారు. రైతులను జైళ్లకు కూడా పంపిస్తున్నారు. ఇదేమిటి అధ్యక్షా? రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్ర రైతాంగమంటే ఇంత అలక్ష్యమా? దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ సంవత్సరం వచ్చిన కరువు గురించి గడిచిన మూడు మాసాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కొంచెం కూడా పట్టించుకోలేదునకుంటుంటే, మరొక వైపు పోయిన సంవత్సరం వచ్చిన కరువుకు సంబంధించి ఇవ్వవలసిన కాంపెన్సేషన్ ఇంతవరకూ రాలేదు. ఎకరానికి అయిదు వందల రూపాయలను ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తోంది. ఎక్కడైతే కరువు వచ్చిందో, ఆ ప్రాంతానికి సంబంధించి క్రాప్ లాస్ కు ఎకరానికి అయిదు వందల రూపాయలు చెల్లిస్తామని ప్రభుత్వం అన్నది. తీరా చూస్తే, క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకున్న వారికి ఈ ప్రభుత్వ ఉత్తర్వులు వర్తించవని అన్నారు. సరే అనుకున్నాం, ఏదో ఒకటి వచ్చినా మంచిదే, ఎకరానికి మూడు వేల రూపాయలు ఖర్చు చేసినా, అయిదు వందల రూపాయలైనా వస్తాయి అనుకుంటే, పోయిన సంవత్సరానికి సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్ ఇంతవరకు రాలేదు, అది వస్తుందో లేదో కూడా తెలియదు. నా పర్సనల్ ఎక్స్‌పీరియన్స్ చెబుతున్నాను, కడప జిల్లాలో 51 మండలాల్లో అయిదు మండలాలకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌కు దిక్కే లేదు. ఈ విషయం గురించి కలెక్టర్‌గారిని అడిగితే, మేము హైదరాబాదుకు, ఢిల్లీకి వ్రాసి పంపించాం, రావడం లేదని అంటున్నారు. ఈవిధంగా వుంది క్రాప్ ఇన్సూరెన్స్ పరిస్థితి. అనంతపురం జిల్లాలో అయితే అక్కడ ఇంతవరకూ ఎక్స్‌గ్రేషియా సెటిల్ చేయడం లేదు. విత్తన సబ్సిడీ విషయం సెటిల్ లేదు. పరిస్థితులు ఈవిధంగా వుంటే ఇక రైతు ఏవిధంగా ముందుకు వెళతాడో అర్థం చేసుకోవచ్చు . ఇన్ని రకాలైన వెతలకు రైతులు గురవుతున్నారు. రైతుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లిప్త వైఖరి అవలంబిస్తోంది. ఇంత నిర్లిప్త వైఖరి ఎందుకు? స్వయంగా ముఖ్యమంత్రిగారే వ్యవసాయం దండగ అని అంటున్నారు. నిజమే, ముఖ్యమంత్రిగారు నూటికి నూరు పాళ్లు సత్యాన్ని సెలవిచ్చారు. అయ్యా, ముఖ్యమంత్రిగారూ, వ్యవసాయం దండగే, బ్రతకలేకపోతున్నాం, మాకు బ్రతుకు తెరువు చూపించండి అని రైతులు అంటున్నారు. ఈ రాష్ట్రానికి మీరే కదా ముఖ్యమంత్రి, 70శాతం మంది ఆధారపడిన వ్యవసాయం వల్ల రైతులు బ్రతకలేరనే విషయాన్ని మీరు ఒప్పుకుంటున్నారు కదా, బ్రతకడానికి ఏదైనా మార్గం చూపించండి, లేకపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యమా అంటున్నారు రైతులు . రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, ఇంతకుముందు ఎక్స్‌గ్రేషియా ఇచ్చేవారు, తర్వాత దాన్ని ఇవ్వడం మానేశారు. ప్రక్కన వున్న కర్ణాటక ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇస్తోంది. లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు కాబట్టి ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అందువల్లే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం మానేశామని అంటున్నారు. మీరు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం ఆపుజేసి మూడు సంవత్సరాలు అయింది కదా, మరి రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం తగ్గిందా? ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడంటే, అతను ఎంత క్షోభకు గురై వుంటాడో ఒక సారి ఆలోచించాలి. తాను చనిపోయిన తర్వాత, తన భార్యా బిడ్డలు బజారు పాలవుతారని, వీధుల పాలవుతారని, వాళ్లను చూసే వారుండరని కూడా అతనికి తెలుసు . చేసిన అప్పులు తీర్చలేక, బోర్లలో నీళ్లులేక, పంటలు పురుగుల పాలవుతుంటే చూసి తట్టుకోలేక, ఎన్నో ఇబ్బందులకు గురై, ఏవిధంగానూ బ్రతకలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, పురుగు మందు త్రాగి చనిపోతుంటే something wrong in the minds of farmers అని ఒక సచివుడు అంటారు.

ఉ. 11.20

జిల్లాలలో ఇంత ఘోరమైన కరువు ఉంది. జిల్లాల్లో యంత్రాంగం ఏ మేరకు అడుగుతుందో , ఏ మేరకు మీరు మేలు చేస్తున్నారో ఆలోచించండి. అనంతపురం జిల్లాలో పోయిన సంవత్సరం కరువు ఉంది. ఈ సంవత్సరం కుడా కరువు ఉంది. కేవలం మంచినీళ్ల కోసం ఇన్‌ఛార్జ్ మంత్రిగారి ఆధ్వర్యంలో మీటింగ్ జరిగితే, మార్చిలోనే రు.15కోట్లు కరువుకు ఇవ్వమని అంటే జిల్లా యంత్రాంగం ఈ రోజు వరకు అంటే ఐదు మాసాలు పూర్తి అయినా, ఇప్పటి వరకు ఇచ్చింది కేవలం రు.2.50కోట్లు మాత్రమే. కడపలో మంచినీళ్లకు , మిగిలిన పనుల కోసం రు.26.34కోట్లు ప్రపోజల్సు పంపితే, జిల్లా యంత్రాంగం కేవలం రు.3.25కోట్లు

మాత్రమే రిలీజ్ చేశారు. అందులో రు.1.40కోట్లు మంచినీళ్లకైతే, రు.1.80కోట్లు మిగిలిన పనులకు ఇచ్చారు. గ్రామాలలో ఎక్కడ చూసినా మంచినీళ్లకోసం 200 బిందెలు లేక 400 బిందెలు క్యూలలో ఉంటున్నాయి. ప్లాస్టిక్ బిందెల క్యూలు మీరు కూడా చూసే ఉంటారు. ఈ మధ్య కాలంలో ప్లాస్టిక్ బిందెలు అగ్గువ రేటుకు వచ్చాయి. మీ అందరి నియోజక వర్గాల పరిస్థితి కూడా అలాగే ఉంటుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ఇంతింత క్యూలు ఉంటే కూడా ప్రభుత్వానికి ఏమి పట్టదు. కర్నూలు టౌన్‌లో జవహర్ పురం కాలనీలో మంచినీటి లారీలు వస్తే తొక్కిసలాట జరిగి మహబూబ్‌పాషా అనే మైనారిటీ యువకుడు చనిపోయాడు. మంచినీటి కోసం జరిగిన స్టాంపిడ్‌లో అతను చనిపోవటం జరిగింది. ఇంతకంటే సిగ్గుపడవలసినది ఇంకొకటి ఉంటుందేమో ఆలోచించుకోవాలని కోరుతున్నాను. గ్రామాలలో ఆడవారు మంచినీళ్ల కోసం మైళ్ల దూరం నడిచివెళ్లి తెచ్చుకుంటున్నారు. గ్రామాలలో ఆడవారికి మంచినీళ్లు తెచ్చుకునే పని తప్ప మరొక్క పని లేకుండా పోతుంది. వారు మంచినీటి కోసం రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుంది. బిందె మంచినీళ్లు రు.5లకు అమ్ముకుంటున్న పరిస్థితి ఉంది. బీద వాడికి ఒక్క అన్నం ముద్ద , భూగోళం కంటే ముఖ్యమైనది. అతడికి ఆకాశం కంటే ఆకలి విశాలంగా ఉంటుంది. అందుకే గ్రామాలలో వారికి నిలువ నీడ లేక, బ్రతకడానికి తిండి లేక లక్షల సంఖ్యలో కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు వలసలు పోతున్నారు. ఈ వలసలు మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో మరీ ఎక్కువగా ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లా పేరే వలసల జిల్లా. అక్కడ ప్రతి మూడు, నాలుగు సంవత్సరాలకు కరువు వస్తూనే ఉంటుంది. ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాను ఆరు సంవత్సరాల క్రితం దత్తత తీసుకున్నారు. ఆ జిల్లాలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి పునాది రాయి వేశారు. భీమా ఎత్తిపోతల పథకానికి కూడా పునాది రాయివేశారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి ఇంకొక రోజు పునాది రాయి వేశారు. చిన్నారెడ్డిగారి నియోజక వర్గంలో శంకర సముద్రం అనే మరో ఎత్తి పోతల పథకానికి పునాది రాయి వేశారు. దానికి రెండవ సంవత్సరీకం చేశారు. శ్రద్ధాంజలి ఘటించారు. ఎవరూ పగుల గొట్టడానికి అవకాశం లేకుండా, పోలీసు స్టేషన్ల ముందు శిలా ఫలకాలు వేస్తున్నారు. మన ప్రభుత్వం ఇంత గొప్పగా ఉంది. కర్నూలు జిల్లాలో 15 మండలాలలో, ఒక్కొక్క మండలంలో కనీసం 15 లేక 20 గ్రామాలు ఉంటాయి. ప్రతి గ్రామంలోనూ ఐదు వందల నుండి వెయ్యిమంది ఊర్లు వదిలి వెళుతున్నారు. ఊర్లు చూస్తే నిర్మానుష్యంగా ఉన్నాయి.కర్నూలు జిల్లాపరిషత్తు ఛైర్మన్ స్వంత గ్రామం గురించి వార్తా పత్రికలలో ఫోటో కూడా వచ్చింది. అక్కడ వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి.

114 సంవత్సరాల చరిత్ర గల కెసి కెనాల్ ఖరీఫ్ సీజన్‌లో నీళ్లు ఇవ్వని పరిస్థితి మొట్టమొదటి సారి . కర్నూలు జిల్లాలో మొత్తం పదహారు లక్షల ఎకరాలు సాగులోకి రావలసి ఉంటే అందులో లక్ష ఎకరాలు కెసి కెనాల్ పైన, 35 వేల ఎకరాలు ఎల్‌ఎల్‌సి పైన, మిగిలినది మెట్ట. కాని ఇప్పటికి పదహారు లక్షల ఎకరాలలో కేవలం లక్షా ఇరవై వేల ఎకరాలలో మాత్రమే విత్తనం వేశారు. విత్తనం వేసినా అది కూడా ఎండిపోయింది.

కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్ జిల్లాలలో వందల వేల ఎకరాల పండ్లతోటలు ఎండిపోయాయి. చీని, నిమ్మ, జామ , సపోటా లాంటి తోటలు ఎండిపోతున్నాయి. మామిడి తోటలు 50, 60 సంవత్సరాల వయస్సు కలవి కూడా ఎండిపోయాయి. ముఖ్యమంత్రిగారు కూడా రైతు కుటుంబం నుండి వచ్చారు కదా. ఇటువంటివి చూశారా? కనీసం విన్నారా? ఎంత భయంకరమైన పరిస్థితి. పెద్ద పెద్ద చెట్లను చూస్తే కళ్లకు నీళ్లు వస్తాయి. ఎంత భయంకరమైన పరిస్థితో ఒకసారి ఆలోచించండి. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. కొంచెం కూడా పట్టించుకోదు. కెసి కెనాల్‌కు సంబంధించి రైతులు కలెక్టరేట్‌ను దిగ్బంధం చేశారు. మెదక్, నల్గొండ జిల్లాలకు సంబంధించిన రైతులు సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేస్తున్నారు. కరువుతోపాటు లో ఓల్టేజి సమస్యలు మరీ ఎక్కువ. రెండు సంవత్సరాల క్రితం నీరు–మీరు అనే వినూత్నమైన కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఇటువంటి కార్యక్రమం భూప్రపంచంలో ఎక్కడా చేయలేదని, మేము కొత్తగా చేస్తున్నామన్నారు. నీరు–మీరు కార్యక్రమంలో జల యజ్ఞానికి సంబంధించిన పనులలో ఇంకుడు గుంతలు త్రవ్వుతున్నారు. నాగరికత పుట్టినప్పటి నుంచి మా ప్రాంతాలలో జాలాటి గుంతలని త్రవ్వుతారు. వాటికే మీరు ఇంకుడు గుంతలని నామకరణం

చేస్తున్నారు. జాలాటి గుంతలకు పైన కప్పు వేసుకొని, చిన్న చిన్న ఇళ్ల వారు నీళ్లు ఇంకి పోయేలా చేస్తూ ఉండేవారు. ఇప్పుడు కొత్తగా ఇంకుడు గుంతలని త్రవ్వారు. అందులో పిల్లలు పడి చనిపోవడానికి, దోమలు బ్రీడింగ్ చేయడానికి తప్ప ఇంకొక విధంగా పనికి రావడం లేదు. నీరు–మీరు, జలయజ్ఞంలాంటి కార్యక్రమంలో కాంటూర్ కందకాలు త్రవ్వుతున్నారు. వాటివల్ల ఏమి మేలు వస్తుందో? వీటి గురించి ముఖ్యమంత్రిగారు రెండు సంవత్సరాల క్రితం చెప్పారు. ఈ కార్యక్రమాల వల్ల కొన్ని చోట్ల పాతాళ గంగలు కూడా వచ్చాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక చెరువులో మూడు అడుగులు త్రవ్వగానే పాతాళ గంగ పుట్టుకొచ్చిందని, ఆహా .... ఓహో.... అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మరొక్క ఐదు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో కరువు పూర్తిగా ఉండదని, దానిని పారద్రోలేస్తాం , అడ్రసు కనపడదు అన్నారు. అప్పుడు నాలాంటి అమాయకులం ఏమనుకున్నామంటే , అంతకుముందు నాలుగైదు సంవత్సరాల క్రితం ఆయనగారే ముఖ్యమంత్రిగా ఉన్నారు. అదేదో ఇంకొక మూడు సంవత్సరాల ముందే మొదలు పెట్టి ఉంటే ఈపాటికే కరువు లేకుండా పోయేదని అనుకున్నాము. నీరు–మీరు కార్యక్రమం మొదలు పెట్టి ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది. మొదటి ఫేజ్‌లో రు.190 .17 కోట్లు ఇచ్చారు. రెండవ ఫేజ్‌లో రు.257.19కోట్లు ఇచ్చారు. మూడవ ఫేజ్‌లో రు.850కోట్లు ఇచ్చారు. అవి నీరు–మీరు కార్యక్రమానికి ప్రత్యేకంగా ఇస్తున్న నిధులు కాదు. సెంట్రల్ గవర్నమెంట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కోసం ఇచ్చిన డబ్బు, వాటర్‌షెడ్‌లకు సంబంధించిన డబ్బు, దేవాలయాలకు సంబంధించిన డబ్బు, తిరుపతిలో భక్తులు ఇచ్చిన డబ్బు, డిఆర్‌డిఎకు సంబంధించిన డబ్బు, ఆఖరికి మైనర్ ఇరిగేషన్‌కు పనులకు సంబంధించిన డబ్బులు, నీరు–మీరు కార్యక్రమం అంత బృహత్తరమైనది ఇంకొకటి లేదని దీనికి ఖర్చు పెడుతున్నారు. ఈ కార్యక్రమం మొదలు పెట్టి రెండు సంవత్సరాలు అయింది. దీని వల్ల జరిగిందేమిటంటే వాటర్ టేబుల్ అడ్రసు లేకుండా పోయింది.

ఉ.11.30

అధ్యక్షా, రాయలసీమలో 800 అడుగుల నుంచి వెయ్యి అడుగులు వరకు బోర్లు వేస్తున్నారు . తెలంగాణాలో 500 అడుగుల నుంచి 600 అడుగులవరకు వేస్తున్నారు . గోదావరి జిల్లాలో – అక్కడ కూడా 104 వందల అడుగులు వేసినా కూడా నీరు రావడం లేదు . రేన్ ఫాల్ ఎసెస్‌మెంటు ఎంత భయంకరంగా వుందో ఒకసారి చూడండని మనవి చేస్తున్నాను . రేన్ ఫాల్‌ను బట్టి చేస్తున్నాము . పంటలు పండాయా లేదాయనేది సెకండరి అవుతుంది . దురదృష్టవశాత్తూ అధ్యక్షా, రాష్ట్రంలో శాశ్వతంగా కరువు పీడిత ప్రాంతాలు వున్నాయి . కేంద్రప్రభుత్వం ఐడెంటిపై చేసినవి ఈ రాష్ట్రంలో కనీసం 8 జిల్లాలు వున్నాయి – కొన్ని తాలూకాలను శాశ్వతంగా కరువు పీడిత ప్రాంతాలుగా ఐడెంటిపై చేసింది . నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలు, రాయలసీమ జిల్లాలు, కోస్తా ప్రాంతంలో నెల్లూరు, పార్టు ఆఫ్ ప్రకాశం జిల్లాలు ఇవి శాశ్వత కరువు పీడిత ప్రాంతాలుగా కేంద్రం గుర్తించింది . అక్కడెమో, ఉదాహరణకు అనంతపూర్ జిల్లాలో రేన్ ఫాల్ మామూలుగా వచ్చింది . ఈ సంవత్సరం అక్కడ 100 మి .మి . వస్తే దానిని కరువు ప్రాంతంగా ప్రకటిస్తారట . 240 మి .మి . ఇంచుమించుగా వర్షం వచ్చి వుంటె, అది కరువు కాదట . శ్రీకాకుళం జిల్లాలో 560 మి మి . వర్షపాతం వస్తే, అక్కడ 498 మి మి . వచ్చింది కాబట్టి అక్కడ 11 శాతం తగ్గింది అన్నారు . అదిలాబాదు జిల్లాలో 891 మి .మి . రావలసి వుంటె, 782 వచ్చింది అక్కడ కాబట్టి 12 శాతం తగ్గింది అన్నారు . అనంతపూర్ జిల్లాలో 246 రావలసి వుంటె, ఇది కేవలం 100 మి.మి . వచ్చింది . వారికి కూడా కరువు వుంది . ఎందుకంటె, పొరపాటున 247, 230 వచ్చి వుంటె, కరువు లేదని అనేవారు . దయచేసి గమనించండి? శ్రీకాకుళం జిల్లాలో, అదిలాబాదు జిల్లాలో ఖర్చు పెట్టకూడదని చెప్పడంలేదు . కాని, ఎక్కడ అయితే అవసరమో, దయచేసి గమనించండి? మంది ఎక్కువ అయితే మజ్జిగ పలుచనవుతుంది . అందరిని కలిపి ఒకే గాటిన కట్టకూడదు . ఎక్కడ మైగ్రేషన్ వుంది, ఎక్కడ వర్షపాతం తక్కువగా వుందనే విషయాలు చూడాలి . వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం చేసినవారము అవుతాము . అధ్యక్షా, జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వాన్ని 849 కోట్ల 14 లక్షల రూపాయలు ఇవ్వాలని అడిగింది . దానితోబాటు, స్వయం ఉపాధి

గ్రూపులకు – మహిళలకు సంబంధించి 101.43 కోట్లు ఇవ్వాలని అడిగారు . దాంతోబాటు మరొక 6 లక్షల టన్నుల బియ్యం ఇవ్వాలని అడిగారు . కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన టీమ్ 6 ఆగస్టు, 9 ఆగస్టు 2001 న ఇక్కడికి వచ్చింది . చూసినవారు ఏమి గమనించారో ఏమో దేవునికే తెలుసు . నెల రోజులు అవుతున్నది కేంద్రప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చి . రిపోర్టు బహిర్గతం కాలేదు – రిపోర్టులో ఏమి వుందో తెలియదు . కరువు ఇంత తీవ్రంగా వుందని, ప్రత్యేకమైన అసెంబ్లి సమావేశాలు ఏర్పాటుచేయాలంటె, రాష్ట్రప్రభుత్వానికి పట్టదు . ముఖ్యమంత్రిగారూ, కరువు వచ్చింది, తీవ్ర సమస్యగా వుంది అని ప్రతిపక్ష నాయకులు గగ్గోలు పెట్టినా, చాలా రకాలుగా అడిగినా, పెట్టలేదు . ఆఖరికి అసెంబ్లిలో ఏదో జవాబు చెప్పాల్సి వస్తుందని, అసెంబ్లికి ముందు హెలికాప్టరులో కరువు ప్రాంతాలను బైనాకులర్స్‌తో చూశారు . ఎక్కడెక్కడ అయితే, అసలు విత్తనాలు వేయలేదో అన్ని భూములను బైనాకులర్స్‌తో హెలికాప్టరులో చూశారు . పేపర్లో వచ్చింది చెపుతున్నాను . ఫొటోలు చుశాము . కరువును చాలా దూరం నుంచి చూశారు . ఎందుకంటె ఆకరువులో మేము కూడా ఇరుక్కుపోతామని భయంతో దూరం నుంచి బైనాకులర్స్‌తో చూశారు . అధ్యక్షా, కలామిటి, రిలీఫ్ ఫండు 280 కోట్ల రుపాయలు మనకు వుంటె, అందులో 28 – 7 – 2001న రు . 35 కోట్లు –ది . 3–8–2001న 30 కోట్లు, ది . 13–8 – 2001న 7 .8 కోట్లు విడుదలు చేశామని అన్నారు . ఇది వరుసగా – గ్రామీణ తాగు నీటిసరఫరా, పట్టణ తాగునీటిసరఫరా , పశుగ్రాసము, సబ్సిడి పథకం – ఆహార పథకం, వ్యవసాయ విత్తనాలు, సబ్సిడి పద్దుల కింద ఇచ్చామని ప్రభుత్వం చెప్పుతున్నది . రు . 72. 84 కోట్లు తేడా వుంది . గ్రామీణ, పట్టణ త్రాగునీటికి రు . 30 కోట్లు విడుదల చేసే ప్రయత్నం జరిగింది . సెప్టెంబరు 10న రెవిన్యూ రిలీఫ్ వారు తయారు చేసిన స్టేటస్ రిపోర్టు ప్రకటించింది . అదే ప్రాంతంలో కలామిటి రిలీఫ్ ఫండు నుంచి 85 కోట్లు ఇప్పటికే రిలీజ్ చేశామని, మరొక 31 కోట్లు చేస్తామని ప్రకటించారు . ఈ ప్రకటనలు ఎంత అన్యాయంగా వున్నాయంటె, అదే ఫిగరు 72 కోట్ల 84 లక్షలు అన్నారు . మరొకచోట రు 85 .91 కోట్లు అంటున్నారు . రెండవ అంకెలో 85 .91 కోట్లలో మేలో విడుదల చేసింది 13 కోట్లు కలిసిపోయాయి . జూన్ నుంచి ఈ సంవత్సరానికి సంబంధించి వర్షకాలం మొదలు అయినప్పటి నుంచి విడుదల చేసినదానిలో మేలో ఇచ్చినది కలుపకపోతే కేవలం 72 కోట్లు మాత్రమే . మొత్తం మీద ఇప్పటికీ అంటె, నెల, రెడు నెలల్లో విడుదల చేసినది స్టేటస్ రిపోర్టు ప్రకారం– మూడు రోజుల క్రితం ఇచ్చినది, 72 కోట్లు అయితే, ఖర్చు చేసినది కేవలం 17 కోట్లు మాత్రమే . అంటే, ప్రభుత్వం అంగీకరిస్తున్న ప్రకారం సహాయ నిధులు విడుదల అయి నెల, రెండు నెలలు గడచిన తరువాత కూడా నాలుగింట ఒక వంతు కూడా ఖర్చు కావడం లేదు . అన్నార్తులకు ఆ కొంచెం కూడా ఊరట కలుగడం లేదు . ఉపాధి కల్పనా పథకం కింద 6,703 పనులు మంజూరు చేశారు . అందులో కేవలం 1478 మటుకు చేపట్టడం జరిగింది . మన రాష్ట్రంలో పంచాయతీలు ఎన్ని ఉన్నాయి? మండలాలు ఎన్ని ఉన్నాయి? 1100 పైగా వున్నాయి . ఇప్పటికీ కరువు పనులు 1478 చోట్ల మటుకు చేపట్టడం జరిగింది . మండలానికి ఒక పని కూడా లేదు . ఒక మండలానికి 20– 30 – 50 గ్రామాలు వుంటాయి . ఆ విధంగా వుంటె, మండలానికి ఒక పని కూడా చేపట్టే అవకాశం లేదు . ఇక అయిపోయిందని చేతులు దులుపుకుంటున్నారు . దయచేసి గమనించండి? 6 లక్షల టన్నుల బియ్యం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం కోరితే, కేంద్రప్రభుత్వం 3 లక్షలు విడుదల చేసింది . ఇది ఏదో ఎక్కడో అమెరికా నుంచి తెచ్చుకోవాలని కాదు – ఈ రాష్ట్రంలో , ఈ రాష్ట్ర ప్రభుత్వం లో వున్న గొడౌన్ల నుంచి, తీసుకోమని చెప్పింది . కేంధ్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వు ఇచ్చి ఇప్పటికే 40 రోజులు అవుతోంది . కేంద్ర ప్రభుత్వం చేసిన ఉత్తర్వు మేరకు 3 లక్షల టన్నులలో 2 వేల టన్నులు మటుకే ఎఫ్‌సిఐ గొడౌన్ల నుంచి రాష్ట్రపభుత్వం తీసుకున్నది . అందులో సివిల్‌సప్లయిస్ కార్పొరేషన్ 106551 టన్నులు మటుకు సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు గ్రామాల్లో , తాలుకాల్లో , పట్టణాలకు చేర్చింది .

ఉ. 11.40

అధ్యక్షా, సామెతలు ఊరికే పుట్టలేదు. పంచపాండవులు అని మంచం కోళ్లు చూపించి ముచ్చటగా రెండు అని ఒకటి బోర్డుపై వ్రాసి తుడిపేశారంట. ఎట్లా బ్రతుకుతారో ఒకసారి దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ......

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మీరు నన్ను అడిగారు. నేను మాట్లాడుతున్నాను. మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దండి. నేను ఈల్డ్ అయితే వారిని పిలవండి. నేను ఈల్డ్ కాకపోతే వారిని పిలవడం మంచి సంప్రదాయం కాదు. అధ్యక్షా, మీరు అధ్యక్షులే. మీకు సర్వాధికారాలు ఉన్నాయి. But still Parliamentary practices says మీరు నన్ను అడిగినప్పుడు నేను ఈల్డ్ అయితే మంత్రి గారిని పిలవండి. నేను ఈల్డ్ కాకుండా మంత్రి గారిని పిలవడం మంచిది కాదు. దయచేసి పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు . .......

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నేను ఈల్డ్ కాలేదు. నో అధ్యక్షా, ఇది మంచిది కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- ముందు పాయింటాఫ్ ఆర్డర్ చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మనకు ఉండే ట్రెడిషన్స్ ప్రకారంగా ఏదైనా ఇష్యూ డిస్కషన్‌కు తీసుకున్నప్పుడు ప్రభుత్వ పరంగా ఒక నోట్ హౌస్‌కు సబ్మిట్ చేస్తాము. అందుచేత నోట్ బేస్ చేసుకుని గౌరవ సభ్యులు మాట్లాడితే బాగుంటుంది. అంతే కాని పూర్వ కాలంలో నోట్ తీసుకుని వారం రోజుల క్రితందో, నెల రోజుల క్రితందో నోట్ తీసుకుని ఇక్కడ పాత ఫిగర్స్ చెప్పడం సంప్రదాయం కాదు. ఇప్పుడు లేటెస్ట్ ఫిగర్స్‌తో, లేటెస్ట్ ఇన్‌ఫర్మేషన్‌తో నోట్ ప్రభుత్వం ఈ హౌస్‌లో పెట్టడం జరిగింది. దానిని బేస్ చేసుకుంటే బాగుంటుంది. 1.02, 1.05 అని కాదు. అవన్నీ క్లియర్‌కట్‌గా నోట్ చదువుకోండి. అంతే కాని మీ ఇష్టం వచ్చినట్లు పాత ఫిగర్స్ చెప్పి సభనే కాకుండా రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టించడం మంచిది కాదు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- ప్రభుత్వానికి చెప్పడానికి కావలసినంత అవకాశం ఉంటుంది. కానీ నేను అడుగుతున్నాను. ఈ నోట్ ఈ అసెంబ్లీలో ఎప్పుడు ఇచ్చారు? దయచేసి చెప్పండి. కరువు చర్చ ఎప్పుడు మొదలైంది? ఈ నోట్ సభ్యులకు ఎప్పుడు ఇచ్చారు? చెప్పండి. నేను మైకు తీసుకున్న తరువాత ఆ నోటు ఇక్కడకు వచ్చింది. ఎట్లా చదువుతాము? నేను అంటున్నాను. ప్రభుత్వానికి సంబంధించి 10 వ తేదీన స్టేటస్ రిపోర్టు ఇచ్చింది. ఇవ్వాళ తేదీ 14.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, నేను 17 సంవత్సరాల నుంచీ శాసన సభ్యునిగా ఉన్నాను. వారు ఇంతకు ముందు కూడా శాసన సభ్యులుగా ఉన్నారు. ఏ ప్రభుత్వం అయినా కూడా డిస్కషన్ స్టార్ట్ అయ్యే ముందు నోట్ అసెంబ్లీకి సబ్మిట్ చేస్తాము. దానిని బేస్ చేసుకుని గౌరవ సభ్యులు మాట్లాడడం సంప్రదాయం. ఆ సంప్రదాయానికి విరుద్ధంగా మాట్లాడతాము అంటే ఎవరూ ఏమీ చేయలేరు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, వీరికి ఏమైనా ఆలోచన ఉండదా? నేను మాట్లాడడానికి లేచిన తరువాత నోట్

ఇచ్చారు. చిత్తశుద్ధి ఉంటే చెక్ చేయండి. మీరు ఉదయం 8 గంటలకు ఇచ్చి ఉండవలసింది. కనీసం గంట ముందు ఇచ్చి ఉండవచ్చు. 17 సంవత్సరాలుగా శాసన సభ్యునిగా ఉన్నట్లు చెబుతున్నారు. మీ కంటే ముందు నుంచీ ఇక్కడ శాసన సభ్యునిగా ఉన్నాను. మాకు సంప్రదాయాలు కొత్త కాం. ముందే మీరు నోట్ పెట్టవలసి ఉండే. It is a mistake on your part.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, వీరికి ఏమైనా ఆలోచన ఉండదా? నేను మాట్లాడడానికి లేచిన తరువాత నోట్ ఇచ్చారు. చిత్తశుద్ధి ఉంటే చెక్ చేయండి. మీరు ఉదయం 8 గంటలకు ఇచ్చి ఉండవలసింది. కనీసం గంట ముందు ఇచ్చి ఉండవచ్చు. 17 సంవత్సరాలుగా శాసన సభ్యునిగా ఉన్నట్లు చెబుతున్నారు. మీ కంటే ముందు నుంచీ ఇక్కడ శాసన సభ్యునిగా ఉన్నాను. మాకు సంప్రదాయాలు కొత్త కాం. ముందే మీరు నోట్ పెట్టవలసి ఉండే. It is a mistake on your part.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, బహుశా, రాజశేఖర రెడ్డి గారికి ఇవన్నీ తెలుసు. తెలిసి ఉండీ దబాయించాలనే ఉద్దేశ్యంతో దబాయించాలని కనిపిస్తున్నది తప్ప తెలియక కాదు. ఇవన్నీ తెలుసు. ఈ నోట్ మేము అసెంబ్లీకి టీ బ్రేక్ ముందు సబ్మిట్ చేశాము. అసెంబ్లీ డిస్ట్రిబ్యూట్ చేసింది. పార్లమెంటరీ ప్రాక్టీస్ ప్రకారంగా కూడా డిస్కషన్‌కు ముందు వారికి సబ్మిట్ చేస్తారు. ఒక్కో సందర్భంలో డిస్కషన్ స్టార్ట్ అయిన తరువాత సబ్మిట్ చేస్తారు. ఏది ఏమైనా నోట్ బేస్ చేసుకుని, గవర్నమెంట్ ఇన్‌ఫర్మేషన్ బేస్ చేసుకుని మాట్లాడే సంప్రదాయం ఈ హౌస్‌లో సభ్యులకు ఉంది. అటువంటి సంప్రదాయం రాజశేఖర రెడ్డి గారికి లేకపోతే మేము ఏమీ చేయలేము.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, వారే ఒప్పుకున్నారు. ఒక్కో సందర్భంలో ఈ నోట్ డిస్కషన్ స్టార్ట్ అయిన తరువాత కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అటువంటి సందర్భం ఇది. అందుచేత కనుక్కోండి. కనుక్కుని చెప్పండి. అంతేకానీ ఇంతమందిని హౌస్‌లో బుకాయించే ప్రయత్నం చేయవద్దు. మీ తప్పులు ఒప్పుకోండి. మీ తప్పు ఒప్పుకుంటే ఆరోగ్యానికి మంచిది. ఇంకో సారి ఇలా జరగకుండా అధ్యక్షా, మీరు రూలింగ్ ఇవ్వండి. చర్చకు గంట ముందే నోట్ ఇవ్వాలని చెప్పండి. తప్పు చేసి బుకాయించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, దానికి ముందే చెప్పడం జరిగింది. ఈ ఇష్యూకి సంబంధించినంత వరకు టీ బ్రేక్ కంటే ముంది అసెంబ్లీకి ఇవ్వడం జరిగిందీ అని చెప్పడం జరిగింది. నేను క్లియర్‌గా చెప్పాను. గవర్నమెంట్ తరఫున అసెంబ్లీకి టీ బ్రేక్ ముందు సబ్మిట్ చేయడం జరిగింది. దీనిని డిస్కషన్ చేస్తున్నప్పుడు డిస్ట్రిబ్యూట్ చేశారని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ నోట్ బేస్ చేసుకుని మాట్లాడడం సంప్రదాయ బద్ధం. నోట్‌ను బేస్ చేసుకుని మాట్లాడవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నేను ఈ నెల 10 వ తేదీన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సేటస్ రిపోర్టు బేస్ చేసుకుని మాట్లాడుతున్నాను. ఇవ్వాళ 14 వ తేదీ. మూడు రోజుల క్రితం రిపోర్టు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దానిని బేస్ చేసుకుని మాట్లాడుతున్నాను. ఆయన మాటిమాటికీ బుకాయించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ పాయింట్ పైన ఇవ్వాళ అసెంబ్లీని అడ్జర్న్ చేయండి. మీ ఛాంబర్‌లో ఎంక్వయిరీ పెట్టండి. ఇవ్వాళ ఈ నోటు ఈ చర్చ మొదలైన తరువాత మెంబర్స్‌కు సర్క్యులేట్ చేశారా, లేదా అని ఎంక్వయిరీ చేయండి. ఆయన చెప్పినట్లు ఆ ఎంక్వయిరీలో అర్థ గంట ముందే మాకు ఇచ్చినట్లు ఉంటే ఎటువంటి శిక్షకైనా సిద్ధం. ఊరికే తప్పులు చేసి బుకాయించ వద్దు. ఏదైనా మంచి కార్యక్రమం చేస్తే చెప్పండి. ఇంతకు

ముందు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా ఉంటుంది. ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మేము 78 రోజుల పాటు కూడా అసెంబ్లీ సమావేశాలు జరిపాము అంటే లేదు, లేదు – 24 రోజులు, 13 రోజులు జరిపాము అన్నారు. ఎలక్షన్స్ గురించి, ఎలక్షన్ల కంటే ముందు తక్కువ రోజులు జరిపితే జరిపి ఉండవచ్చు. అయ్యా నేను కోరుతున్నాను. మా దగ్గర ఉన్న మంచి తీసుకోండి. ఎక్కడైనా చెడు ఉంటే తీసుకోకండి. ఎప్పుడో ఒకసారి చెడు జరిగితే అటువంటి చెడ్డనే ఫాలో అవుతాము అంటే, ఆ విధంగా చేస్తాము అంటే ఇది పద్ధతి కాదు. ముఖ్యమంత్రి గారు ఇంకొకటి కూడా అన్నారు. మేము అధికారంలోకి వస్తాము అని పగటి కలలు కంటున్నాము అని. మేము పగటి కలలే కాదు – రాత్రి కలలు కూడా కనవలసిన అవసరం లేదు. అసలు అధికారం మాకు వద్దూ అన్నా కూడా ప్రజలు మమ్ములను వదలని పరిస్థితి ఉంది. దయచేసి గుర్తుంచుకోండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మేము వచ్చిన దగ్గర నుంచీ చూస్తున్నాము. దాదాపు 15 సంవత్సరాలుగా హౌస్‌లో ఉంటున్నాను. కాంగ్రెస్ వారు ఏదైనా మంచి పని చేస్తారేమో ఇంచుమించు దానిని ఆదర్శంగా తీసుకుందామని ప్రయత్నం చేస్తున్నప్పటికీ భూతద్దం పెట్టి చూసినా ఎక్కడా మంచి కనపడడం లేదు. అదే కాకుండా ఈరోజు ఇంకో కొత్త సంప్రదాయాన్ని కూడా రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టారు. స్పీకర్‌గారు బిఎసి కి పిలిచినప్పుడు దానిని కూడా బాయ్‌కాట్ చేశారంటే కొత్త సంప్రదాయం మొదలయిందంటే దీనిని మంచిగా తీసుకోమంటారా? చెడుగా తీసుకోమంటారా? అని అడుగుతున్నాను.

డా. పి. శంకర రావు:- మీరే అటువంటి పరిస్థితులు క్రియేట్ చేస్తున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నేను సమయం వృధా చేయదలచుకోలేదు. ఏమి చేసినా మేము ప్రజాస్వామ్య బద్ధంగా చేస్తున్నాము. వారు చెప్పినట్లు బిఏసి మీటింగ్‌లో వాకౌట్ చేయడం ప్రజాస్వామ్యానికి సంబంధించినదా? లేకపోతే అప్రజాస్వామ్యమా అన్నది మీరు రూలింగ్ ఇవ్వండి. నాకు అభ్యంతరం లేదు. అటువంటి పరిస్థితులను కల్పిస్తున్నందుకు వారు సిగ్గుపడక మమ్ములను అంటున్నారు ఎందుకు?

చైర్మన్:- బిఏసి మీటింగ్ స్పీకర్ గారు ఏర్పరచినటువంటిది.

ఉ. 11.50

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఇవ్వాళ మూడు లక్షల టన్నుల బియ్యం కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసింది. ఈ మూడు లక్షల టన్నుల బియ్యం పనికి ఆహారం పథకం క్రింద ఏర్పాటు చేసుకోమని కేవలం గ్రామాలలో పేద కార్మికులకు, రైతాంగానికి, రైతు కూలీలకు ఏదో ఒక పని కల్పించాలని కొత్త పనులు ఏర్పాటు చేసుకోమన్నారు. ఉన్న పనులకు ఇవ్వాలని కాదు. ఆన్ గోయింగ్ గవర్నమెంట్ వర్క్స్‌కు అని కాదు ఈ బియ్యం ఇచ్చింది. వారు ఇచ్చింది ఈ మూడు లక్షల టన్నుల బియ్యం పని దినాలను ఏర్పాటు చేసి ఆ పని దినాలలో ఒక్కో పని చేసిన కార్మికునికి రైతు కూలీలు ఒక్కక్కరికి 5 కిలోల బియ్యం రు. 30 లు క్యాష్ నెలకు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర సొమ్ము లేదు. వారు ఎక్కడ ఏ అప్పులు తెచ్చినా ఇంతే సంగతులు. ఇంతకు ముందు చాలా సార్లు ఆర్థిక శాఖా మంత్రి గారికి నేను చెప్పినట్లుగా ఈ రాష్ట్రంలో కోటి మంది రైతు కార్మికులు ఉన్నారు. వారికి పని కల్పించవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చి ఇప్పటికే మూడు లక్షల టన్నుల బియ్యం – దాదాపు 40 రోజుల పైనే అయిందనుకుంటున్నాను. కోటి మందికి ఒక్కరోజు పని కల్పించాలంటే కోటి x 5 కిలోలు అంటే 5 కోట్ల కిలోల బియ్యం కావాలి. 50 వేల టన్నుల బియ్యం కావాలి. వ్యవసాయ కూలీలకు క్యాష్ కాంపోనెంట్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసింది మరో రు.30 కోట్లు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మూడు లక్షల టన్నుల బియ్యం కూడా 6 రోజులకు సరిపోదు. వారు ఇచ్చిన మూడు లక్షల

టన్నుల బియ్యం కూడా 40 రోజుల క్రితం ఆర్డర్ ఇచ్చినా ఇంతవరకూ డ్రా చేయలేదు అంటే వీరికి ఎంతవరకు చిత్తశుద్ధి ఉంది? తీరా డ్రా చేసుకున్నా కూడా ఆన్ గోయింగ్ వర్క్స్ అంతకు ముందు ఆర్ అండ్ బి కాని, పంచాయతీ రాజ్ వర్క్స్ కాని ఇరిగేషన్ వర్క్స్ కాని వాటర్ షెడ్ వర్క్స్ కాని పనికి ఆహారం పథకంలోనివి కాదు. అవి రెగ్యులర్ వర్క్స్. అవన్ని కూడ మెషిన్స్ ద్వారానో, మరో రకంగానో కంట్రాక్టర్స్ చేసుకుంటున్న పనులు. కంట్రాక్టర్లను ఏదో విధంగా నయానో, భయానో ఒప్పించి వారికి ఇవ్వవలసిన డబ్బు సగం బియ్యం ఇస్తూ, ఇంకో సగం డబ్బులు ఇస్తున్నాము. కరువు వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రు.400, 500 కోట్లకు పనులు జరుగుతున్నాయి. అందులో 50 శాతం ఇప్పుడు నేను చెప్పినట్లు డబ్బులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం పనికి ఆహారం పథకానికి సంబంధించి బియ్యం ఇచ్చి చేతులు దులుపుకుంటూ ఆ రు.400 కోట్లలో రు.200 కోట్లు మిగుల్చుకునే దుష్కర్మ జరుగుతున్నది. అన్యాయమైన పని జరుగుతున్నది.

డా.ఎన్. జనార్థన రెడ్డి:- అధ్యక్షా, ......

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అయ్యా, ప్రభుత్వానికి అవకాశం వస్తుంది. అప్పుడు చెప్పండి. కూర్చోండి. పశు గ్రాసానికి సంబంధించి చెప్పాలి. పశువులను రైతు ఎంత ప్రేమగా చూసుకుంటారో అన్న విషయాన్ని సభ ద్వారా తెలియజేస్తాను. రైతు తన పశువులను కన్న బిడ్డలకంటే ఎంతో ప్రేమగా చూసుకుంటాడు. పశువు పొరపాటున జబ్బు వచ్చో, ముసలిది అయ్యో చనిపోతే ఆ పశువును ఎక్కడంటే అక్కడ పారేయడు. పూడ్చిపెట్టే సంఘటనలు కోకొల్లలు నా కళ్లతో చూశాను. అటువంటి రైతు పశువులను కాపాడుకోలేక వాటిని పోషించుకోలేక ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో కటికవాడికి అమ్ముకుంటున్నాడు. గర్భ దరిద్రుడైనా ఇంత అన్యాయమైన పని చేస్తున్నాడు. అతని మానసిక క్షోభను ఒకసారి చూడమని కోరుతున్నాను. దాదాపు 40, 45 రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టారు. ఆ మీటింగ్‌లోపశువులకు దాణాకు సంబంధించి ఖచ్చితంగా సరఫరా చేస్తాము అన్నారు. పశువుల మేతకు కాలసినంత సరఫరా చేస్తామని వాగ్దానం చేశారు. కానీ ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం పశుగ్రాసానికి ఇచ్చిన డబ్బు మూడు కోట్లు. అందులో ఖర్చు పెట్టింది రు.81 లక్షలు. ఈ 80 లక్షలు ఎందుకు ఖర్చు పెట్టారో తెలుసా? పశు గ్రాసానికి కాదు. సీడ్స్ కొరకు. పశు గ్రాసానికి సంబంధించిన విత్తనాలకు ఇస్తున్నారు. వర్షాలు వచ్చినప్పుడు ఈ విత్తనాలు భూమిలో వేసుకోవాలి. పశుగ్రాసం మొలుస్తుంది. ఆ మొలిచిన పశుగ్రాసం పశువులు తినాలంట. బ్రతకాలంట. అంతవరకు ఏమి చేయాలి? అంతవరకు ఎలా బ్రతకాలి? 45 రోజుల క్రితం చెప్పిన మాట ఇంత వరకు ఏ విధంగా ఇంప్లిమెంట్ కాబడిందో ఒక్క క్షణం ఆలోచించండి. ఒక్క కేజీ పశు గ్రాసం ఎక్కడైనా ఇచ్చారా? చెప్పమనండి. క్యాటిల్ క్యాంప్స్ పెడతామన్నారు. ఎక్కడ పెట్టారు? ఏ జిల్లాలో, ఏ తాలూకాలో, ఏ గ్రామంలో క్యాటిల్ క్యాంప్స్ పెట్టారో చెప్పండి.

ఒకవైపు నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతున్నది. పరిశ్రమలు మూతపడి దిక్కుతోచని పరిస్థితిలో కార్మికులు గ్రామాలకు పోతున్నారు. ఒక్కటి మనవి చేయాలి. ఎక్కడైనా, ఏ రాష్ట్రంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా, ఉద్యోగాలు రావాలన్నా, వ్యవసాయం రావాలి. లేకపోతే పరిశ్రమలు రావాలి. లేకపోతే సర్వీసులు రావాలి. సర్వీసులో ఉద్యోగాలు రావాలి అంటే ప్రొడక్షన్ వ్యవసాయంలో, పరిశ్రమలలో రావాలి. కానీ ముఖ్యమంత్రి గారు అంటున్నారు - అసలు రాష్ట్రంలో కొత్తగా ఉద్యోగాలు రావాలంటే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలోనో లేకపోతే టూరిజంలోనో చాలా ఎక్కువగా ఉపాధికల్పనా అవకాశాలు వస్తాయి అంటున్నారు. మాకు అభ్యంతరం లేదు. We are not against the Information Technology. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో ఎంతవరకు ఉపాధి అవకాశాలు చేయగలుగుతారో చేయండి. But at the same time ఎంత మటుకు చేయగలిగినా it is a very limited arena. టూరిజంలో ఏ విధంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయి?

CHAIRMAN:- You are deviating from the subject.

DR. Y.S.RAJASEKHARA REDDY :- Absolutely not. I am only talking about the employment opportunities. టూరిజంలో ఏ విధంగా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయో ఒకసారి ఆలోచన చేయండి. కడుపు నింపుకోవడానికి వలస పోతున్నారు. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి. రెక్కాడినా పని లేని పరిస్థితిలో ఎక్కడ విహార యాత్రలకు పోతారు? ఎక్కడ విలాస యాత్రలకు పోతారు? రాష్ట్రంలో బీద ప్రజల యొక్క పరిస్థితి ఏమిటి? మీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎకనామిక్ సర్వేలో చెప్పారు. There is a deceleration of industry. 250 లార్జ్ అండ్ మీడియం ఇండస్ట్రీస్, 29,359 చిన్న తరహా పరిశ్రమలు గడచిన మూడు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో మూత పడితే 2 లక్షల 93 వేల మంది ఉపాధి కోల్పోయారు. వీరిలో నూటికి నూరు పాళ్లు గ్రామాలకు పోతున్నారు. There is a reverse migration. ఇంత అన్యాయం అయిన పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పైన భారం ఇంకా ఎక్కువగా పడుతుంది. ఇప్పటికి 5, 6 సంవత్సరాలుగా చేసిన పనులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ఛిన్నా భిన్నం అవుతుంటే ఏ విధంగా రాష్ట్రం బాగుపడుతుంది? ఒక్క క్షణం ఆలోచన చేయండి. నేను ఏన్నో సార్లు చెప్పాను. తమరు అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటిగా పార్లమెంటు సభ్యులను సమావేశ పరచారు. With all my pursuasive capacity at my command, I requested the Chief Minister ఆఖరి 5 సంవత్సరాలు 2000 కంటే ముందు కృష్ణానదీ జలాలకు సంబంధించి బచావత్ కమీషన్ రెవ్యూ రాకముందు ఉన్న ఆఖరు ముఖ్యమంత్రి మీరే అనుకుంటా – మీకు అవకాశం వచ్చింది. దయచేసి ఇరిగేషన్ పైన చాలా ఎక్కువ శ్రద్ధ తీసుకోమని ఆ రోజు చెప్పడం జరిగింది. మీరు ఈ శ్రద్ధ ఎక్కువ తీసుకుంటే చరిత్రలో మీ పేరు సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది. శ్రద్ధ తీసుకోలేకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతారు దయచేసి అటువంటి పరిస్థితి రానివ్వకండీ అని చెప్పాను. కానీ లాభం లేకుండా పోయింది. చెవిటి వాని ముందు శంఖం ఊది నట్లు అయింది.

మ. 12.00

అధ్యక్షా, ఇరిగేషన్ ప్రొవిజన్స్ ఎంత అధ్వాన్నంగా వున్నాయో చూడండి.

చైర్మన్: ఇప్పటికే తగినంత సమయం తీసుకున్నారు. త్వరగా ముగించండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మరొక పది నిముషాలు అవకాశం యివ్వండి. మనం తొమ్మిదవ ప్రణాళిక ఆఖరి సంవత్సరానికి వచ్చాము. ఇరిగేషన్ ప్రొవిజన్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు రు. 6,000 కోట్లు, మన కంటే చిన్న రాష్ట్రమైన కర్నాటకకు యిరిగేషన్ ప్రొవిజన్ రు. 6,170 కోట్లు యిచ్చారు. మన రాష్ట్రం కంటే, కర్నాటక కంటే గుజరాత్ చిన్న రాష్ట్రం . ఇండస్ట్రియల్లీ వెల్ అడ్వాన్స్డ్ స్టేట్ అది. గుజరాత్‌కు సంబంధించిన యిరిగేషన్ ప్రొవిజన్ రు. 8,381 కోట్లు. మహరాష్ట్ర పాపులేషన్‌లో, ఏరియాలో మన రాష్ట్రానికి సమానమైన రాష్ట్రం . అక్కడ యిరిగేషన్ ప్రొవిజన్ రు. 10,928 కోట్లు. మనకు యిరిగేషన్ ప్రొవిజన్ రు. 6000 కోట్లు. అధ్యక్షా, దయచేసి ఆలోచించండి. ప్రొవిజన్స్ ఈవిధంగా వుంటే, యిరిగేషన్‌కు సంబంధించి పెర్‌ఫార్మెన్స్ విషయంలో గడచిన ఆరు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి 199596 బడ్జెట్‌లో యిరిగేషన్ బడ్జెట్ రు. 1,240 కోట్లు కాగా ఖర్చు రు. 652 కోట్లు. 199697 స త్సరానికి సంబంధించి బడ్జెట్ రు. 809 కోట్లు కాగా ఖర్చు రు. 689 కోట్లు. 1997-98 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ రు. 810 కోట్లు కాగా ఖర్చు రు. 796 కోట్లు. 1998-99 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ రు. 1,013 కోట్లు కాగా ఖర్చు రు. 796 కోట్లు. 1999-2000 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ రు. 1,313 కోట్లు కాగా ఖర్చు రు. 1,075 కోట్లు. 2000-2001 సంవత్సరంలో బడ్జెట్ రు. 1,433 కోట్లు కాగా ఖర్చు రు. 1,177 కోట్లు. ఈ రాష్ట్రప్రభుత్వం యిరిగేషన్ పట్ల చూపిస్తున్న శ్రద్ధ ఏవిధంగా వుందో దీన్నిబట్టి తెలుస్తోంది. మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే బడ్జెట్ తక్కువ, చేసిన ఖర్చు యింకా తక్కువ. అంతకుముందున్న కాంగ్రెస్ ప్రభుత్వాల సంగతి దయచేసి కొంచెం గమనించండి. 1994-95 సంవత్సరం కాంగ్రెస్ అధికారంలో వున్న చివరి సంవత్సరం బడ్జెట్

రు. 620 కోట్లు కాగా ఖర్చు రు. రు. 763 కోట్లు. 1993-94 సంవత్సరంలో బడ్జెట్ రు. 537 కోట్లు కాగా ఖర్చు రు. 827 కోట్లు. 1992-93 సంవత్సరంలో బడ్జెట్ రు. 439 కోట్లు కాగా ఖర్చు రు. 539 కోట్లు. ఇరిగేషన్ బడ్జెట్ ఈ విధంగా వుంది .

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, దయచేసి గమనించండి. శాశ్వత ప్రాతిపదికన ఏదో ఒక విధంగా మనం కరువు నివారణ చర్యలు తీసుకోవాలనే ఆలోచన చేయాలా , వద్దా? దయచేసి ఒక్క క్షణం ఆలోచన చేయండి. రాష్ట్రప్రభుత్వం దేనికి ఖర్చు చేయాలి, దేనికి ఖర్చు చేయకూడదు, దేనికి ప్రాధాన్యత యివ్వాలి, దేనికి యివ్వకూడదు అనే ఆలోచన చేయలేని పరిస్థితుల్లో ఇటువంటి యిబ్బందులు వస్తాయనేది నాకు పూర్తిగా తెలుసు. రోడ్ల పైన అనవసరంగా ఖర్చు చేస్తున్నారు. రోడ్లు చాలా బాగానే వుంటాయి. అంతకు ముందు కారులో వంద కిలోమీటర్ల స్పీడుతో గంటకు ప్రయాణించే వాడిని, ఇప్పుడు గంటకు 130, 140 కిలోమీటర్ల స్పీడుతో ప్రయాణించవచ్చు. కడుపులో చల్ల కదలకుండా ధనవంతులు ప్రయాణించడానికి అనువైన ఏర్పాట్లు చేశారు. ప్రయారిటీ దేనికి యివ్వాలి అని అడుగుతున్నాను అధ్యక్షా, ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. గుత్తి నుండి రేణిగుంట వరకు రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. కిలోమీటర్‌కు రు. 1.2 కోట్లు ఖర్చవుతోంది. ఆ రోడ్డుకు మొత్తం రు. 400 కోట్ల నుండి రు. 500 కోట్ల వరకు ఖర్చవుతుంది. ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చిన డబ్బు దీనిపైన కాకుండా మరొక యిరిగేషన్ ప్రాజెక్టు పైన ఖర్చు పెట్టి వుంటే బాగుండేది. గాలేరు -నగరి పైననో, హంద్రీ - నీవా పైననో ఖర్చు పెట్టి వుంటే , మన గౌరవసభ్యులు అడిగిన ప్రాజెక్టులపైన ఖర్చు పెట్టి వుంటే , ఆ ప్రాజెక్టుల వల్ల ప్రొడక్టివిటీ పెరిగి వుండేది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగేది. ప్రభుత్వ ఆదాయం పెరిగేది, ట్యాక్సుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేది. అన్ని రకాలుగా మేలైన పరిస్థితి వుండేది. కానీ అట్లా చేయలేదు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడైనా అమెరికా పోయి వుంటారు. అక్కడి రోడ్లు చూసి వుంటారు. అటువంటి రోడ్లు మన రాష్ట్రంలో కూడా ఖచ్చితంగా వుండాలని అనుకొని వుంటారు. అందుకు నాకు అభ్యంతరం లేదు, తప్పకుండా తీసుకొని రాండి. కానీ '' పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు '' అనే పరిస్థితి తీసుకురావద్దు. వారి పరిస్థితులు వేరు. వారి ఆదాయవనరులు, వారి స్థోమత వేరు. వారు తమ స్థితిగతులకు తగినట్లుగా రోడ్లు ఏర్పాటు చేసుకుంటారు. ఈ రాష్ట్రంలో కొత్తగా వేసిన రోడ్లు నేషనల్ హైవేస్ కంటే ఎక్కువ లెవెల్‌లో వున్నాయి. కానీ ట్రాఫిక్ లేదు. అనవసరంగా రోడ్లకు ఎందుకు ప్రాముఖ్యత యిస్తున్నారు? ఇది లాప్‌సైడెడ్ ప్రయారిటీ అవుతుంది. దేనికి ప్రాముఖ్యత యివ్వాలో దానికి ప్రాముఖ్యత యివ్వండి. పార్లల్ హై లెవెల్ కెనాల్, తెలుగుగంగ, గాలేర$ నగరి, హంద్రి - నీవా, యస్ఆర్‌బిసి, యస్‌యల్‌బిసి, శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజ్, శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్, వంశధార, వెలుగొండ, దేవాదుల, జంఝావతి, భీమా లిఫ్ట్, కల్వకుర్తి లిఫ్ట్ మొదలైన ప్రాజెక్టులకు ప్రాముఖ్యత యిచ్చి వుంటే , వాటిని పూర్తి చేసి వుంటే ఈ వలసలు కానీ, ఆకలి చావులు కానీ వుండి వుండేవి కాదు కదా. ఆలోచించండి.

వుండి వుండేవి కాదు కదా. ఆలోచించండి.

చైర్మన్: త్వరగా ముగించండి .

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: నేను 1978లో మొట్టమొదటిసారిగా శాసనసభ్యునిగా వున్నప్పుడు సుందరయ్య గారు మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా వుండే వారు. వారు యిదే సభలో నిలబడి మాట్లాడారు. కనీసం ఒక్క మెట్ట పంట అయినా పండించుకునే అవకాశం యివ్వవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి వుందని వారన్నారు. రైతాంగం యొక్క, రైతు కూలీల యొక్క ప్రాణాలను నిలబెట్టవలసిన అవసరం వుందని, అవసరమైన మేరకు నదీ జలాలను మళ్లించో, లిఫ్ట్ యిరిగేషన్ ద్వారానో, రాష్ట్రంలో ప్రతిచోట కనీసం ఒక్క మెట్ట పంట అయినా పండించుకోవడానికి రైతాంగానికి అవకాశం యివ్వకపోతే చాలా తప్పు అని ఆయన చాలా ఖచ్చితంగా చెప్పారు. 29 సంవత్సరాల యువకుడినైన నాకు ఆయన మాటల్లో నిజం కనబడింది. దురదృష్టం

ఏమంటే ఇంతకుముందు అనుకున్న ప్రాజెక్టులన్నీ ఎక్కడివి అక్కడే వున్నాయి. అధ్యక్షా, దయచేసి ఆలోచించండి. పెద్ద మనసు చేసుకొని ఆలోచించండి. చిన్న చిన్న ఆలోచనలు ఈ సమయంలో చేయదగినవా?

అధ్యక్షా, కొన్ని శాశ్వత కరువు ప్రాంతాలు వున్నాయి. ఎప్పుడూ కరువు తాండవించే ప్రాంతాలు వున్నాయి. అవి కేంద్రప్రభుత్వం ఐడెంటిఫై చేసిన ప్రాంతాలు . రాష్ట్రంలోని దాదాపు తొమ్మిది, పది జిల్లాలలోని కొన్ని తాలూకాలను కేంద్రం పూర్తి కరువు ప్రాంతాలుగా ఐడెంటిఫై చేయడం జరిగింది. అదేమి శాపమో గాని ఆ ప్రాంతాలను వరుణదేవుడు ఎప్పుడూ కరుణించడు. అటువంటి ప్రాంతాలను గురించి మీరు ప్రత్యేకంగా ఆలోచన చేయండి. దీన్ని రాజకీయం చేయడం కోసమో, ప్రతిపక్షంలో వున్నాము కాబట్టి విమర్శించాలి అనే వుద్దేశంతోనో చెప్పడం కానే కాదు. సాధారణ సేద్యం, సాంప్రదాయిక సేద్యం ఏమాత్రం మేలు చేయడం లేదు.

ఈనాడు ప్రపంచం అంతా నీమ్ టెక్నాలజీ గురించి ప్రయత్నాలు చేస్తోంది. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే పెస్టిసైడ్స్‌కు సంబంధించి వేప ఆధారిత పెస్టిసైడ్స్ తయారయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. డ్రౌట్‌ప్రోన్ ఏరియాస్‌లో కనీసం ఐదు శాతం భూమిలో వేపచెట్లు పెంచడానికి అవకాశం కల్పించండి. 15, 20 లక్షల ఎకరాల దాకా రావచ్చు. ఎకరానికి నీటివనరులు వుంటే రు. 1,500, నీటి వనరులు లేకపోతే రు. 2,000 సబ్సిడీగా యివ్వండి. సబ్సిడీ పది సంవత్సరాల వరకు యివ్వగలుగుతే రైతాంగం తప్పకుండా ఈ కార్యక్రమం చేపడుతుంది. పది సంవత్సరాల తరువాత నీమ్ ప్రొడ్యూస్‌ను రైతులనుండి కొంటామనే నమ్మకం కలిగించండి. ఆవిధంగా మీరు చేస్తే రైతులకు మేలు చేసిన వారవుతారు. ఇంతకు ముందు కూడా దీన్ని గురించి అసెంబ్లీలో మాట్లాడాము. మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి అన్నీ ఒప్పుకుంటారు. కానీ ఏకొంచెం కూడా పనులు జరగడం లేదు. మేము కేవలం కంఠశోషగా మాట్లాడడం కోసం అసెంబ్లీకి రావడం లేదు. రైతాంగం సమస్యల పట్ల ప్రత్యేక పద్ధతుల్లో రాష్ట్రప్రభుత్వం స్పందించవలసిన అవసరం వుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతులకు సంబంధించి ఒక సమస్య ఏమంటే, వారు కరెంట్ వున్నా, లేకపోయినా బిల్స్ కట్టవలసి వస్తోంది. బావుల్లో, బోర్‌వెల్స్‌లో నీరు వున్నా, లేకపోయినా, కరెంట్ వున్నా, లేకపోయినా, రైతులను కొట్టి మరీ బిల్స్ వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా, కరువు వున్నందున మేము కోరుతున్న విధంగా రైతాంగానికి పూర్తిగా ఉచితంగా కరెంట్ యిచ్చే కార్యక్రమం చేపట్టవలసిందిగా సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

మ. 12.10

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని 22 జిల్లాలలోని దాదాపు 900 మండలాలు కరువుతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలుపుతూ ప్రభుత్వమే కరువు జిల్లాలుగా, కరువు మండలాలుగా ప్రకటన చేసింది. ప్రభుత్వం యిచ్చిన రిపోర్టు ను కానీయండి, వాస్తవంగా మా దృష్టికి వచ్చిన విషయాలను గాని గమనించినట్లయితే చాలా దారుణంగా వున్నాయి. ఇంకా కొన్ని ప్రాంతాలలో రైతులు పంటలు వేయలేదు. వేసిన చోట్ల పంటలు ఎండిపోయాయి. ఎండిపోయిన పైరులను చూసి రైతులు అయోమయంతో వున్నారు. గ్రామాలలోని ప్రజలకు వ్యవసాయం లేక, యితరత్రా కూలిపనులు లేక గ్రామాలకు గ్రామాలనే వదలిపెట్టి వలసపోతున్నారు. ఈనాడు కొన్ని గ్రామాల్లో వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు తప్ప మరెవరూ లేరు. కొన్ని గ్రామాలు నిర్మానుష్యంగా కనబడుతున్నాయి. పేపర్లలో కొన్ని ఫోటోస్ కూడా రావడంజరిగింది. గ్రామాల పరిస్థితి ఈవిధంగా వుంటే, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మంచినీరు దొరకని పరిస్థితి వుంది. గతంలో ప్రత్తి రైతుల ఆత్మహత్యలను చూశాము. వరంగల్, ఇతర తెలంగాణా జిల్లాలలో ప్రత్తి రైతుల ఆత్మహత్యలు, కరీంనగర్ మరికొన్ని తెలంగాణా జిల్లాలలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు మనం చూశాము. గతంలో

కేవలం రైతులు మాత్రమే ఆత్మహత్యలు చేసుకునే వారు. ఇప్పుడు రైతులు కుటుంబంతో సహా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. భార్యాపిల్లలకు విషం యిచ్చి తాము కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఈనాడు వుంది. కరీంనగర్ జిల్లాలోని హుజూర్‌నగర్‌లో రెండురోజుల క్రితం రాగయ్య , అతని భార్య పోచమ్మ యిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. వారు చేసిన అప్పుకు భూమి మొత్తం అమ్మినా తీరని పరిస్థితి ఏర్పడింది. సమాజంలో బ్రతకలేక, మిగతా వారికి ముఖం చూపలేక కుటుంబసభ్యులందరూ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నేడు ఏర్పడింది. ఇంతకుముందు ఎవరయినా ఆత్మహత్య చేసుకుంటే, తమ కుటుంబానికి డబ్బు వస్తుందనో, భార్యా పిల్లలు బ్రతుకుతారనో ఆలోచన చేసేవారు. భార్యాబిడ్డలకు విషమిచ్చి, తాము కూడా చనిపోయే పరిస్థితి ఈనాడు కొన్ని ప్రాంతాలలో ఏర్పడింది. పోలీసు స్టేషన్ల ముందు, కోర్టులముందు వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. డ్రౌట్ ప్రోన్ ఏరియాస్‌లోని బోర్‌వెల్స్ ఎండిపోతున్నాయి. బావులు ఎండిపోయాయి. ఉన్న బోర్‌వెల్స్‌లో హ్యాండిల్‌తో కొడితే నీరు రావడం లేదు. లోతుగా వున్న బోర్‌వెల్స్ నుండి నీరు తీసుకుందామంటే కరెంట్ వుండదు. అనేక గ్రామాలలో కరెంట్ పోతే మంచినీరు కూడా దొరకని పరిస్థితి వుంది. మనుషులు మంచినీరు ఎక్కడ వుంటే అక్కడికి చెంబో, బిందో తీసుకువెళ్లి మంచినీరు త్రాగే పరిస్థితి వుంది. పశువులకు నీరు త్రాగించే పరిస్థితి లేని గ్రామాలు నేడు అనేకం వున్నాయి. పశువులకు త్రాగడానికి నీరు, మేయడానికి గడ్డి లేనందున రైతులు పశువులను కబేళాలకు అమ్ముతున్నారు. రైతుల పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మొన్న ఒక్క రోజు హైదరాబాదు సిటీలో కరెంట్ 24 గంటలు లేకపోతే, కరెంట్ లేదు, మంచినీరు లేవు ఏమి చేయాలి అని ప్రజలు బాధతో చర్చించుకోవడం జరిగింది. హైదరాబాదులో కరెంట్ లేకపోతే కొందరైనా జనరేటర్ పెట్టుకుంటారు. త్రాగడానికి కొంటే మంచినీరు దొరుకుతుంది. గ్రామాల్లో ఆ రకమైన పరిస్థితి లేదనే విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఈనాడు రిజర్వాయర్స్‌లో నీరు లేదు. చాలచెరువులు నీరు లేక ఎండిపోయాయి. వేసిన పంట అంతా ఎండిపోతోంది. అటువంటి పరిస్థితుల్లో మనం కరువు మండలాలను, కరువు జిల్లాలను డిక్లేర్ చేశాము. కరువు జిల్లాలను డిక్లేర్ చేయడంలో, డిక్లేర్ చేసిన జిల్లాలను ఆదుకోవడంలో కూడా కొంత రాజకీయం కనబడుతోంది. గతంలో వున్న కరువు మ్యాన్యువల్‌ను రివైజ్ చేయడం జరిగింది. దాని ప్రకారం కరువు మ్యాన్యువల్‌ను అమలుపర్చవలసిందిగా కోరుతున్నాను. కానీ ఆరకంగా కాకుండా, కేవలం రాజకీయోద్దేశాలతో అమలుచేయడం జరుగుతోంది. నేడు ప్రతి జిల్లాకు కరువు నిధిగా కోటిన్నర రూపాయలు యిచ్చారు. ఏ జిల్లా అవసరం ఎంత, వెనుకబడిన జిల్లాల అవసరాలు ఏమిటి, ఏజిల్లాకు ఎంత అవసరమనేది అధికారులు స్టాటిస్టిక్స్ యిచ్చారు. ఎక్కడ కరువు ఎంత వుందో, బోర్‌వెల్స్ ఎక్కడెక్కడ ఎన్ని ఎండిపోయాయో, ఎక్కడెక్కడ ఎంతమేరకు పంట వేయలేదో, పని దినాలు ఎంత తగ్గిపోయాయో, ప్రభుత్వం యిచ్చిన స్టాటిస్టిక్స్‌లోనే వుంది. అటువంటి జిల్లాలకు ప్రయారిటీ యివ్వకుండా, అన్నిటినీ ఒకే గాటిన కట్టి కోటిన్నర రూపాయల చొప్పున యివ్వడం అనేది విచక్షణ చూపడంతప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం లేటెస్ట్‌గా ఎమెండ్ చేసిన డ్రౌట్ మ్యాన్యువల్‌ను అమలుపర్చాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇచ్చిన నిధులు సక్రమంగా ఖర్చవుతున్నాయా, లేదా అనే అంశానికి సంబంధించి డిస్ట్రిక్ట్ లెవెల్‌లో, మండల్ లెవెల్‌లో ఆల్ పార్టీ మీటింగ్స్ పెట్టాలని మేము ప్రతిపాదిస్తే సరేనని ప్రభుత్వం అన్నా ఎక్కడా ఆ రకంగా జరగడం లేదు. కరువు జిల్లాలైన మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మొదలైన జిల్లాలలో తినడానికి తిండి లేక దొంగలు తయారయ్యారు. వారికి వేరే అవకాశాలు లేక దొంగతనాలకు దిగుతున్నారంటే సమస్య ఎంత సివియర్‌గా వుందో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఈనాడు రిజర్వాయర్స్‌లో నీరు లేదు. చాలచెరువులు నీరు లేక ఎండిపోయాయి. వేసిన పంట అంతా ఎండిపోతోంది. అటువంటి పరిస్థితుల్లో మనం కరువు మండలాలను, కరువు జిల్లాలను డిక్లేర్ చేశాము. కరువు జిల్లాలను డిక్లేర్ చేయడంలో, డిక్లేర్ చేసిన జిల్లాలను ఆదుకోవడంలో కూడా కొంత రాజకీయం కనబడుతోంది. గతంలో వున్న కరువు మ్యాన్యువల్‌ను రివైజ్ చేయడం జరిగింది. దాని ప్రకారం కరువు మ్యాన్యువల్‌ను అమలుపర్చవలసిందిగా కోరుతున్నాను. కానీ ఆరకంగా కాకుండా, కేవలం రాజకీయోద్దేశాలతో అమలుచేయడం జరుగుతోంది. నేడు ప్రతి జిల్లాకు కరువు నిధిగా కోటిన్నర రూపాయలు యిచ్చారు. ఏ జిల్లా అవసరం ఎంత, వెనుకబడిన జిల్లాల అవసరాలు ఏమిటి, ఏజిల్లాకు ఎంత అవసరమనేది అధికారులు స్టాటిస్టిక్స్ యిచ్చారు.

ఎక్కడ కరువు ఎంత వుందో, బోర్‌వెల్స్ ఎక్కడెక్కడ ఎన్ని ఎండిపోయాయో, ఎక్కడెక్కడ ఎంతమేరకు పంట వేయలేదో, పని దినాలు ఎంత తగ్గిపోయాయో, ప్రభుత్వం యిచ్చిన స్టాటిస్టిక్స్‌లోనే వుంది. అటువంటి జిల్లాలకు ప్రయారిటీ యివ్వకుండా, అన్నిటినీ ఒకే గాటిన కట్టి కోటిన్నర రూపాయల చొప్పున యివ్వడం అనేది విచక్షణ చూపడంతప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం లేటెస్ట్‌గా ఎమెండ్ చేసిన డ్రౌట్ మ్యాన్యువల్‌ను అమలుపర్చాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇచ్చిన నిధులు సక్రమంగా ఖర్చవుతున్నాయా, లేదా అనే అంశానికి సంబంధించి డిస్ట్రిక్ట్ లెవెల్‌లో, మండల్ లెవెల్‌లో ఆల్ పార్టీ మీటింగ్స్ పెట్టాలని మేము ప్రతిపాదిస్తే సరేనని ప్రభుత్వం అన్నా ఎక్కడా ఆ రకంగా జరగడం లేదు. కరువు జిల్లాలైన మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మొదలైన జిల్లాలలో తినడానికి తిండి లేక దొంగలు తయారయ్యారు. వారికి వేరే అవకాశాలు లేక దొంగతనాలకు దిగుతున్నారంటే సమస్య ఎంత సివియర్‌గా వుందో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో విత్తనాలను సబ్సిడీకి యిస్తున్నామని చెబుతున్నారు. మీరు ఇచ్చే విత్తనాలు యింకా క్రింది స్థాయికి, అంటే గ్రామ స్థాయికి చేరలేదు. ఈరోజు వరకు కొన్ని జిల్లాలలో ఈ విత్తనాలు రాలేదని తెలియజేస్తున్నాను. ఇక్కడి నుండి మాత్రం వస్తున్నాయి అని చెబుతున్నారు. కొన్ని స్థలాలలో రాలేదు. వచ్చిన స్థలాలలో విత్తనాలలో నాణ్యత లేదు. రైతులు బస్సులకు పెట్టుకునే కిరాయి సబ్సిడీని మించి పోతోంది. రైతులకు సక్రమంగా, సరియగు ధరకు వారి గ్రామాలకు చేరే పద్ధతుల్లో మనం సరఫరా చేయకపోతే ఏ స్కీమ్ను పెట్టినా , ఎంత డబ్బు కేటాయించినా, మధ్యదళారులు మింగుతారే తప్ప రైతులకు చేరవని మనవి చేస్తున్నాను.

మ. 12.20

అదే రకంగా రైతులకు విత్తనాలను ఇచ్చేటప్పుడు వారి వద్ద పాస్ బుక్స్ ఉన్నాయా లేదా, పహాణిలో మీ పేరు ఉందా లేదా అని అడుగుతున్నారు. కొంత మంది రైతులు ప్రభుత్వ భూమిని దున్నుకొంటున్నారు. బోర్లు వేసుకొన్నారు. ఎలక్ట్రిసిటీ తీసుకొన్నారు. అటువంటి వారి దగ్గర పాస్‌బుక్స్ ఉండవు. కాబట్టి వారికి విత్తనాలు ఇవ్వమని చెప్పి అధికారులంటున్నారు. ఆ విధంగా పేదలయితే ఎవరయితో ఉన్నారో, హరిజన, గిరిజనులు ఎవరయితే ఉన్నారో ప్రభుత్వ భూములను దున్నుకొంటూ ఎవరయితే జీవిస్తున్నరో వారికి అన్యాయం చేసినవారమవుతాం కాని, మనం న్యాయం చేసిన వాళ్లం కామని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఎప్పుడు కరువు వచ్చినా గాని కేంద్రప్రభుత్వం మాకు నిధులివ్వడం లేదని అంటుంటారు. 850 కోట్ల రూ.లను మేము అడిగినా ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని అనేక సందర్భాల్లో ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ ఉన్నది. కాని, ఇ క్కడ ప్రభుత్వంలో ఉన్న వారికి అందరికీ తెలుసు కేంద్రంలో ఏ రకంగా సిస్టమైజ్ చేశారో. ఇంతకుమునుపు ఎప్పుడైనా కరవు వచ్చిదంటే, మనం అప్లికేషన్ పెట్టుకోవాలి, దాని తరువాత కేంద్ర బృందం వచ్చి ఇన్‌స్పెక్షన్ చేయాలి, ఆ తరువాత వారు తమ రిపోర్టును కేంద్రానికి ఇచ్చిన తరువాత నిధులిచ్చేవారు. ఇప్పుడు ఆ విధంగా లేదు. టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఇటువంటి కరవు వచ్చినపుడు ఎదుర్కోవడానికి కొంత మొత్తాన్ని పెడితే, కరవు వచ్చినపుడు ఆ డబ్బును వాడుకోవచ్చునని చెప్పడం జరిగింది. మన రాష్ట్రానికి నేషనల్ కెలామిటీ రిలీఫ్ ఫండ్ క్రింద 208 కోట్ల రూ.లు కేటాయించిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఇందులో 75 శాతం కేంద్ర ప్రభుత్వం నిధుల్ని సమకూరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం సమకూర్చాలి. కాబట్టి ఆ 25 శాతం మ్యాచింగ్ గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందా అని అడుగుతున్నాను. అసలు ఆ 208 కోట్ల రూ.లు విడుదల చేయవలసిందిగా మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడిగిందా? కేంద్రం మాత్రం ఈ 208 కోట్ల రూ.లే కాకుండా, అవ సరమయితే ఇంకా కావాలంటే కరవు తీవ్రతను బట్టి కేటాయిస్తామని కూడ కేంద్రం హామీ ఇచ్చింది. అవ సరమయితే మళ్లీ ఎక్స్‌పర్ట్స్‌ను పంపించి, వారి రిపోర్టు వచ్చిన తరువాత నేషనల్ కెలామిటీ ఫండ్ రిలీఫ్ క్రింద రాష్ట్రాన్ని కరవు ప్రాంతంగా డిక్లేర్ చేసి

నిధులు మంజూరు చేయడానికి అవ కాశం ఉంది. ఇది చాల రేర్‌గా జరుగుతుంది. ఈవిషయం మీకు తెలియదా అని అడుగుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం లక్ష టన్నుల బియ్యం కావాలంటే, కేంద్రం లక్షన్నర టన్నుల వరకు బియ్యాన్ని రిలీజ్ చేసిందన్నారు. కాని ఇప్పటికే మూడు లక్షల టన్నుల బియ్యాన్ని రిలీజ్ చేశారు. మన వాళ్లు ఆరు లక్షల టన్నుల బియ్యం అడిగారు. ఇంకా కావాలంటే ఇప్పుడు ఇచ్చిన మూడు లక్షల టన్నుల బియ్యాన్ని సెప్టెంబరు వరకు ఖర్చు పెట్టండి, ఆ తరువాత ఇంకా కావాలంటే ఇస్తామని కేంద్రం చెప్పింది. అయితే ఈ బియ్యాన్ని కేంద్రం ఉచితంగా ఇస్తున్నదా లేకపోతే మీ దగ్గం నుండి డబ్బు తీసుకుని ఇస్తామని కేంద్రం చెప్పిందా అనే విషయాన్ని కూడ మీరు ప్రజలకు తెలియచెప్పాలి. అనేక సందర్భాల్లో మన రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకొంటున్నా, ఆ విషయాలేవీ చెప్పకపోవడం సరైన పద్ధతి కాదు . ఈనాడు కేంద్రం ఇచ్చే బియ్యాన్ని కిలో పది రూ.లు పెట్టి కొంటే, 300 కోట్ల రూ.లు అవుతుంది. అంటే ఆ మొత్తం కేంద్రం ఇచ్చినట్లు అవుతుంది . లేదా ప్రొక్యూర్‌మెంట్ ప్రైజ్‌కు కొన్నా, అంటే కిలో ఏడెనిమిది రూ.లు పెట్టి కొన్నా, 240 కోట్ల రూ.లు అవుతుంది. మరి ఆ డబ్బు కేంద్రం రాష్ట్రానికి ఇచ్చినట్లు కాదా అని అడుగుతున్నాను. సెప్టెంబరు తరువాత కూడ సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు చెప్పడం జరిగింది. అవ సరమయితే, నేను కూడ మీతో వస్తాను, తప్పకుండా ఇప్పిస్తాను అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

208 కోట్ల రూ.లకు సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన మ్యాచింగ్ గ్రాంట్ క్రింద నిధులు ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే, ఇఏఎస్, జె.జె.ఎస్.వై., ఫారెస్టు కన్సర్వేషన్, వాటర్‌షెడ్ పథకాల క్రింద కేంద్రం ఇచ్చే నిధులను మ్యాచింగ్ గ్రాంట్ క్రింద ఉపయోగించుకోండి, మేము ఇస్తామని కూడ కేంద్రం చెప్పింది. అటువంటప్పుడు ఇంకా మీకు ఇబ్బంది ఏమిటి? 208 కోట్ల రూ.లను తీసుకోవడానికి అభ్యంతరం ఏమిటి అని నేను ఈ సందర్భంగా అడగదలచుకున్నాను. ఈ రోజున 5 కిలోలు కాదు పది కిలోలు కావాలని అడుగుతున్నారు. దాని గురించి కూడ పాజిటివ్‌గా ఆలోచిస్తామని కేంద్రప్రభుత్వం చెప్పడం జరిగింది... ..
..

శ్రీ కడియం శ్రీహరి :- ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి మాట్లాడుతున్నారు. . .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- కేంద్రం రాష్ట్రాన్నికి సహాయం చేయడం లేదని మీరే పేపర్లో ప్రకటనలిస్తున్నారు. వాస్తవానికి కేంద్రం మూడు లక్షల టన్నుల వరకు బియ్యాన్ని రిలీజ్ చేసినా, అంతకంటే తక్కువుగా రాష్ట్రం లిఫ్ట్ చేసిందని వారు చెపుతున్నారు. అధ్యక్షా, బియ్యం ఎంత లిఫ్ట్ చేసినా, 50 పర్సెంట్ మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ ఏదయితే ఉందో , ఫైనాన్షియల్ కాంట్రిబ్యూషన్ ఏదయితే ఉందో, దానిని రాష్ట్ర ప్రభుత్వ నిధుల్లో నుండి ఖర్చు పెట్టాలి. కాబట్టి మీరు మీ యొక్క రెస్పాన్సిబిలిటీని పూర్తి చేయకుండా కేంద్రం ఇవ్వడం లేదని చెప్పడం సరైనది కాదు. మీరు అడిగిన దానిని ఇవ్వడానికి కేంద్రంగా సిద్ధంగా ఉందని చెప్పి ఎను మనవి చేస్తున్నాను. దయచేసి దీనిని రాజకీయం చేయకండి. ప్రజల్ని ఇబ్బంది పెట్టకండి అని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, కరవు విషయంలో కేంద్రం ఇచ్చే నిధుల గురించి రాజకీయం చేయవద్దని కోరుకుంటున్నాను. పది కిలోల బియ్యం కావాలంటే పది కిలోలు అడుగుదాం . కాని నార్మ్స్ ప్రకారం మన కమిట్‌మెంట్ ఏదయితే ఉందో దానిని ఫుల్‌ఫిల్ చేయాలని చెప్పి ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. మీరు అడిగిన వెంటనే కేంద్రం వారం రోజుల్లో బియ్యాన్ని రిలీజ్ చేసిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. అయితే ఆ విధంగా వచ్చిన బియ్యాన్ని మనం ఎప్పుడు లిఫ్ట్ చేశాం, ఎప్పుడు మనం తీసుకొని వచ్చాం, లిఫ్ట్ చేయకపోతే, అందుకు గల కారణాలేమిటో కూడ మనం ఒకసారి ఆలోచించవలసిన అవ సరం ఉందని కోరుతున్నాను. ఈ రోజున మనకు కంటింజెన్సీ ప్లాన్ అంటూ లేకపోవడం వల్ల కరవు వచ్చినపుడు దానిని ఏ

విధంగా ఎదుర్కోవాలి, ఎటువంటి స్కీమ్స్ తీసుకోవాలో తెలియడం లేదు. దాని వల్లనే కేంద్రం ప్రవేశపెట్టిన పనికి ఆహార పథకాన్ని మనం సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇదే కాదు, రేపు అక్టోబరు 1వ తేదీ నుండి ఎవరు పని అడిగినా వారికి పనిని కల్పించే విధంగా కేంద్రం సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన ప్రవేశపెట్టబోతున్నది. దానిని మనం పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి . దాని ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో కూలి పని చేసుకొని బ్రతికే వారికి పని కల్పించనవారమవుతాం అని ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను.

పేపర్‌లో న్యూస్ వచ్చింది--ఇఎస్ క్రింద 100 కోట్ల రూ.లు ఉన్నట్లు , అవి ఖర్చు కానట్లు . అదే విధంగా వేరే పద్దు క్రింద ఉన్న 218 కోట్ల రూ.లు కూడ లాస్ట్ టైమ్ ఖర్చు కాలేదని వ్రాయడం జరిగింది. దాని గురించి ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన నివేదికలో చెప్పలేదు. తరువాత ప్రభుత్వం ఇచ్చే రిప్లయ్‌లో దాని గురించి నిధులు ఎందుకు ఖర్చుకాలేదో చెప్పగలరని ఆశిస్తున్నాను. పనికి ఆహార పథకం విషయంలో మనం ఒక కాన్సెప్ట్‌తో, ఒక పథకం ప్రకారం ఎప్పటికప్పుడు ఆలోచించి శాశ్వత చర్యలు చేపట్టాలి. టె ం పరరీ పనులు ఏమిటి, పర్మినెంట్ పనులేమిటో ఆలోచించి, ఆ దిశగా చర్యలు తీసుకుని, ఇప్పుడు ఉన్న సమస్యల్ని అధిగమించాలి. ఈ రాష్ట్రం దుర్భిక్ష ప్రాంతంగా మారకుండా ఉండాలంటే ఏ రకమైన పనుల్ని మనం టేకప్ చేయాలో మనం ఆలోచన చేయాలని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను .
మ.12.30

ఈరోజు మనం తీసుకున్న పనులు, ఈ ''పనికి ఆహారం'' పథకం ఎవరికి అప్పజెబుతున్నాం? జిల్లా కలెక్టర్లకు అప్పజెబుతున్నాం. ఆయన ఇప్పటికే సవాలక్ష పనులతో ఉన్నాడు. దానికి తోడు రూ.2 లక్షలకు ఎక్కువ కాకుండా చిన్న చిన్న పనులు మానిటర్ చేయాలంటే ఆయనకున్న పని వత్తిడి దృష్ట్యా పాసిబిలిటీ లేదు. దానికి మనం ఆల్టర్నేట్ ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

మొన్న పేపర్లో చూశాం. మా వద్ద కూడా సమాచారం ఉంది. ఈ '' పనికి ఆహారం'' పథకానికి సెప్టెంబరు లోగా ఖర్చు చేయాలి. ఖర్చు చేస్తే ఇంకా ఎక్కువ నిధులు వస్తాయని తెలిసినప్పటికీ గైడ్‌లైన్సు ప్రోపర్‌గా క్రిందివారికి మన ప్రభుత్వం పంపించలేకపోయింది. అధ్యక్షా, ఈ రోజు గ్రామాలలో పనులు త్వరగా కావాలని యంత్రాలు పెడుతున్నాం. ఎక్కువ యుటిలైజ్ చేసుకుంటున్నాం. కాని ఈ పరిస్థితులలో గ్రామాలలో ఉండే వారికి పని కల్పించే పద్ధతిలో టెంపరరీగా యంత్రాలను నిషేధించి, గ్రామీణ రైతు కూలీలకు పని కల్పించి ప్లాన్ చేయాలి. '' లాకాఫ్ ప్లానింగ్'' వల్ల ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు. మేము కూడా మా పార్టీ తరపున సహకరిస్తాము. కేంద్రం నుంచి ఇచ్చిన సహకారాన్ని, బియ్యాన్ని ఖర్చు చేయాలని కోరుతున్నాను. ఇంకా 3 లక్షల టన్నులు అంటే ఇంకా రూ.210 కోట్ల విలువైన బియ్యం రావడానికి సిద్ధంగా ఉంది. అయితే ముందుగా మన వద్ద ఉన్న బియ్యం వెంటనే లిఫ్ట్ చేసి, ఖర్చు చేయాలని మనవి చేస్తున్నాను. మనం ఇంప్రోపర్ ప్లానింగు వల్ల ''ఫోర్‌సైట్'' లేకపోవడం వల్ల పనులు చేపట్టలేకపోతున్నాం. సద్వినియోగం చేయలేకపోతున్నాం.

ఈ రోజు విజన్ 2020 అంటున్నాం. 2020 గురించి మాట్లాడుకుంటూ 2001లో కరవు వస్తే ఏ రకంగా ఎదుర్కోవాలో, గ్రామాలలో ఆ సమస్యను ఏ రకంగా పరిష్కరించాలనే ఆలోచన చేయలేకపోతే విజన్ 2020 అనే దానికి అర్థం లేకుండా పోతుంది. ఆ దృష్టితో టెంపరరీగా ప్లాన్సు, పెర్మనెంటు ప్లాన్సు సైమల్టేనియస్‌గా ఆలోచన చేయాలి.

ప్రభుత్వం పరుగెత్తే దానిని ఆపి, స్థిమితంగా ఆలోచన చేసి, ఆచరణాత్మకమైన ప్రణాళికలను రూపొందించాలి. దాని కొరకు రిసోర్సెస్ డెవలప్ చేయాలి, పెంచుకోవాలి. దాని అర్థం మా రెస్పాన్సిబిలిటీస్ మేము పక్కకు వదిలిపెట్టేస్తామని కాదు. మా తరపున అన్ని రకాలుగా సహకారం ఇస్తాము. ఈ రోజు మన రాష్ట్రానికి పెర్మనెంటుగా డ్రాట్ లేకుండా ఉండాలంటే మనకు రెండు నదులు ఉన్నాయి. ఈ రెండు నదుల మధ్య మనం ఉన్నాం. ఒక వైపు కృష్ణా నీటిని ప్రతి చుక్కనూ వాడుకోకుండా, పైన ఉన్న

రాష్ట్రాల నుంచి నీరు రాక వారితో పేచీ పడుతూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. రెండవ వైపు, మొన్న మంత్రి గారు చెప్పినట్లు, ముఖ్యమంత్రి గారు డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ తిరిగి వచ్చి, ఇక్కడ ఉండే గోదావరి నదిలో వరదలు వస్తే ఎట్లా కంట్రోల్ చేయాలనే ఆలోచన చేశారని పేపర్లో చూశాం. ఒక వైపు కరువు, రెండో వైపు గోదావరిలో అనేక వందల టిఎంసిల నీరు ప్రతి సంవత్సరం సముద్రం పాలు కావడం. మా బీజేపీ తరపున అనేకసార్లు ఈ శాసనసభలో కూడా చెప్పడం జరిగింది. పాద యాత్రలు చేశాం, ఊరూరా తిరిగాం. ప్రభుత్వం గోదావరి అథారిటీ వేసింది. దేవాదుల వద్ద గోదావరి మీద లిఫ్ట్ స్కీము వేశారు. ఈయొక్క లిఫ్ట్ స్కీము ఎంతవరకూ వచ్చింది? ఏమయింది? సైమల్టేనియస్‌గా మిగతా వాటర్ సద్వినియోగం చేసుకోవడం కొరకు కూడా ప్లాను చేపట్టాలి. ఆ రకంగా కూడా ఆలోచన చేసి, గోదావరి మీద వాటర్ పూర్తిగా సద్వినియోగం చేసుకున్నపుడే ఈ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. అన్నపూర్ణ అవుతుంది.

సాధారణంగా శరీరానికి దెబ్బ తగిలితే పెయిన్ కిల్లర్ ఇస్తాం. అది పెర్మనెంటు కాదు. దానికి మూలమైన మందుతో వైద్యం చేయాలి. ప్రభుత్వం రిలీఫ్ వర్క్స్ అనే పెయిన్ కిల్లర్‌తో పెర్మనెంటుగా రాష్ట్రం యొక్క సమస్యలు సాల్వ్ చేయాలంటే కాదు. పెర్మనెంటు సొల్యూషన్ తీసుకురావాలంటే ఈ రాష్ట్రంలో ఉండే నదులలో ప్రతి నీటి బొట్టునూ సముద్రంలో కలవకుండా కాపాడుకుంటూ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, కరువు వచ్చినపుడల్లా ప్రతివారూ ఇటువైపు వారూ, అటువైపు వారూ కూడా రాజకీయం చేయాలని చూస్తారు. వరదలు వచ్చినా, కరువు వచ్చినా, ఏది వచ్చినా కేంద్రం వైపే చూస్తారు. మా ప్రభుత్వం ఉందని మేము చెప్పడం లేదు. ఈ రోజు ఏ రాష్ట్రమైనా ''సెల్ఫ్ సఫీషియెంట్'' గా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆలోచన చేయాలి. రిసోర్సెస్ మనకున్నాయి. భూగర్భ జలాలున్నాయి. గనులున్నాయి. అడవులున్నాయి. కష్టపడే రైతులున్నారు. కార్మికులున్నారు. అన్నింటినీ మనం సద్వినియోగం చేసుకుని సెల్ఫ్ సఫీషియెంట్ కావడానికి కావలసిన పనులు ఆ దిశలో చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తాత్కాలికమైన ఉపశమనాలు సరిపోవు. శాశ్వతమైన చర్యలు కావాలి. ఇప్పటికైనా మించిపోయింది లేదు. అందరినీ కాన్ఫిడెన్సులోకి తీసుకుని, అందరి సలహాలూ తీసుకుని, పాజిటివ్‌గా ఆలోచించాలని, కరెక్టుగా యాక్టు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. పార్టీలకు అతీతంగా పనిచేసి ప్రజలకు మేలు చేసే పనులు మనం చేయాలని కోరుతున్నాను. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం, అధికార పార్టీ మానసికంగా సిద్ధం కావాలని, ఆ రోజు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మనవి చేసుకుంటూ, ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారికి విత్తనాలు సక్రమంగా సరఫరా చేయాలని; బ్యాంకులలో లోన్స్ తీసుకున్న వాటిని రీషెడ్యూల్ చేయాలని; అలాగే ఎలక్ట్రిసిటీ బిల్సు వాయిదా వేయాలని; స్టూడెంట్సు యొక్క ఫీజ్ వాయిదా వేయాలని; ఇంకా భూమిశిస్తు, నీటి తీరువా వాయిదా వేసి గ్రామాలలో ఉండే రైతులకు కనీసం వర్షం నీరు లేకపోయినా భూమిలోని నీరు తీసుకుని వ్యవసాయం చేసుకోడానికి కరెంటు 9 గంటలపాటు కరెక్టుగా ఇచ్చి, ఇబ్బందులు లేకుండా చూడాలని మనవి చేసుకుంటూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. జై హింద్ . జై భారత్.

శ్రీ నోముల నరసింహయ్య– అధ్యక్షా, ఈరోజు కరవుకు సంబంధించి ఇప్పటికే పెద్దలు అనేక విషయాలు చెప్పారు. కరవు ప్రతి సంవత్సరం 1991 నుంచి ఇప్పటివరకూ వస్తూనే ఉంది. 1991-92లో 220 మండలాలలోను, 1992-93లో 176 మండలాల లోను, 1993-94లో 279 మండలాలలోను, 1994-95లో 383 మండలాలలోను వచ్చింది. ఈ సంవత్సరమైతే చెప్పడానికే వీలు లేకుండా దాదాపు అన్ని జిల్లాలలోనూ వచ్చింది.

మ . 12 .40

ప్రతిసారీ ఈ కరువు అనేది ఎప్పుడో సెప్టెంబరు తరువాత ఖరీఫ్ వచ్చిన తరువాత రెండవ సీజన్‌లో వచ్చేది . కానీ దురదృ ష్టం దానికి కూడా అభివృద్ధి పెరిగి వెల్ ఇన్ ఎడ్వాన్స్ వచ్చింది . కరువుకాలం అనే ప్రశ్న లేకుండా పోయింది . ఎప్పుడో

చెబుతుండేవారు కరువు ఎల్లకాలం ఉండదు . కాలం ఒక్కరోజు అవుతుంది, దానికి ఇబ్బంది పడవద్దు అని . కానీ కాలం అనేది లేకుండా పోయింది . దానితో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి . ఈ సంవత్సరం పరిస్థితి ఒకసారి పరిశీలించితే మొత్తం – గౌరవ ముఖ్యమంత్రిగారు సభలోనే వున్నారు ఈ విషయాలు వారికి బాగా తెలుసు . 68 . 17 లక్షల హెక్టార్లలో సాగు కావలసిన వరి, ముతకధాన్యం, పప్పుగింజలు, నూనెగింజలు గత సంవత్సరం 24 . 87 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగయింది . ఎంత దయనీయమయిన పరిస్థితిలోకి మన సాగు నెట్టబడిందో దీనిని బట్టి తెలుస్తున్నది . సాగులేకపోతే ఏముంది ? కరువు . రాష్ట్రమంతా విలయతాండవం చేస్తున్న కరువు గురించి ఇప్పుడు మనం అనేక విషయాలు చెప్పుకున్నాము . ప్రత్యేకించి తెలంగాణా జిల్లాలు, రాయలసీమ, వెనుకబడిన ప్రాంతాలు, ఉత్తరాంధ్ర అని కాకుండా అంతటా వచ్చింది కాబట్టి నల్గొండ జిల్లాకు సంబంధించి తమరిద్వారా ప్రభుత్వదృష్టికి తేదలచింది, మంచినీటి గురించి మైళ్లకొద్దీ వెళ్లవలసిన గ్రామాలు కొన్ని వున్నాయి . వాటిని ఐడెంటిఫై చేశాము గానీ పరిష్కారం కనుగొనలేదు . పశువుల మేతకు సంబంధించి నల్గొండ జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లా కూడా స్వయంగా తిరిగాము . ఇతర జిల్లాల గురించి పూర్తి సమాచారం తెలుసుకున్నాము . చాలా దారుణమైన పరిస్థితి ఉంది . ముఖ్యమంత్రిగారు గమనించవలసిన విషయం ఏమిటంటే, రంగారెడ్డి జిల్లాలోని లోయపల్లి, శివన్న గూడెం, ఖుదా బక్షీపేట వీటిని నైజాం కాలంలో తెలంగాణాలోని అమెరికా అన్నారు . ఇప్పుడు నీళ్లు లేవు, 200 అడుగులు వేసినా చుక్క నీరు బయటకు రాని పరిస్థితి వుంది . గడ్డి కొనుగోలు చేయడానికి రైతులు వెళితే గడ్డి రు 1000 అయితే రవాణా చార్జీలు రు 3000 అయిన పరిస్థితి ఉంది . ఈ విషయం జడ్ పి మీటింగుల్లో, డిడిఆర్సి మీటింగుల్లో కూడా చెప్పాము . మంత్రులను వ్యక్తిగతంగా కలిసినప్పుడు చెప్పాము . గతంలో కరువు వస్తే పశుగ్రాసానికి కావలసిన గడ్డి రవాణా ఖర్చులు రైతులకు ఇచ్చేవారు . వైంటనే ఇస్తే ఉపయోగం ఉంటుంది . మనం పశువుల మేతకు ఉపయోగపడే విత్తనాలు ఇస్తే, ఎప్పుడు పెరిగి పెద్దవి అయితే అప్పుడు వాటిని కోసి వేసుకుంటాము ? అయ్యా, దాహం వేస్తుందని ప్రభుత్వాన్ని అడిగితే , రెండు గడ్డపారలు ఇస్తాము, బావి త్రవ్వుకుని నీరు త్రాగండి అన్నట్లుగా వుంది . కొంత సహృదయంతో ఆలోచించండి . మీరు ఇచ్చిన ఇమీడియట్ రిలీఫ్ రైతాంగానికి చేరాలంటే ఇది పద్ధతి కాదు . దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది .

తెలంగాణా జిల్లాల్లో మరీ వెనుకబడిన జిల్లా మహబూబ్‌నగర్ . మా సిపి ఐ పార్టీ పక్షంగా ఒక గ్రామం చూశాము . ఎలుకచర్ల గ్రామంలో 8 వేల ఎకరాల సాగుభూమి ఉంటే 1000 ఎకరాల్లో సాగుచేశారు . అందులో 30 ఎకరాలు మాత్రమే చేతికి అందే దశలో ఉంది . ఇది వాస్తవం . దీనిని ఎగ్జాగరేట్ చేసి చెప్పే పరిస్థితి కాదు . ఈ విషయం ఒకసారి ఆలోచించండి, రైతాంగం పరిస్థితి ఎంత దయనీయగా ఉందో అర్థం అవుతుంది .

కర్నూలు, అనంతపూరు పరిస్థితి చెప్పడానికి వీలులేదు . కర్నూలు జిల్లాలో అంతో ఇంతో ఉపయోగం ఉంది . అనంతపూర్‌లో గొర్రెలు చనిపోతున్నాయి . చెట్ల పైన ఆకులు తినలేవు, మట్టి తినలేక పశువులు చనిపోతున్నాయి . ఆందోళనతో వున్న రైతాంగాన్ని ఆదుకోడానికి యుద్ధ ప్రాతిపదిక మీద, ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు సెలవచ్చినట్లుగా, కరువును గురించి ఇక్కడ చర్చించడం కాకుండా జిల్లాల్లో వుండి మనవంతు కర్తవ్యం ఏమిచేయాలో ఆలోచించాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో ఎటువంటి మెజర్స్ తీసుకుంటాము ? పశువులను రక్షించడానికి దాణా వేయలేము . దానికి డబ్బు ఇచ్చిన తీరు ఏ విధంగా ఉందో చూస్తే అర్థం అవుతుంది .

ఉత్తరాంధ్ర పరిస్థితి చూస్తే శ్రీకాకుళం కొండప్రాంతం . విశాఖపట్టణం విజయనగరం జిల్లాల్లో కరువు తాండవిస్తుంది . కరువు ఎవరినీ వదిలిపెట్టే పరిస్థితి లేదు . ఏదో వాళ్లు చేసుకున్నారు, పాలకపక్షం చేసిన నిర్వాకం . ఈ విషయం ఆలోచించాల్సిన అవసరం ఉంది . ఇది ఆలోచించడంలో కొంత మరొకరకంగా వక్రబుద్ధితో ఆలోచిస్తున్న పరిస్థితి ప్రభుత్వం వైపు నుండి ఉంది . ఎవరో చేసింది కాదు, పాలకపక్షం నిర్లక్ష్యంతో చేసిందని చెప్పవచ్చు . ఏదయినా ఇప్పుడున్న

పరిస్థితిలో కరువుకు సంబంధించి ఇది పోవడానికి జలయజ్ఞం చేస్తే నీరు వస్తుంది కాదని అనలేము . ఎప్పుడో వర్షం వచ్చినపుడు నీరు రావడం ఆశించిందే కదా ? అదే రకంగా డిపిఏపి పథకాలు అనంతపూర్ జిల్లాలో నాకు తెలిసినంతవరకు 20 సంవత్సరాల నుండి అమలుచేస్తున్నారు . దేవరకొండ తాలుకాలో కూడా అమలుచేస్తున్నారు . ప్రత్యేకించి వర్షం పడేప్పుడు నీరు నిల్వ చేసుకుంటే మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది . అంతేగానీ నీళ్లు లేకుండా ఇది సాధ్యపడదు . ఇది శాస్త్రీయమైన ఆలోచన కాదు . ఇంతకుముందు శాస్త్రం అభివృద్ధి లోకి రాగానే – పెద్దలు ముఖ్యమంత్రిగారు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారు . ప్రతిబావి దగ్గర ఏదో ఒక కుంట వుంటుంది . దానికి నీళ్లు వస్తే రైతాంగం బావుల్లోకి నీళ్లు దిగుతాయి . ఆ రకంగా కుంటలు, చెరువులు అప్పటి నుండి త్రవ్వుకున్నారు . కొత్తగా చూస్తే ఏమీ కనిపంచడంలేదు . మనకంటే ముందున్న బ్రిటిష్ పాలకులు కూడా అనేక రకాలుగా నివారణోపాయాలు ఆలోచించి 1850 నుండి 57 వరకు చరిత్ర వెనుకకు తీసిచూస్తే ఆ జిల్లాల్లో జనాభా గణనీయంగా తగ్గిపోయింది కారణం ఏమిటని పరిశీలించినపుడు వరదల వల్ల ప్రజలు కొట్టుకుపోగా, కరువు వున్నచోట తిండిలేక చనిపోవడం జరిగిందని గమనించిన ఆ ప్రభుత్వం పరాయి పాలకులయినా వెంటనే సర్ ఆర్థర్ కాటన్ దొర, ఇంజనీరు, సైనికుడు వెళ్లి సర్వే చేసి కృష్ణా బ్యారేజి, ధవళేశ్వరం బ్యారేజి కట్టడం వలన 150 సంవత్సరాల దాకా ఈ సంవత్సరం మినహాయించి కరువు వచ్చిన దాఖలా లేదు . అది బ్రిటిష్ కాలంలో జరిగింది . ఇప్పుడు శాస్త్రం పెరిగింది . వనరులు ఉన్నాయి . సహజ వనరులు వాడడానికి అన్నిరకాల హంగులు వున్నాయి . గౌరవ ముఖ్యమంత్రిగారికి అప్పు పుడుతుంది . ఇప్పటికి 27 వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చారు . ఇది కాక శివరాము కృష్ణయ్య గారు, హనుమంత రావుగారు కొంతమంది సాంకేతిక నిపుణులు గోదావరి జలాలు వాడడానికి అన్ని రకాల హంగులు ఉన్నాయి , దీని కోసం తక్షణమే లిఫ్టల ద్వారా నీరు అందించితే తెలంగాణా ప్రాంతం సశ్యశ్యామలం అవుతుందని చెప్పారు . దీనికోసం ప్రాధమికంగా పునాదిరాళ్లు వేయడం జరిగిదా పని ఏమీ జరగలేదు అనేది వాస్తవం . అందుకనే ఒక సంవత్సరం వస్తుంది, మరొక సంవత్సరం రాదు అనకుండా కరువు విలయతాండవం చేస్తున్న పరిస్థితి ఉంది . 1991 నుండి చూస్తే ప్రతి సంవత్సరం వస్తున్నది .

మ.12.50

దీనికి నివారణోపాయలను ఆలోచించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది అనేది వాస్తవం. ఏది ఏమైనా ఈ రోజు ఉన్న పరిస్థితులలో సహజ వనరుల విషయానికి వస్తే, నల్గొండ జిల్లాలో శ్రీరాం సాగర్ రెండవ దశకు 1996లో క్లియరెన్స్ వచ్చింది. దానికి సంబంధించి ఏమైనా పనులను మొదలు పెట్టారా అనేది చూస్తే, అది పేపర్స్ మీదనే భద్రంగా వుంది. అటూ, ఇటూ, జరగలేదు. ఇది మానవ వైఫల్యం కాదా? అదేమైనా ప్రకృతి వైపరీత్యమా? అదే విధంగా నల్గొండ జిల్లాలో వున్న మరొక వరద కాలువ పనులను సగం చేసి ప్రక్కన పెట్టారు. ఇప్పుడు స్వర్గీయ మాధవ రెడ్డిగారి జ్ఞాపకార్ధం మొదలు పెట్టిన కాలువను పూర్తి చేస్తే, 30, 40 గ్రామాలకు నీటి ఎద్దడి పోతుంది. ఫ్లోరిన్ అనే విషపు నీటి రాక్షసి తొలగిపోతుంది. దానికోసం ప్రయత్నం చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం.

అలాగే మొదలు పెట్టిన మధ్య తరహా ప్రాజక్టులను చూస్తే, ఉదహరణకు కడప జిల్లాలో వెనుగల్లు ప్రాజక్ట్‌ను రు.180.00 కోట్లతో ప్రారంభించారు. ఇంతవరకు దానికి అతీ లేదు, గతీ లేదు. అట్లాగే సుద్దవాగు ప్రాజక్ట్. ఈ రకంగా తెలంగాణా ప్రాంతాలకు సంబంధించి కాని, అనేక ఇతర వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి కాని, అనేక పునాది రాళ్లను వేసారు. ఇప్పుడు పని మొదలు పెట్టాలంటే, ఆ రాళ్లు ఎక్కడ వున్నాయో వెతుక్కోవలసిన పరిస్థితి వుంది. ఈ విషయాలను ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుందని కోరుతున్నాను. ప్రత్యేకంగా నేను ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే, కాలువలకు సంబంధించి మీరు క్లియరెన్స్ ఇస్తే, అన్ని రకాలుగా ఉపయోగం జరుగుతుంది.

24-5-1999 నాడు గోదావరి అథారిటీస్ ఛైర్మన్‌గారు కొన్ని కాలిక్యులేషన్స్ ఇచ్చారు. వారు వాస్తవాలను చెప్పారు. 5 సంవత్సరాల వరకు రు.3000.00 కోట్లతో 9.00 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇస్తామని చెప్పారు. అలాగే కేంద్ర సహాయంతో ఇంకొక రు.11,000.00 కోట్లతో మరొక 22.00 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇస్తామని అన్నారు. అది ఎప్పుడిస్తారో ఏమో కాని, 1963లో మొదలు పెట్టిన శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి 18.00 లక్షల ఎకరాలకు నీరు అందించవలసి వుండగా, 5.00 లక్షల ఎకరాలను అది దాటలేదు. దీని విషయంలో ఏమి చెయ్యాలనేది ఆలోచన చేయాలని కోరుతున్నాను. అలాగే దేవదుల ప్రాజక్ట్ మొదలు పెట్టారు. దానికి రావలసిన క్లియరెన్స్ ఆలస్యంగా వచ్చింది. దానిని పూర్తి చేయడానికి డబ్బు ఎంత ఖర్చు పెట్టాలి, ఎక్కడ నుంచి నిధులను సమీకరించాలి అనేదానికి ఇంత వరకు ఒక ప్లాన్ లేని పరిస్థితి వుంది. ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి.

ఎంతో ఘనంగా, ఆర్భాటంగా మీరు పునాది రాళ్లు వేసారు. దానిని మీరు పూర్తి చేస్తే, మీ పేరు చిరస్థాయిగా వుంటుంది. కాటన్ దొరను మనం ఇప్పటికీ తలుచుకుంటున్నాము కదా? 1996లోనే శంకుస్థాపన చేసి వున్న శ్రీరాంసాగర్ రెండవ దశ, శ్రీరాంసాగర్ వరద కాలువల విషయాన్ని కూడా ఆలోచించాలని గుర్తు చేస్తున్నాను. ప్రత్యేకించి కరువు అనేది దానంతట అది రావడం లేదు. కరువు అనేది ఒక ప్రకృతి వైపరీత్యమే. కాని, దానిని ఎదుర్కోవడంలో తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోవడమనేది పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మాత్రమే తప్ప మరొకటి కాదు. అన్ని వనరులూ వున్నప్పటికీ కూడా వాటిని మనం ఉపయోగించుకోలేకపోతున్నాము.

ఇక పనికి ఆహారం పథకం విషయానికి వద్దాం. గౌరవ మంత్రిగారు నోట్‌ను ఇంగ్లీషులో సర్క్యులేట్ చేసారు. తెలుగు మాత్రమే వచ్చిన వారికి దీనిని అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. తెలుగువాళ్లం కాబట్టి తెలుగులో వుంటే ఇంకా బాగుండేది. వేజ్ ఎంప్లాయ్‌మెంట్ క్రింద రు.2.00 కోట్లు ఇచ్చామని అంటున్నారు. ఈ జి.ఒ. 14-5-2001 నాడు వచ్చింది. ఇంకొక రు.30.00 కోట్లను విడుదల చేస్తూ, 3-8-2001 నాడు ఒక జి.ఒ. ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇతర సందర్భాలలో కూడా గుర్తు చేసాను. మనం ఇచ్చిన రిలీఫ్ కూపన్స్ మండలాలకు చేరిన మాట నిజం. కాని ఎవరైతే బాధకు గురవుతున్నారో, వారు పని చేయలేదు, అక్కడో, ఇక్కడో పని చేసిన వారి దగ్గరకు బియ్యానికి పోలేదు. మీరు జి.ఒ.ను గత నెలలో అంటే ఆగస్టు నెలలో ఇచ్చారు. కాని కరువు మాత్రం మనకు ప్రతి సంవత్సరమూ వస్తూనే వుంది. అది రెన్యువల్ చేసుకుంటోంది. మనం రిలీఫ్ మెజర్స్ ఆగస్టు నెలలో ఇచ్చామంటే, శీఘ్రగతిన పనులను మొదలు పెట్టామా, లేక ప్రజల పట్ల అప్రమత్తంగా వున్నామా లేదా అనేది తెలుస్తుంది. దయచేసి ఆ విషయాన్ని ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

ఇప్పుడున్న పరిస్థితులలో కూపన్ బియ్యం వెంటనే అందడం కోసం కలెక్టర్లను కాకుండా జిల్లా మంత్రులను ఇన్‌ఛార్జ్‌గా పెడతామని గౌరవ మంత్రిగారు అన్నట్లుగా తెలిసింది. వారికి ఇచ్చినా సరే. ప్రొక్లెయినర్లకు ఇచ్చే రేటును అసెస్ చేసి, ఎస్.ఎస్.ఆర్. రేట్ల క్రింద కూలీలకు ఇస్తున్నారు. ప్రత్యేకించి నేను తిరిగిన ప్రాంతాలను గురించి మీకు ఇంతకు ముందు కూడా చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఎస్.ఎస్.ఆర్. రేట్ల క్రింద ప్రొద్దున్న నుంచి రాత్రి వరకు పని చేసినా కూలీలకు మినిమమ్ వేజెస్ రావడం లేదు. కనీస వేతన చట్టాన్ని చేసింది మనమే. ఆ చట్టాన్ని అమలు చేయవలసింది కూడా మనమే. ఎస్.ఎస్.ఆర్. రేటుతో నిమిత్తం లేకుండా ఇది పూర్తి చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

పనికి ఆహారం పథకం గిట్టుబాటు కావడం లేదు. కూలీలు ఎట్లా వున్నారంటే, తెనాలి రామకృష్ణుడు తన పెంపుడు పిల్లికి బాగా కాచిన పాలను వేడిగా వుండగా పోసాడట. అవి త్రాగి మూతి కాలిన పిల్లి పాలను చూసిన వెంటనే పారిపోయే పరిస్థితికి వచ్చిందట. ప్రస్తుతం కూలీలకు కూడా అదే పరిస్థితి దాపురించింది. అందుచేత కూలీలకు అటువంటి పరిస్థితి రాకుండా ఖచ్చితంగా మినిమమ్ వేజ్‌ను అమలు చేయాలని కోరుతున్నాను. ఈ రోజున కేంద్ర ప్రభుత్వం మీ మద్దతుతో నిలబడి వుంది.

గతంలో కూడా మీరు కేంద్ర ప్రభుత్వానికి మద్దతునిచ్చినపుడు ఆంధ్ర ప్రదేశ్ కోసం అనేక రాయితీలను తెచ్చారు. ఆ చరిత్ర మీకుంది. నేను మిమ్మల్ని కోరేది ఒకటే. ఉచిత బియ్యాన్ని ఇవ్వలేమని కాకుండా ఒక విధంగా కాలిక్యులేట్ చేస్తే ఇవ్వడానికి వీలవుతుందని నేను భావిస్తున్నాను.

మనం ఖరీదు చేసే బియ్యం సివిల్ సప్లయ్స్‌కు రు.8.30 చొప్పున కొంటున్నాము. అదే బియ్యాన్ని భారత సర్కార్ బయట దేశాలకు రు.5.30లకు పంపుతోందని నేను అనుకొంటున్నాను. ఈ వేరియేషన్ సుమారు రు.291.00 కోట్లుకు వస్తుంది. ఈ బియ్యాన్ని అదే రేటుకు ఖరీదు చేసేటట్లయితే మనం ఈ రు.291.00 కోట్లతో అదనంగా 51.59 లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని ఖరీదు చేయడానికి వీలవుతుంది. మనకు కోటి రేషన్ కార్డులు వున్నాయి. ఒక్కొక్క కార్డుకు సుమారు 50 కిలోలను ఇవ్వగలము. ఇటువైపు నుంచి కూడా మనం ప్రయత్నం చేస్తే మన డబ్బును ఆదా చేసుకోడానికి అవకాశం వుంటుందని నేను అనుకుంటున్నాను.

ఇప్పుడున్న పరిస్థితులలో మనం ప్రతి నిత్యం చట్టసభకు సంబంధించిన విధాన నిర్ణయాలను అమలు చేసే విషయంలో, ఆ నిర్ణయాలను అమలు చేసే కార్యనిర్వాహక వర్గం ఎదుర్కొంటున్న కొద్దో గొప్పో ఫెయిల్యూర్లకు కోర్టులు షాక్‌లు ఇస్తున్న పరిస్థితి ఏర్పడుతోంది. నేను ఎందుకు చెబుతున్నానంటే, నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్ నీరు వుంది, వారికి మంచి నీరు ఇవ్వండని హైకోర్టు డైరక్షన్లు ఇవ్వవలసి వచ్చింది. అట్లాగే ఆకలి చావులకు సంబంధించి, గొడౌన్లలో బియ్యం మూలుగుతుండగా, ప్రజలు ఆకలి చావులకు గురవుతున్నారు, బియ్యం వుండగా వారు అలా ఆకలి చావులు చావడం సరియైంది కాదు, దీని మీద సరియైన చర్య తీసుకోమని సుప్రీం కోర్టు చెప్పవలసిన దురవస్థ మనకు వచ్చింది. మెడికల్ కాలేజి సీట్ల విషయంలో కాని, ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల విషయంలో కాని కేలిక్యులేషన్స్ సరిగా లేనపుడు ఒక ఉన్నత న్యాయ స్థానం వాటిని చూడవలసిన పరిస్థితి వస్తోంది. దానిని గురించి మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఆకలి చావులకు సంబంధించి ఒక విన్నపాన్ని ముఖ్యమంత్రిగారికి చేయవలసి వుంది. ప్రభుత్వం వైపు నుంచి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మ.1.00

మన రాష్ట్రంలో దాదాపు 65 లక్షల మంది వృద్ధులు ఉన్నారు. షుమారుగా 12,60,000 మందికి మనం పింఛను ఇస్తున్నాము. అది కేంద్ర ప్రభుత్వం నుండి కానివ్వండి, రాష్ట్ర ప్రభుత్వం నుండి కానివ్వండి మనం వారికి ఇస్తున్నాము. రు.75 చొప్పున మిగిలిన వారందరికి ఇవ్వడానికి మనం ప్రయత్నం చేస్తే నెలకు రు.3,50,00,000 పడుతుంది. సంవత్సరానికి దాదాపు 38 కోట్లు సరిపోతుంది. ఆకలిచావుల గురించి ప్రత్యేకించి సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు మందలించినా కూడా ఒక ఆలోచనకి రావలసిన అవసరం ఉందా లేదాఅనేది అడుగుతున్నాను. అందుకు ఆలోచించవలసిన అవసరం ఎంతయినా ఉంది. వ్యవసాయ కార్మికులు కోటి మంది ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు. అది పత్రికలలో వచ్చింది. ఏ కూలీకి రు.30కి తక్కువ ఇవ్వరాదు, ఇస్తే ఒప్పుకోముఅని అన్నారు. నిజమే. ఆ విధంగా వీరు ఇస్తే రోజుకు రు.30 కోట్ల రూపాయలు అవుతాయి. నెలకు చూసినట్లయితే రు.900 కోట్లు. ఇది సెప్టెంబరు నెల. జూలై వరకూ చూస్తే 9 మాసాలు ఈ కరువు మిగిలి ఉంటుంది. ఈ కరువు నుండి వారిని ఆదుకోవడం కోసం ప్రాజెక్టులకు సంబంధించిన వాటిని వెంటనే చేపట్టడం కోసం డబ్బు కేటాయిస్తే అందులో పని చేయడానికి కూలీలు ముందుకు వస్తారు. వారికి ఉపయోగం ఉంటుంది. ఈ విషయాన్ని ఆలోచించాలి. ఈనాడు ఉన్న పరిస్థితులు చూసినట్లయితే, మనకు నివారణోపాయానికి సంబంధించి అనేక విషయాలు ఇంతకుముందు చర్చించాము.

ఇప్పటి పరిస్థితిలో మనం వెనకబడిన తనానికి కారణం కరువు పొరలలో చిక్కికున్న ఆర్తనాదాలే. సరయిన తిండి దొరకక, మందులు లేక సరయిన పద్ధతుల్లో మన జీవనాన్ని గడపలేక ఈ వేరియేషన్స్‌ని కర్బ్ చేయడం కోసం తగిన విధంగా,

వెనకబడినతనాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం తక్షణ కర్తవ్యంగా ఏదో ఒక చర్య తీసుకోకపోతే ఇబ్బందులు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. వాటిని అధిగమించడం కోసం ఆలోచనలు చేయాలి. తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, వారు మంచిగా అందరిని ఆదుకుంటారు. ప్రపంచంలో ఎక్కడ బిజినెస్ చేయాలన్నా వారితో చేయగలరు. రైతు కుటుంబ నుండి వారు వచ్చారు. రైతులంతా ఆర్తనాదాలతో, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విధంగా అయినా వారి గుండె కరగాలి. కనీసం రైతుల గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఆత్మహత్యలు చేసుకున్నవారికి కొద్దోగొప్పో ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. దయచేసి దాని గురించి ఆలోచించమనండి. కొంత ఖచ్చితంగా ఉండడంవల్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారి కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోతున్నాయి. కాబట్టి వారిని ఆదుకోవాలి.

గతంలో నాకు గుర్తు ఉన్నంతవరకూ ముఖ్యమంత్రిగారు తమ ప్రమాణ స్వీకారం తరువాత విద్యార్థుల ఫీజులు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. తమ ద్వారా వారిని కోరేదేమంటే, ఏ ఏ కాలేజీలకు ఎంతెంత ఇచ్చారు, మొదలైన గణాంకాలు రేపయినా సరే సభలో తెలిపితే సంతోషిస్తాము. విద్యార్థులు తమ చదువులు మానివేయాలనే పరిస్థితి ఉంది. ఏ రూపంలో అయినాసరే ఫీజులు ఆపుచేయాలి. ఏ విధంగా మినహాయిస్తారు? వారు ఏ విధంగా రెమిట్ చేస్తారో ఆలోచించమనండి. కొద్దొగొప్పో కరువు మండలానికి కోటి రూపాయలు కేటాయించడం వల్ల రెండు వేల ఏడువందల కోట్ల రూపాయలు మన బడ్జట్. ఒక కోటి రూపాయలు కేటాయించి మధ్యతరహా, పెద్దతరహా ప్రాజెక్టులు, ఇతర ప్రాజెక్టులు చేపట్టడంలో తప్పు ఏమి ఉంది? కోటి రూపాయలు అందరికి పంచి పెట్టమని అడగడం లేదు. రైతులకు సంబంధించి 1991 నుండి ఇప్పటివరకూ వడ్డీ మాఫీ చేయలేదు. ఏ ప్రభుత్వమూ చేయలేదు. స్వర్గీయ రామారావుగారు బోర్లు వేయించి రైతుకు ఏదో ఒకటి ఉండాలని అన్నారు. ఆ ఆలోచన వారికి వచ్చింది. మరి ఆ వారసత్వం నుండి వచ్చిన బాబుగారు అలా ఆలోచించాలని గతంలో అనేకసార్లు తమరి ద్వారా విజ్ఞప్తి చేశాను.

మనం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ఇవ్వడంవల్ల కోఆపరేటివ్ బ్యాంక్‌లకు, కొంత రైతాంగానికి లాభం జరిగే పరిస్థితి ఉందని ఇంతకు ముందు వారే విశ్లేషించారు.దాని వల్ల ప్రభుత్వం నుండి రెమిట్ చేయవలసిన అవసరం వస్తుందని అనుకున్నాము. అది ఆలోచించాలి. రైతుకు వడ్డీ మాఫీ ఇప్పించమనండి. ఇప్పుడున్న పరిస్థితుల గురించి చూసినట్లయితే విద్యుత్ గురించి చెప్పాలి. ఇటువైపు ఉన్న పెద్దలు విద్యుత్‌ని ఫ్రీగా సప్లయి చేయమంటే వారికి (ప్రభుత్వానికి) కోపం వచ్చినా, వారిని కోరేదేమంటే, ఈనాడు మనం గ్లోబలైజ్డ్ విలేజ్‌లో ఉన్నాము. కొద్దో గొప్పో వచ్చిన పంటను ఇష్టం వచ్చినట్లు అమ్మలేము. మొన్ననే మనకు వచ్చిన ఇబ్బందులను చూశాము. డైరెక్ట్‌గా సబ్సిడి విద్యుత్ ద్వారా ఇవ్వవచ్చు. ఈ ప్రభుత్వానికి అది భారమయినప్పటికీ విద్యుత్ బకాయిలను మాఫీ చేయవలసిన అవసరం ఉంది. కరువు ప్రాంత రైతుకు ఇదొక డైరెక్ట్ రిలీఫ్. దీనిని ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం వైపు నుండి ఇప్పటికే ఆలోచించినట్లు ఉంది. ఆమేరకు రియలైజ్ అయినారని అనుకుంటున్నాను.

కాని కరువు సహాయక చర్యలు ఇప్పటికీ ఇంకా కాలేదు. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పెట్టి వరదలు వచ్చినప్పుడు గోదావరి జిల్లాల్లో దేవేందర్‌గౌడ్‌గారు 20 రోజులు అక్కడే ఉండి చేశారు. మా పార్టీ నుండి అక్కడ ఉండి చేశారు. అలా వారు మానిటరింగ్ చేయడంవల్ల అందరికి అందింది. అటువంటి అధికారులు 20 మంది మనకు లేరా? అఖిల పక్షంతో ఒక కమిటిని వేయించమనండి. కరువు అనేది ఒక రాజకీయ పార్టీకి సంబంధించింది కాదు. ప్రజలందరికి చెందింది. రాజకీయాలకు అతీతంగా మనం నడవాలి. చర్యలు గైకొనాలి. ప్రజలు సహకరిస్తారు. కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవాలి. వారు ఏ జెండాను చూడరు. వారిని ఆదుకోవడం కావాలి. అఖిలపక్ష కమిటిని వేయమనండి. ఆ విధంగా అయితే ఉపయోగం జరుగుతుంది.

ఈనాడు పత్రికలో చూశాను. డిడిఆర్‌సిలో కలెక్టర్లకు అన్నీ ఇవ్వడంవల్ల వారంతా ముందుకు పోతున్నట్లు, హీరోల్లాగా ముందుకు పోతున్నట్లు, మంత్రులంతా జీరోలుగా అయినట్లుగా ఈనాడు చూశాను. అది ఎంత మేరకు యదార్థం అనేది చూస్తే, జిల్లా మంత్రులకు సంబంధించి ఇప్పటికే చేశారు. ఈ సంవత్సరం క్రెషియల్ బ్యాలెన్స్ ఆ మంత్రి చెప్పిందే కలెక్టర్ ఇచ్చారు. మిగిలిన నియోజక వర్గాలు లేవు. మా సొంతానికి మేము వాడం కదా? కనీసం క్రెషియల్ బ్యాలెన్స్‌కి సంబంధించి అందరు యంయల్‌ఏలను పరిగణనలోకి తీసుకుంటే పారదర్శకత, ప్రజాస్వామ్యం ఉన్నట్లు ఉంటుంది. మాటలకే పరిమితం కాకుండా ఉంటుంది. మా జిల్లాలో చూసినట్లయితే, మా మంత్రిగారు మా జిల్లా మంత్రి ఎండార్స్‌మెంట్ కోసం మొత్తం రెండు కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు పెడితే ఓపిక నిషించి ఇది తప్పిదం కాదాఅని నిలదీసి అడగవలసిన పరిస్థితి ఏర్పడింది.

మ. 1.10

నేను కోరేదేమంటే ఇచ్చే నిధులు మనందరివి, మన రాష్ట్ర ప్రజలవి. సక్రమంగా, ప్రజాప్రతినిధులను పరిగణలోకి తీసుకొని, సరైన పద్ధతిలో వినియోగించుకునే విధంగా, మీరు వాటిని వాడాలని కోరుతున్నాను. మీరనేక విషయాలు చెపుతున్నారు. ఔనన్నా, కాదన్నా ఒక డైనమిక్ ముఖ్యమంత్రిగా మీరు రాష్ట్రమంతా తిరుగుతున్న పరిస్థితి ఉంది. కేంద్రములో ఉన్న ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి మీరు మద్దతునివ్వడం వల్లే దాని మనుగడ అక్కడ ఉంది. మీ మద్దతు లేకపోతే అక్కడ ప్రభుత్వం ఉండదు. మన రాష్ట్రానికి రావాల్సిన సొమ్ము నిమిత్తం శ్రీ ఎర్రన్నాయుడు తదితర పార్లమెంట్ సభ్యులు పార్లమెంటులో గొడవ చేయడం జరిగింది. మీరు కూడా కేంద్రానికి లేఖలు వ్రాయడం జరుగుతోంది. మిగిలిన రాష్ట్రాలతోబాటు కేంద్రం మన రాష్ట్రాన్ని కూడా ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందా? లేదా ? అని అడుగుతున్నాను. ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి మీరిచ్చే మద్దతు ఏమేరకు ఇవ్వాలి, అసలివ్వాలా వద్దా అని ఆలోచించే విషయాన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఈ రాష్ట్రములో కరువు కాటకాలు పాలకుల తప్పిదాల వల్లే వస్తున్నాయి. ఇంకుడు గుంటలు, జల యజ్ఞం తదితర కార్యక్రమాలతోనే కాకుండా, శాశ్వతమైన కరువు నివారణ చర్యలు తీసుకొంటే 'సర్ ఆర్థర్ కాటన్ ' గారి పేరు ఏవిధంగా చిరస్థాయిగా ఉందో ఈ ప్రభుత్వాధినేత పేరు అలాగే ఉంటుంది. లేకపోతే ఉండదు. ఖమ్మం, నల్గొండ ప్రజలు నాగార్జునసాగర్ ప్రాజక్టు విషయమై మాజీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గారి పేరుని ఎప్పుడూ గుర్తు చేసుకొంటుంటారని తెలియజేస్తున్నాను. పెద్దలు రాజశేఖరరెడ్డి గారు ఇంతకు ముందు చెప్పినట్లు మీరు రోడ్ల విషయంలో ఎక్కువగా అనుత్పాదక వ్యయం పెట్టారు. రోడ్లను వేయడం వద్దని నేను చెప్పడం లేదు. కానీ వాటి నుండి రిటర్న్స్ రావడం లేదు. దీని వల్ల మనందరిపైనా భారం పడుతోంది. ఈ విషయమై ఆలోచించాలి. కరువుని శాశ్వతముగా నివారించడానికి గాను శాశ్వత పథకాల గురించి ఆలోచించండి. కరువు విషయంలో తీసుకొంటున్న చర్యలు ప్రజల వరకు వెళ్లాలి. ప్రజలు త్రాగు, సాగు నీరు లేక అల్లల్లాడుతున్నారు. దీని విషయంలో వెంటనే చర్యలు చేపట్టండి. మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో ప్రజలు మీకు, మాకు కూడా వాతలు పెట్టారు. ఇప్పటికైనా మీరు రియలైజ్ కండి. ప్రజలను ఆదుకోడానికి మంచి హృదయముతో చర్యలు చేపట్టాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి (నందికోట్కూరు) :- అధ్యక్షా, సెప్టెంబరు మాసంలో మనం కరువు గురించి చర్చించడమన్నది చాలా దురదృష్టకరమైన విషయం. వ్యవసాయం పైన ఆధారపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అనేక గ్రామాలు వర్షంపైన ఆధారపడి ఉన్నాయి. మన రాష్ట్రములో, ఏ రాష్ట్రములోనూ లేని విధంగా కృష్ణా, గోదావరి, పెన్నా బేసిన్స్ ఉన్నాయి. అనేక రకాలైన రిజర్వాయర్లు, కెనాల్ సిస్టమ్స్ తదితరాలపైన ఆధారపడి రాష్ట్ర రైతాంగం ఈనాడు బ్రతుకుదెరువు సాగిస్తోంది. కానీ నేడన రాష్ట్రములో ఎన్నడూ లేని విధంగా కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రాయలసీమ గ్రామాల్లోని 80,90 సంవత్సరాలున్న వృద్ధులను అడిగి తెలుసుకొన్నప్పుడు, ఇటువంటి దారుణమైన పరిస్థితులు ఎప్పుడూ లేవని, తాము చూడలేదని చెపుతున్నారు. గతంలో సకాలములో వర్షాలు పడక పంటలు ఎండిపోయాయే తప్ప ఇలా వర్షాలు పడక ఇబ్బందులు పడ్డ పరిస్థితులు లేవని, ఆ వృద్ధులు నాతో బాధతో చెప్పారు. గతంలో కొన్ని మండలాల్లో కరువు ఉందని చెప్పుకొనే వాళ్లం. కానీ, నేడు రాష్ట్రంలోని 22 జిల్లాలో కరువు జిల్లాలుగా ప్రకటించుకొనే పరిస్థితి దాపురించిందంటే ఎంత దురదృష్టకరమైన పరిస్థితో అర్థం చేసుకోవాలి. ఇదంతా మన చేతుల్లో లేని విషయమని మీ అందరి దృష్టికి

తీసుకువస్తున్నాను. రాయలసీమలో కరువు ఉందంటే ఆశ్చర్యపోనక్కరలేదు. కానీ ఎప్పుడూ సస్యశ్యామలంగా ఉండే ఈస్ట్, వెస్ట్ గోదావరి ప్రాంతాల్లో కూడా కరువు ఉందంటే చాలా బాధేస్తోంది. ఈస్ట్ గోదావరిలో 37 శాతం మైనస్ రెయిన్‌ఫాల్, నెల్లూరులో 58 శాతం మైనస్ రెయిన్‌ఫాల్ ఈ సంవత్సరం ఉండడం వల్ల అక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాయలసీమ ప్రాంతానికి వస్తే, దాదాపుగా అనంతపూరులోనైతే 59 శాతం మైనస్ రెయిన్‌ఫాల్, కర్నూల్‌లో 50 శాతం మైనస్ రెయిన్‌ఫాల్, కడప జిల్లాలో 45 శాతం మైనస్ రెయిన్‌ఫాల్, చిత్తూరు జిల్లాలో 36 శాతం మైనస్ రెయిన్‌ఫాల్ ఉంది. మహ బూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, కరీంనగర్ ల పరిస్థితి అతి దారుణంగా ఉంది. వర్షాలు లేవు. 22 జిల్లాల్లో దరిద్రమైన వాతావరణంలో ప్రజలు జీవనాన్ని సాగిస్తున్న పరిస్థితులున్నాయి. గత వంద సంవత్సరాల్లో ఎన్నడూ లేని పరిస్థితుల్ని నేడు మనం ఎదుర్కొంటున్నాము. కోట్లాది జనాభా ఉన్న, గ్రామీణ ప్రాంతాల ప్రజానీకం, ప్రకృతి వైపరీత్యాల వల్ల, ప్రకృతి అనుకూలించకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఈ సమస్యలను అందరం రాజకీయాలకతీతంగా కలసికట్టుగా ఎదుర్కోవాల్సి ఉందని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రములో నేడు నెలకొని ఉన్న వర్షాభావ పరిస్థితుల వల్ల కుంటల్లో, చెరువుల్లో నీరు లేదు. పూర్వీకులు త్రవ్వి ఇచ్చిన బావుల్లో బిందెడు నీళ్లు కూడా రావడం లేదు. ప్రతి సంవత్సరం ఈ కాలంలో వేలాది ఎకరాల్లో, విత్తనాలు వేసుకొని, నాట్లు వేసుకొనే పరిస్థితి ఉండేది. కానీ నేడు లక్షలాది ఎకరాలు బీడు భూములుగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. కెనాల్ సిస్టమ్‌లో చాలా తక్కువగా నీరు లభిస్తోంది.

మ. 1.20

అది కూడా కరువు. అసలు మనం పండించుకున్న పంటను పూర్తిగా యింటికి తెచ్చుకుంటామా అన్న అనుమానం కూడా ఈ రోజు ఈ వర్షాభావ పరిస్థితుల వల్ల ఏర్పడింది. ఇప్పుడు సెప్టెంబరు నెల ప్రారంభం మాత్రమే. అక్టోబరు, నవంబరు, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలలు గడచి తిరిగి మాన్‌సూన్ వచ్చేంత వరకూ ఈ కరువు పరిస్థితులను మనం ఎదుర్కోవాలి. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న చాలా కుటుంబాలలో ధాన్యం దాదాపుగా అంటే 90 శాతం దాకా అయిపోయింది. కేవలం 10 శాతం మాత్రమే రైతుల వద్ద నిల్వ వుంది. అది కూడా ఏ పది పదహేను రోజులలోనో అయిపోతుంది. పశుగ్రాసం దాదాపు ఏ ప్రాంతంలోనూ లేదు. ఇంకా ఏడు మాసాలు జరగవలసి వుంది. ధాన్యపు నిల్వలు దాదాపుగా అయిపోవచ్చాయి. ఈ కరువు నుండి మనం కాపాడబడాలంటే భగవంతుడే చూడాలి . ఏ విధంగా ఈ పరిస్థితులను ఎదుర్కోవాలన్న అయోమయ పరిస్థితులలో మనం వున్నాము. అలాంటి దుర్భరమైన పరిస్థితులు యిప్పుడు నెలకొని వున్నాయి. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులను గమనించినట్లయితే , దానితో ఏర్పడిన అయోమయ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో మనకు అర్థం కావడం లేదు. ప్రకృతి మనకు సహకరించడం లేదు. అలాంటి స్థితిలో మనం వున్నాము.

నేడు మన దేశంలో మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలు కూడా డ్రౌట్‌తో సతమతం అవుతున్నాయి . దానికి తోడు మన రాష్ట్రంలో మొత్తం 22 జిల్లాలు, 911 మండలాలు కరువుకు గురి అయ్యాయి. తిండిగింజలు లేవు, పశుగ్రాసం లేదు, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. ఉపాధికోసం వలసలు వెళ్ల వలసిన దుర్భర పరిస్థితులు ఏర్పడినాయి. మిగతా రాష్ట్రాలలో కూడా యివే పరిస్థితులున్నాయి. దాదాపుగా మనకు వున్నటువంటి వనరులతో కేంద్ర ప్రభుత్వం సహాయం మనకు అందక పోయినప్పటికీ కోట్లాది రూపాయలను వెచ్చించి , ఉపాధి కల్పనకు, రూరల్ మరియు అర్బన్ వాటర్ సప్లైకి , ఫాడర్ సప్లై చేయడానికి, అగ్రికల్చర్ సీడ్ సప్లై కోసము ఖర్చు పెట్టి కొంతవరకు ఈ కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు మనం పూర్తిగా సమాయత్తం అవుతున్నాము. ముఖ్యంగా కొన్ని వందల కుటుంబాలు ఈ సమస్యలలో చిక్కుకున్నాయి. కొన్ని రాష్ట్రాలు ఏజన్సీలతో ఈ సమస్యలను ఎదుర్కోవడం జరుగుతోంది. మొట్టమొదటిసారిగా ఈనాడు మన రాష్ట్రం మొత్తం ఈ కరువు పరిస్థితులను ఎదుర్కొంటోంది. దీనిని మనం అంచనా వేసుకోవాల్సిన అవసరం వుంది.

రాయలసీమ, మహబూబ్‌నగర్ జిల్లాలలో కరువు వచ్చినపుడు అన్ని దేశాలతో మాట్లాడి తెచ్చుకొని పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం భగవంతుడు మనకు యిచ్చాడు. అయితే రాయలసీమ తదితర ప్రాంతాల వారు సిద్ధాంతాల మీద నమ్మకం కలవారు. వారు పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం గలవారు. పరిస్థితులు ఈ సంవత్సరం అనుకూలంగా లేకపోయినా,

వచ్చే సంవత్సరం వర్షాలు బాగాపడి పరిస్థితి బాగుపడుతుందన్న ధైర్యంతో ఎదురుచూస్తూ, కరువు రాక్షసితో నిరంతరం పోరాడేవారు. దాదాపు అనేక సంవత్సరాలుగా వారు కరువుకు గురవుతున్నారు. దానికి అలవాటు పడిపోయారు. ఏ ప్రాంతాలకు మైగ్రేట్ అయి ఉపాధిని పొందవచ్చో, ఏ విధంగా పరిస్థితులను అధిగమించవచ్చో అవగాహన కలిగిన ప్రజానీకం అది.

నేడు కొత్తగా ఈస్టు, వెస్టు గోదావరి జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కూడా ఈ కరువుకు గురయ్యాయి. కనుక వాస్తవంగా ఆ జిల్లాల వారికి అన్ని రకాల సహాయ సహకారాలను అందించవలసిన అవసరం ఎంతైనా వుంది. దాదాపు జూలై, ఆగస్టు నెలలలో అనేక సార్లు ప్రభుత్వ పరంగా అఖిల ఆంధ్ర ప్రదేశ్ మీటింగులు ఏర్పాటు చేయాల్సి వుంది. లేకపోతే జిల్లా యంత్రాంగం పూర్తిగా ఆ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకుగాను అన్ని స్థాయిలలో ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. ఈ వర్షాభావం వల్ల త్రాగు నీరు, సాగునీరు లేకపోవడమేగాక, ఉపాధి కూడా కరువవుతుంది. దీనివల్ల ఏర్పడే సమస్యలు ముఖ్యంగా రాష్ట్రంలో వ్యవసాయం బాగా దెబ్బతింటుంది. పశుగ్రాసం లేక పశువులు చనిపోవడం, పాల ఉత్పత్తులు దెబ్బతినడం జరుగుతుంది పరిస్థితులు అన్నీ దిగజారుతాయి. అనేక గ్రామాలలో పాల ఉత్పత్తిదారులు యిబ్బందుల పాలవుతున్నారు. అలాంటి కుటుంబాలు లక్షలాది వున్నాయి. వారి పరిస్థితులు అగమ్యగోచరంగా వున్నాయి. తినడానికి తిండి లేక, త్రాగడానికి నీరు లేక సోమాలియా, ఇథియోపియా వంటి దేశాలలో ఆరోగ్య పరిస్థితులలో మార్పులు రావడం మనం చూశాము. పిల్లలు, వృద్ధులు అందరూ అనేక రోగాలకు గురయిన విషయం మనం ఎరుగుదుము. అనేక డిసీజెస్ వస్తాయి. తినే ఆహారం లేకపోవడంతో ప్రజలలో రెసిస్టెన్స్ తగ్గి రోగాలు వచ్చే అవకాశం వుంది. ఈ ప్రభావం చిన్నపిల్లలపై బాగా పడుతుంది. వారి ఎదుగుదలలో లోపాలు ఏర్పడుతాయి. ఆకలిని తట్టుకునేందుకు గాను ప్రజలు వలసలు వెళ్లవలసి వస్తుంది. లేకపోతే రైతాంగం అంతా అప్పుల ఊబిలో కూరుకుపోతుంది. లా అండ్ ఆర్డర్ సమస్యకు దారి తీసే అవకాశం వుంది. ఈ దుర్భర పరిస్థితులలో మన రాష్ట్రం కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ రోజు '' పనికి ఆహారం'' అనే ఒక మహత్తర స్కీమును ప్రవేశపెట్టడం జరిగినప్పటికీ అది విజయవంతం కాలేదు. మొన్న పోయిన నెల మధ్యలో ఏర్పాటు చేసిన ఈ స్కీమును ఇంప్లిమెంట్ చేసినప్పుడు దాదాపుగా మేము ప్రత్యక్ష సాక్షులము.

మ. 1.30

దాంట్లో 100 మందిని పనికి పిలిస్తే దాదాపుగా 200 మంది, 300 మంది మాకు పనులు కావాలని చెప్పి ముందుకు వచ్చారు. లక్ష రూపాయలతో మొదలు పెట్టినటువంటి పనిని ఇంకా కొంత ఎక్కువ చేసి ఎంతమంది అయితే డిమాండ్ ఉన్నదో అంతమందని కుడా ఆ పనులు మీద అకామిడేట్ చేయడం కూడా జరిగింది. జనం అంతా కూడా సంతోషపడ్డారు.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow .

(The House then adjourned at 1.31 p.m. to meet again at 8.30 a.m. on Saturday the15th September, 2001.)

-------------